RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
News from the Unreached
AMS NEWS
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal


రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక :139 || హైదరాబాద్ || శుక్రవారం, జూన్ 27, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12




# పార్టీలకు జూబ్లీ పరీక్ష?

- త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది.
- తెలంగాణ ఉద్యమ సమయంలో తరచూ ఉప ఎన్నికలు వచ్చేవి
- బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉద్యమ సమయంలో రాజీనామా చేసేవారు.
- ఇక త్వరలో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నికలు
- కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలు సిద్ధం
- తాజా సర్వే ఫలితాలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి.




హైదరాబాద్

తెలంగాణలో త్వరలో మరో ఉప ఎన్నిక రాబోతోంది. తెలంగాణ ఉద్యమ సమయంలో తరచూ ఉప ఎన్నికలు వచ్చేవి. బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఉద్యమ సమయంలో రాజీనామా చేసేవారు. అయితే ప్రస్తుతం ఉప ఎన్నికలు సిట్టింగ్ ప్రతినిధులు మరణించడంతో వస్తున్నాయి. గతేడాది కంటోన్‌మెంట్ స్థానానికి ఉప ఎన్నికలు జరిగాయి. ఇది బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. కానీ కాంగ్రెస్ గెలిచింది. ఇక త్వరలో జూబ్లీహిల్స్ స్థానానికి ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇది కూడా బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానమే. ఈ స్థానంలో ఎవరు గెలుస్తారనేది ఉత్కంఠగా మారింది.తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్రవ్యాప్త దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో అనివార్యమైన ఈ ఉప ఎన్నిక, ప్రధాన పార్టీల మధ్య ప్రతిష్టాత్మక పోరుగా మారింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు తమ వ్యూహాలను సిద్ధం చేస్తుండగా, తాజా సర్వే ఫలితాలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపుతున్నాయి. ఎంఐఎం పాత్ర, అభ్యర్థుల ఎంపిక, సామాజిక సమీకరణాలు ఈ ఎన్నిక ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశాలుగా మారాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రధాన పార్టీలకు కీలక పరీక్షగా మారింది. కాంగ్రెస్ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ సీటును గెలుచుకోవాలని గట్టి పట్టుదలతో ఉంది. 2023 ఎన్నికల్లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఒక్క సీటు కూడా గెలవలేని కాంగ్రెస్, కంటోన్మెంట్ ఉప ఎన్నికలో విజయం సాధించి ఊపు మీద ఉంది. ఈ ఊపును జూబ్లీహిల్స్‌లో కొనసాగించాలని భావిస్తోంది. రేవంత్ రెడ్డి, అభ్యర్థి ఎంపికను హైకమాండ్‌కు వదిలేస్తూ, నాయకులు స్వయంగా ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేశారు. అయితే, కాంగ్రెస్ నుంచి మాజీ క్రికెటర్ మహ్మద్ అజహరుద్దీన్ - మిగతా3లో



## అమర్‌నాథ్ యాత్రపై పహల్గామ్ ఉగ్రదాడి ప్రభావం

- 10 శాతం తగ్గిన రిజిస్ట్రేషన్లు
- 85,000 మందికిపైగా ప్రజలు అమర్‌నాథ్ యాత్ర చేపట్టాలని భావిస్తున్నారని వెల్లడి
- ఉగ్రదాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించిన తర్వాత రిజిస్ట్రేషన్ నమోదు తగ్గింది

# డ్రగ్స్ రహిత తెలంగాణనే లక్ష్యం

- యువతను సరైన మార్గంలో పెట్టేందుకు స్పోర్ట్స్ పాలసీని తెచ్చాం
- తెలంగాణకు గొప్ప చరిత్ర ఉంది
- తెలంగాణ ఉద్యమ చరిత్ర ప్రపంచానికి స్ఫూర్తి
- మరి అటువంటి తెలంగాణను డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలనేదే తమ లక్ష్యం
- ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నా సరే చట్ట రీత్యా నేరమే




హైదరాబాద్

యువత డ్రగ్స్‌కు బానిస అయితే దేశ మనుగడ కష్టమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. యువతను సరైన మార్గంలో పెట్టేందుకు స్పోర్ట్స్ పాలసీని తెచ్చామన్నారు. గురువారం యాంటీ డ్రగ్ డేలో భాగంగా హైదరాబాద్ శిల్పకళావేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడారు. తెలంగాణకు గొప్ప చరిత్ర ఉందని, తెలంగాణ ఉద్యమ చరిత్ర ప్రపంచానికి స్ఫూర్తి అని పేర్కొన్నారు. మరి అటువంటి తెలంగాణను డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలనేదే తమ లక్ష్యమన్నారు సీఎం రేవంత్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సే నో టు డ్రగ్స్‌కు స్వస్థి చెప్పి.. సే యస్ టు స్పోర్ట్స్‌కి నాంది పలికాలన్నారు బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్. 'తెలంగాణలో స్పోర్ట్స్ కి చాలా సపోర్ట్ చేస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు. ఒక్కసారి అనే ట్రైల్ ఎప్పుడూ వేయకండి. నా జీవితంలో ఒక్కసారి కూడా తప్పు బాటలో లేను' అని తెలిపారు. డ్రగ్స్‌ను సేవించడమే కాదు.. - మిగతా3లో



## తెలంగాణలో 3 రోజుల పాటు వర్షాలు

- ఎల్లో హెచ్చరికలు జారీ
- ఇది పశ్చిమ వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని ఛత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని తెలిపింది.
- అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో 3 రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం



## షాకిచ్చిన ట్రంప్.. సోషల్ మీడియా వివరాలు ఇవ్వకపోతే వీసా రద్దు!

తద్వారా సోషల్ మీడియా అకౌంట్లలో వీసా అప్లయి దారులు ఏ మాత్రం నెగిటీవ్ అనిపించినా అలాంటి వారు అమెరికాలోకి అడుగు పెటట్టడం అసాధ్యం




## ఈసీ కీలక నిర్ణయం.. 345 రాజకీయ పార్టీలపై కొరడా

- 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు
- ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయి

## పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తాం

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

నిజామాబాద్

నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు





## టూ వీలర్లపై టోల్ ఛార్జీలు?

- ఫేక్‌న్యూస్ అని స్పష్టం చేసిన కేంద్రం
- ఈ మేరకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా స్పష్టత
- 'భారత ప్రభుత్వం ద్విచక్ర వాహనాలపై టోల్ వసూలు చేయాలని యోచిస్తున్నట్లు కొన్ని మీడియా సంస్థలు కథనాలు

## ఆరోగ్య శాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ

- ఒకే రోజు మూడు వేర్వేరు జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడానికి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది
- ఇప్పటికే ఆయా పోస్టుల ఫలితాలు విడుదలయ్యాయి




హైదరాబాద్:

ఆరోగ్యశాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ జరగనుంది. ఒకే రోజు మూడు వేర్వేరు జాబ్ నోటిఫికేషన్లు ఇవ్వడానికి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది. అసిస్టెంట్ ప్రొఫెసర్, డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్, స్పీచ్ ఫాథాలజిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గడిచిన 17 నెలల్లో 8 వేలకు పైగా పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం.. మరో 3,212 నర్సింగ్ ఆఫీసర్లు, 732 ఫార్మసిస్ట్, - మిగతా3లో

# సంపాదకీయం

## ప్రసూతి సెలవు.. మహిళల హక్కు

మే 23, 2025 ఇది భారతీయ స్త్రీల జీవితంలో ఒక చరిత్రాత్మక దినం. ఉద్యోగాలు చేసే మహిళల హక్కులు, ముఖ్యంగా ప్రసూతి సెలవుల విషయంలో సుప్రీం కోర్టు ఒక అద్భుతమైన తీర్పును వెలువరించింది. కె ఉమాదేవి వెర్సెస్ ది స్టేట్ ఆఫ్ తమిళనాడు కేసులో మద్రాస్ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. ప్రసూతి సెలవు అనేది కేవలం ఒక విధానపరమైన అంశం కాదని, అది ఒక రాజ్యాంగ హక్కు అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పు ఆర్థిక, ప్రసూతి హక్కుల పరిధిని విస్తరింపజేస్తూ, పని ప్రదేశంలో మహిళల పునరుత్పత్తి స్వేచ్ఛకు, గౌరవానికి అగ్రపీఠం వేసింది. ఈ కేసు ఉమాదేవి అనే ఉద్యోగిని చుట్టూ తిరిగింది. ఆమె తన రెండో వివాహం తర్వాత పుట్టిన మూడో బిడ్డకు ప్రసూతి సెలవు కోరారు. తమిళనాడు ప్రభుత్వం ఆమె అభ్యర్థనను తిరస్కరించింది. అంతకు ముందు మద్రాస్ హైకోర్టు కూడా ఆమె సెలవును నిరాకరించింది. జనాభా నియంత్రణ లక్ష్యాలను ఉటంకిస్తూ మూడో బిడ్డకు ప్రసూతి సెలవును నిరాకరించే తమిళనాడు ప్రభుత్వ విధానాన్ని హైకోర్టు సమర్థించింది. అయితే సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో ఉమాదేవికి పూర్తిగా అనుకూలంగా నిలిచింది. అటువంటి వివక్షాపూరిత వ్యాఖ్యానాలను కొట్టివేసింది. పిల్లల సంఖ్య లేదా వైవాహిక పరిస్థితుల ఆధారంగా ప్రసూతి సెలవును నిరాకరించడం లేదా పరిమితం చేయడం సరికాదని కోర్టు స్పష్టం చేసింది. ప్రసూతి ప్రయోజనాలు ఒక మహిళ పునరుత్పత్తి హక్కులు, ప్రాథమిక గౌరవం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద హామీ ఇవ్వబడిన ఆరోగ్య హక్కు లో అంతర్భాగమని కోర్టు నొక్కిచెప్పింది. అటువంటి వివక్షాపూరిత నిబంధనలు మహిళలపై 'అన్యాయమైన భారాన్ని' సృష్టిస్తాయని, వారి కెరీర్, కుటుంబం మధ్య ఎంపిక చేసుకోవలసి వస్తుందని లేదా వారి పునరుత్పత్తి నిర్ణయాలు తీసుకునే హక్కును అణగదొక్కుతాయని తీర్పు నొక్కి చెప్పింది. ఈ తీర్పు ప్రసూతి ప్రయోజనాలను కేవలం ఒక సేవా షరతు నుండి ఒక మహిళ పునరుత్పత్తి స్వేచ్ఛ ప్రాథమిక అంశంగా మార్చింది. ఆర్టికల్ 14 (చట్టం ముందు సమానత్వం), ఆర్టికల్ 21 (జీవితం, వ్యక్తిగత స్వేచ్ఛ రక్షణ)లతో అనుసంధానించడం ద్వారా, కోర్టు ప్రసూతి హక్కులకు పటిష్టమైన రాజ్యాంగ ఆధారాలను అందించింది. ఇప్పటి వరకు మన దేశంలో ప్రసూతి హక్కులు ప్రధానంగా ప్రసూతి ప్రయోజనాల చట్టం 1961 ద్వారా నియంత్రించబడ్డాయి. ఇది 2017లో మరింత సమగ్ర ప్రయోజనాలను అందించడానికి సవరించబడింది. ఈ చట్టం గర్భధారణ సమయంలో, తర్వాత పని చేసే మహిళలకు కొన్ని రక్షణలు, ప్రయోజనాలను అందిస్తుంది. వేతనంతో కూడిన సెలవు, తొలగింపునుండి రక్షణ, ఇతర ప్రసూతి సంబంధిత ప్రయోజనాలను అందిస్తుంది. సెలవు తర్వాత అదే లేదా సమానమైన స్థానానికి తిరిగి రావడానికి హామీ ఇస్తుంది. అయితే ఈ చట్టాలు సాధారణంగా 'రెండు కంటే తక్కువ మంది పిల్లలు ఉన్న' మహిళలకు ప్రసూతి ప్రయోజనాలను పరిమితం చేశాయి. చాలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ సేవల్లో సాధారణంగా ఉన్న ఈ విధానం వివక్షాపూరితమైనదిగా, ప్రాథమిక హక్కులను ఉల్లంఘించేదిగా చాలా కాలంగా వివాదాస్పదంగా ఉంది. ఈ తీర్పు భారతదేశంలో ఆర్థిక, ప్రసూతి హక్కుల దృశ్యంపై లోతైన, తక్షణ ప్రభావాలను చూపుతుంది. ఇద్దరు పిల్లల నిబంధన లేదా ఇలాంటి ఆంక్షల ద్వారా గతంలో పరిమితం చేయబడిన ప్రభుత్వ ఉద్యోగులపై దీని ప్రభావం ప్రత్యక్షంగా ఉంటుంది. ఈ తీర్పు ఇప్పుడు వారికి పిల్లల సంఖ్యలేదా వైవాహిక సందర్భంతో సంబంధం లేకుండా ప్రసూతి ప్రయోజనాలను పొందేందుకు అనుమతిస్తుంది, వారి జీవితంలో ఒక కీలక సమయంలో కీలక ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఈ నిర్దిష్ట కేసు ప్రభుత్వ ఉద్యోగికి సంబంధించినది అయినప్పటికీ సుప్రీంకోర్టు స్పష్టం చేసిన బలమైన రాజ్యాంగ సూత్రాలు ప్రైవేట్ రంగంతో సహా ఇతర రంగాలలో ఇలాంటి వివక్షాపూరిత పద్ధతులను సవాలు చేయడంలో గణనీయంగా ఉపయోగపడతాయి.

పిల్లల సంఖ్య ఆధారంగా ప్రసూతి ప్రయోజనాలను పరిమితం చేయడానికి ప్రయత్నిస్తున్న ఏ సంస్థ అయినా ఇప్పుడు చట్టపరమైన సవాలును ఎదుర్కోవలసి ఉంటుంది. కుటుంబ పరిమాణం ఆధారంగా ప్రసూతి ప్రయోజనాలను నిరాకరించడం తరచుగా మహిళలను, ముఖ్యంగా పునర్వివాహం చేసుకున్న లేదా వివిధ కారణాల వల్ల ఎక్కువ మంది పిల్లలను కలిగి ఉన్న వారిని అసమానంగా ప్రభావితం చేస్తుంది. అసంఘటిత రంగాలలో పనిచేసే మహిళలకు ఆర్థిక ప్రసూతి హక్కులను విస్తరించడం అనే విస్తృత సమస్య ఇంకా మిగిలి ఉంది. ఈ మహిళలకు తరచుగా వేతనంతో కూడిన ప్రసూతి సెలవు, వైద్య బోనస్, లేదా శిశుసంరక్షణ సౌకర్యాలు వంటి చట్టబద్ధమైన ప్రయోజనాలు అందుబాటులో ఉండవు. గర్భధారణ సమయంలో వారి దుర్బలత్వం తరచుగా వారిని అకాలంగా పనికి తిరిగి వెళ్ళడానికి లేదా మరింత పేదరికంలోకి నెట్టివేస్తుంది. ఈ ప్రగతిశీల తీర్పు స్ఫూర్తిని ఉపయోగించుకొని మరింత సమ్మిళితమైన, సార్వత్రిక సామాజిక భద్రతా చట్టాలను రూపొందించడం తదుపరి కీలక అడుగు. తద్వారా అసంఘటిత రంగానికి కూడా ఆర్థిక ప్రసూతి సహాయాన్ని అందించడం ఈ మే 23, 2025 తీర్పు మహిళల హక్కులను పునరుద్ఘాటిస్తుంది. మాతృత్వం ఉద్యోగానికి అడ్డంకి కాకూడదని లేదా ఆర్థిక ఇబ్బందులకు కారణం కాకూడదని వాదిస్తుంది. ఇది ఆశకు ఒక దీపస్తంభంగా పనిచేస్తుంది. ప్రసూతి ప్రయోజనాల రక్షక గొడుగును విస్తరిస్తుంది. ప్రతి తల్లి ఆమె ఉద్యోగ రంగంతో సంబంధం లేకుండా, గౌరవంగా, ఆర్థిక భద్రతతో మాతృత్వాన్ని స్వీకరించగలదని నిర్ధారిస్తుంది. ఈ తీర్పు రాజ్యాంగపరమైన ప్రేరణను అందిస్తుంది. ఇప్పుడు, సమగ్ర ఆర్థిక ప్రసూతి హక్కులను దేశంలోని ప్రతి మహిళకు వాస్తవంగా మార్చడానికి శాసన, విధానపరమైన విభాగాలు చర్యలు తీసుకోవాలి.

# అజరామరాలు కాళ్ళకూరి నాటకాలు

తెలుగు నాటక రంగ చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న నాటకాలు... వరవిక్రయము, చింతామణి. ఆ రెండూ తెలుగు వైభవం చాటే నాటకాలు. రెండూ కూడా చలన చిత్రాలుగా రూపొంది ప్రజాదరణ పొందడం విశేషం. వరవిక్రయము అప్పటి సాంఘిక దురాచరాన్ని ఎండగడితే " చింతామణి" సజావుగా నడిచే జీవితం ఎలా నాశనం అయిపోవచ్చో అద్దం పడుతుంది. ఆ నాటకాలను రచించి తెలుగు వారి హృదయాలలో చిరకాలం నిలచి పోయారు కాళ్ళకూరి నారాయణరావు. నారాయణ రావు కేవలం నాటక రచయిత మాత్రమే కాదు. బహుకళా ప్రపూర్ణులు. సంఘ సంస్కర్త, మొట్టమొదటి ప్రచురణ కర్త, హరికథకులు, కవి, నటులు, నాటకకర్త, పత్రికాధిపతి, మనోరంజని అనే పత్రికను నడిపారు. నాటి సమాజంలో ఉన్న దురాచారాలను ఎత్తి చూపించి, నాటకాలుగా మలచి, ప్రదర్శించడమే కాక, సంఘ సంస్కరణను ఆచరణలోనూ చూపించిన మహనీయుడు కాళ్ళకూరి నారాయణరావు. చక్కన్ని ఒరవడి, సంస్కారం, అధర్మాన్ని నిర్భయంగా ఎదుర్కనే శక్తి, ధైర్యం, సామాజిక స్పృహ, నైతిక విలువలపట్ల విశ్వాసం, బాధ్యతలు విస్మరించిన వారిని వెన్ను తట్టి లేపడం, సాంఘిక దురాచారాలపై ధ్వజం ఎత్తడం, ఇవన్ని కలిగలిపి రూపు దిద్దుకున్న వ్యక్తిత్వం కాళ్ళకూరి నారాయణ రావుది.

ఆ కాలంలో కులాంతర వివాహం చేసుకోవడమంటే పెద్ద సాహసం. కళావంతురాలిని పెళ్లి చేసుకున్నారు. తనను కులం నుండి వెలివేసినా, లెక్కచేయని సాహసి, కవితారూప తపస్వి, బహు ప్రతిభా తేజస్వి. సంఘంలోని దురాచారాలను నాటకరాజాలుగా సృష్టించారు. చింతామణి, వరవిక్రయం, మధుసేవ మొదలైన ఆయన విరచిత నాటకాలు అజరామరమైనవి.కాళ్ళకూరి నారాయణరావు (ఏప్రిల్ 28, 1871 – జూన్ 27, 1927) నాటకకర్త, సంఘసంస్కర్త, ప్రథమాంధ్ర ప్రచురణ కర్త, జాతీయవాది, ఛాయా గ్రహణ వాద్యాదురంధరుడు, 'మహాకవి' బిరుదాంకితులు. ఆయన పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరము మండలం, మత్స్యపురి గ్రామంలో 1871, ఏప్రిల్ 28 న బంగారురాజు, తల్లి అన్నపూర్ణమ్మలకు జన్మించారు. అయన రచించిన నాటకాలలో చింతామణి (1921), వర విక్రయం (1923), మధుసేవ (1926) బాగా ప్రసిద్ధిచెందినవి. వాటిని చాలా మంది నాటకాలుగా ప్రదర్శించారు. తెలుగు సినిమాలుగా కూడా నిర్మించబడి మంచి విజయం సాధించాయి. తెలుగు నాటక రంగంలో పది అత్యుత్తమ నాటకాలలో చింతామణి ఒకటి. ఆ నాటకం చాలా ప్రసిద్ధి చెందింది. 1956లో పి.ఎస్. రామకృష్ణరావు దర్శకత్వంలో ఎన్టీఆర్, భానుమతి ప్రధాన పాత్రలుగా భరణి స్టూడియోస్ బ్యానర్ పై సినిమాగా నిర్మించారు. "చింతామణి " నాటకం తెలుగు నాటక రంగాన్ని ఓ ఊపు ఊపింది. ఒక వ్యసనం వ్యక్తిని ఎంత హీన స్థితికి దిగజారుస్తుందో, పర్యవసానాలు ఎంత దారుణముగా ఉంటాయో ప్రతిబింబించారు. ఆ నాటకానికి కనీ వినీ ఎరుగని ఆదరణ లభించింది. ఆదాయానికి లోటులేకండా ఇంకా మరిన్ని నాటకాలు సమర్పించడానికి వీలుగా బోళ్ళు డబ్బు తెచ్చి పెట్టింది. చింతామణి నాటకం వేశ్యావృత్తికి వ్యతిరేకంగా ఉద్యమం జరుగుతున్న కాలంలో రాయబడింది. వేశ్యావృత్తిని నిరసిస్తూ కాళ్లకూరి రచన ఈ నాటకం. ఆనాడు చింతామణిని ప్రదర్శించని నాటక సమాజమంటూ లేదు. ఈ నాటకంలోని పద్యాలు ప్రజల నోటిలో తాండవించాయి. సంస్కార భారతి వారు ఈ నాటకాన్ని ఇటీవల కాలం వరకు ప్రదర్శించారు. ఆ నాటకం బహుళ ప్రాచుర్యం పొందింది. నేటికీ విజయవంతంగా ప్రదర్శిత మవుతోంది.గురజాడ కాలంలో "కన్యాశుల్కం", తరువాత "వరవిక్రయం" అంతటి ఘనత లభించింది. రెండూ తెలుగు నాటక రంగ ఇతిహాసంలో ఆణిముత్యాలే. కన్యాశుల్కం అప్పటి సాంఘిక దురాచారాన్ని ఎదుర్కొంటే, వర విక్రయం ఆ కాలం సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతూ ఆ సాంఘిక దుస్థితిని ఎండకడుతూ వచ్చింది. గురజాడ " కన్యాశుల్కం" సాంఘిక దురాచారాలని ఖండిస్తూ, మార్పుకు అంకురార్పణ చేస్తే, కాళ్ళకూరి నారాయణరావు గారి సాంఘిక నాటకం – వరవిక్రయం (1921), అప్పటి సమకాలీన పరిస్థితులకు అద్దం పడుతూ అనర్థ హేతు చర్యలు వ్యతిరేకిస్తూ, సాంఘిక ధర్మానికి పాటుపడింది. ఆ కాలంలోని సామాజిక సమస్యలకు తనదైన విచార ధారతో విశ్లేషించి, లోకం తీరును వరవిక్రయం రూపంలో మలిచారు. పెళ్ళి చేసుకోవడానికి భారీగా కట్న కానుకలు వసూలు చేస్తూ, వివాహం ఐదు రోజులు జరిపించుకొని, వైభవోపేతముగా సేవలు చేయించుకోవడం, పిల్ల తల్లి తండ్రులను అప్పుల ఊబిలోకి నెట్టి వేయడం వంటి పరిస్థితులను ప్రతిఘటించడానికి, నైతిక భాధ్యతలను నిర్వర్తించేందుకు పిలుపునిచ్చారు. సి.పిల్లయ్య 1939 లో వరవిక్రయము సినిమా తీసారు. భానుమతి రామకృష్ణ ఆ సినిమాలో కాళింది గా నటించారు. ఈ చిత్రం ద్వారా ఆమెకు మంచి పేరు వచ్చింది. సింగరాజు లింగరాజుగా బలిజేపల్లి లక్ష్మీకాంత కవి గారు వేశారు. "నటన అంటే అది" అని అనిపించు కున్నారు.

# అసమాన యోధుడు జనరల్ మానెక్‌షా

ఆయన యుద్ధ వీరుడు. సాహస సైనికుడు. సమర్థ నాయకుడు. అయిదు యుద్ధాలలో పాల్గొని, తుపాకీ గుళ్ళు శరీరంలో దిగినా, విశ్రమించని పోరాట యోధుడు. పాకిస్తాన్ యుద్ధ విజయ సారథి. ఆయనే ధైర్య సాహసాలకు మారు పేరుగా నిలిచిన భారత సైనికుడు, జాతీయ హీరో ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా. అయన పూర్తి పేరు శాం హెూర్ముస్‌జీ ఫ్రేంజీ జెమ్‌షెడ్జీ మానెక్ షా (ఏప్రిల్ 3, 1914 %–% జూన్ 27, 2008). 1971లో పాకిస్తాన్తో యుద్ధంలో భారత్‌కు అతిపెద్ద సైనిక విజయాన్ని సాధించి పెట్టిన ఆయన బంగ్లాదేశ్ ఆవిర్భావానికి అద్యుదయ్యారు. 1914 ఏప్రిల్ 3వ తేదీన అమృతసర్ లోని పార్శీ దంపతులకు మానెక్‌షా జన్మించారు. ఆయన తల్లిదండ్రులు గుజరాత్ రాష్ట్రంలోని వల్సాద్ అనే చిన్న పట్టణం నుంచి అమృతసర్, పంజాబ్ రాష్ట్రంకు వలస వెళ్ళారు. అమృతసర్, నైనిటాల్‌లలో పాఠశాల విద్య పూర్తయ్యాక డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో క్యాడెట్‌గా తొలి బ్యాచ్‌లో మానెక్ షా చేరారు.1934లో ఆయన సైన్యంలో రెండో లెఫ్టినెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. జూన్ 7, 1969 న జనరల్ కుమార మంగళం నుండి 8వ సైనిక దళాల ప్రదానాదికారిగా బాధ్యతలు స్వీకరించి 15, జనవరి 1973 న పదవీ విరమణ చేసారు. బ్రిటిష్ పాలనా కాలం మొదలుకొని నాలుగు దశాబ్దాల పాటు సైన్యంలో సేవలు అందజేసిన శాం మానెక్‌షా– రెండవ ప్రపంచ యుద్ధంలోను, భారత స్వాతంత్ర్యానంతరం చైనా, పాకిస్థాన్‌లతో జరిగిన మూడు యుద్ధాల సందర్భంగాను ప్రదర్శించిన వ్యూహ చతురత, బుద్ధి కుశలత అమోఘమైనవి. రెండో ప్రపంచ యుద్ధం జరుగు తున్నప్పుడు జపాన్ ఆక్రమిత దళాలను తిప్పి కొట్టేందుకు ఉద్దేశించిన సైనిక విభాగం అధిపతిగా బర్మాలో ఆయన ప్రాణాలొడ్డి పోరాడారు. కడుపులోకి ఏడు గుళ్ళు దూసుకుపోయి తీవ్రంగా గాయపడ్డారు. అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించిన సైనికులకు ఇచ్చే అత్యున్నత పతకం 'మిలిటరీ క్రాస్'ను మృతులకు ప్రకటించ రాదన్నది నియమం. మానెక్‌షా బతికి బట్టకట్టక పోవచ్చునని భావించిన నాటి మేజర్ జనరల్ డి.టి.కోవన్, తన 'మిలిటరీ క్రాస్ రిబ్బన్'ను తక్షణం మానెక్‌షాకు ప్రదానం చేశారు. అదృష్టవశాత్తు మృత్యుముఖం లోంచి బయట పడిన మానెక్‌షా, మరోసారి బర్మాలో జపాన్ సైనికులను ఢీకొన్నారు. మళ్ళీ గాయ పడినప్పటికీ వెన్ను చూపలేదు. జపాన్ సైనికులు లొంగిపోయాక, 10 వేల మందికిపైగా యుద్ధ ఖైదీలకు పునరావాసం కల్పించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. 1947లో దేశవిభజన, 1947–48లో జమ్ము కాశ్మీర్‌లో సైనిక చర్యల సందర్భంగా ఆయన తన పోరాటపటిమను మరోమారు లోకానికి చాటి చెప్పారు. 1971లో పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధం ఆయన వ్యూహ నైపుణ్యానికి, దీక్షాదక్షతలకు అద్దం పట్టింది.

ఆ యుద్ధంలో పాక్ చిత్తుగా ఓడిపోవడమే కాదు, 45,000 మంది పాక్ సైనికులు, మరో 45,000 మంది పౌరులు యుద్ధ ఖైదీలుగా పట్టుబడ్డారు. తరువాత బంగ్లా ఆవిర్భావానికి దోహద పడిన సిమ్లా అంగీకారం కుదర్చడంలోనూ ఆయనది కీలక భూమికే. ఆయన సమర్థ సారథ్యం దేశసైనిక దళాల్లో సరికొత్త విశ్వాసాన్ని, ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం 1973 జనవరిలో మొట్టమొదటి ఫీల్డ్‌మార్షల్‌గా పదోన్నతి కల్పించి, ఆయనను సముచిత రీతిలో గౌరవించింది. 1971 ఆరంభంలో తూర్పు పాకిస్థాన్ నుంచి పెద్దయెత్తున శరణార్థులు భారత్‌లోకి వస్తున్న సమస్యపై ఆ ఏడాది ఏప్రిల్ 27న జరిగిన క్యాబినెట్ సమావేశానికి త్రివిధ దళాధిపతుల కమిటీ అధ్యక్షుడిగా ఉన్న మానెక్‌షానూ ఆహ్వానించారు.ఈ సమస్యని పరిష్కరించడానికి తక్షణం సైనికులని పంపాలన్న ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నిర్ణయాన్ని వాతావరణం అనుకూలంగా లేదన్న కారణముతో ఒప్పుకోకుండా, వెంటనే యుద్ధానికి దిగక తప్పదంటే మానసిక లేదా శారీరక అనారోగ్య కారణాలపై రాజీనామా చేయడానికీ తాను సిద్ధమే అనడం ద్వారా తన నాయకత్వ లక్షణాలని చాటిన ఈయన, తన సమర్థ వాదనతో క్యాబినెట్‌ను ఒప్పించి 1971 డిసెంబరులో, అన్ని విధాలా సానుకూల పరిస్థితుల్ని చూసుకొని పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించి, అద్భుత విజయం సాధించి చూపి తన నిర్ణయం ఎంత సరియినదో నిరూపించి వ్యూహ కర్తగా ఆయన చతురతను చాటిచెప్పిన వైనం అద్వితీయం.మీ యుద్ధ విమానాలు నాశనం చేశాం, మిమ్మల్నందరిని మా సైనికులు చుట్టూ ముట్టి వున్నారు. లొంగిపోక పొతే నిర్ధాక్ష్యంగా చంపేస్తాం అంటూ పాకిస్తాను సైనికులని కఠినంగా హెచ్చరించి శత్రువులని లొంగదీసుకున్న గొప్ప తనం ఆయనకే సొంతం. శాం మానెక్‌షా గొప్ప వక్త కూడా. ముక్కు సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడే వ్యక్తి. భారత సమాజాన్ని నాయకత్వ కొరతే పట్టి పీడిస్తోందంటూ ఒక సందర్భంలో ధైర్యంగా దాపరికం లేకుండా చెప్పారు. అన్ని రంగాల్లో నాయకత్వ కొరతే దేశంలోని అస్తవ్యస్త పరిస్థితులకు కారణమని స్పష్టం చేశారు. వృత్తిపరమైన సామర్థ్యం, విజ్ఞానం, నిజాయతీ, నిష్పాక్షికత, ధైర్యం, విశ్వసనీయత, ప్రజా సమస్యల పరిష్కారం పట్ల నిబద్ధత – ఇవీ నాయకుడికి ఉండాల్సిన లక్షణాలని వివరించి, లక్షలమంది సైనికులకు, సైనికులుగా చేరాలనుకున్న వారికే కాకుండా సామాన్యులకి కూడా స్ఫూర్తిగా నిలిచారు. భారత్‌కు ఎన్నో విజయాలను అందించిన యుద్ధ సేనాని మానెక్ షా జూన్ 26, 2008 గురువారం అర్ధరాత్రి 94ఏళ్ల వయస్సులో మృతి చెందారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు

గ్రామదేవతల పూజలకు ఉద్దేశిత మైనది, తెలుగు జానపదుల సంస్కృతిక వైభవానికి ఉత్తుంగ శిఖరంలా నిలుస్తున్నది బోనాల పండుగ. ఇది తెలంగాణ సాంప్రదాయాల ప్రత్యేకతను, విశిష్టతను చాటిచెప్పే పండగ. జూలై లేదా ఆగస్టు మాసంలో వచ్చే ఆషాడం వచ్చిందంటే, తెలంగాణ లోని అన్ని ప్రాంతాలలో జాతర సందడి నెలకొంటుంది. ఎక్కడ చూసినా భక్తిశ్రద్ధలతో మహిళలు సమర్పించే బోనాలే దర్శన మిస్తాయి. ప్రాచీన కాలంలో ఋతువులు మారి, ఆషాడంలో వర్షాలు కురిసి, వాతావరణ మార్పులతో, కలరా ప్లేగు లాంటి మహమ్మారి వ్యాధులు సంక్రమించే క్రమంలో, వైద్య సౌకర్యాలు లేని స్థితిలో, దేవతలను కొలవడం జరిగేది. 1813 లో భాగ్యనగరంలో వేలాది మంది గురైన సందర్భంలో, మహంకాళిని కొలవడం వల్ల వ్యాధి తగ్గుముఖం పట్టిందని, అప్పటి నుండి రాష్ట్ర రాజధాని లోనూ, బోనాల పండుగ నిర్వహిస్తున్నట్లు వాడుక. గోల్కొండ కోటలో జగదాంబికా ఆలయంలో, అబుల్ హసన్ తానీషా పాలనా సమయంలో, ప్రధాని సైనికాధికారులుగా ఉన్న అక్కన్న, మాదన్నల కాలంలో, బోనాల ఉత్సవాలు ప్రారంభమైనట్లు కథనాలు. 1908లో మూసీకి వరదలు వచ్చినప్పుడు, నిజాం మీర్ మెహబూబ్ అలీ ఖాన్, మంత్రి కిషన్ ప్రసాద్ ను, ఏమి చేయాలని సలహా కోరగా, ఇది అమ్మవారి ఆగ్రహం ఫలితమేనని, ఆమెను శాంతింప చేయడానికి, పూజలు నిర్వహించాలని మంత్రి, ప్రభువుకు వివరించిన సందర్భంలో, నిజాం ప్రభువు లాల్ దర్వాజా సింహ వాహిని మహంకాళి అమ్మవారికి పసుపు, కుంకుమ, గాజులు, ముత్యాలు, పట్టు వస్త్రాలు, సమర్పించి పూజలు నిర్వహించిన ఫలితంగా, వరదలు తగ్గుముఖం పట్టాయని చెబుతారు. తర్వాత కాలంలో, స్థానికులు సదరు ఆలయాన్ని పునరుద్ధరించి, 1968లో కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురువులచే, విగ్రహ ప్రతిష్ట చేయించడం జరిగింది. 7వ నిజాం కాలం నుండి, సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారి ఆలయం లో, బోనాల ఉత్సవాలు జరుగు తున్నాయి. హైదరాబాద్ లో ప్రస్తుతం వందలాది చిన్న, పెద్ద ఆలయాలలో ఉత్సవాలు కొనసాగు తున్నాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భావ అనంతరం, తెలంగాణ సాంస్కృతిక వారసత్వ అనుసరణీయమైన పండగైన బోనాలను, "రాష్ట్ర పండుగ"గా నిర్వహిస్తున్నారు. "భోజనం" ప్రకృతి కాగా "బోనం'' వికృతి. జానపదులు తమకు ఇష్టమైన గ్రామ దేవతలకు సమర్పించే "నివేదనలే బోనాలు". పోచమ్మ, ఎల్లమ్మ, పెద్దమ్మ, అంకాలమ్మ, డొక్కలమ్మ, పోలేరమ్మ, మారెమ్మ, నాయకమ్మ, మొదలైన పేర్లతో పిలిచే దేవతల గుళ్ళను, ఈ సందర్భంగా దేదీప్య మానంగా అలంకరిస్తారు. బోనాన్ని కొత్త కుండలో వండి, దానితోపాటు పాలు, పెరుగు, బెల్లం, కొన్ని చోట్ల ఉల్లిపాయలతో కలిపిన బోనాన్ని, మట్టి లేక రాగి కుండలో నుంచి తమ తలపై ఉంచుకొని, ఆటగాళ్ళతో, డప్పుల తదితర వాద్యాలతో, గుడికి చేరుకుంటారు. ఈ బోనాల కుండలను, చిన్న చిన్న వేప రెమ్మలతో, పసుపు, కుంకుమ లేక తడి తెల్ల ముగ్గుతో, అలంకారం చేసి, దానిపై దీపాన్ని ఉంచుతారు. ఆషాడ మాసంలో అమ్మవారు తన పుట్టింటికి వెళుతుందని గ్రామీణుల విశ్వాసం. అందుకే తమ కూతురు తమ సొంత ఇంటికి లేదా ఆమె పుట్టింటికి వచ్చిన భావనతో ప్రేమానురాగాలు, పుట్టి పడగా, భక్తిశ్రద్ధలను మేళవించి, బోనాలను నివేదిస్తారు. గత కొంత కాలంలో వేరు వేరు ప్రాంతాలలో దీనిని "పెద్ద పండగ", "ఊర పండగ" లాంటి పేర్లతో పిలిచేవారు. తర్వాతి కాలాన బోనాలుగా పిలుస్తున్నారు. పూర్వకాలంలో దుష్టశక్తులను పారద్రోలేందుకు, ఆలయ ప్రాంగణం బలి ఇవ్వడం జరిగేది. నేడు యాటల పేరున మేకలను లేదా కోడిపుంజులను బలి ఇవ్వడం ఆచారమైంది. పండుగ సందర్భంగా, స్త్రీలు కొత్త బట్టలు, పట్టు చీరలు, నగలు ధరించి, బోనాలు మోస్తూ వెళుతుండగా, మోసుకెళ్తున్న కొందరికి పూనకం (అమ్మవారు ఆ వహిస్తారని నమ్మక) రాగా, వారిని శాంతింప చేసేందుకు, ఆలయ సమీపాన వారి పాదాలపై నీళ్ళు కుమ్మరిస్తారు. అమ్మవారి ఇ సోదరుడైన పోతరాజును, ప్రతిబింబించే ఒక బలిష్టకాయుడు, ఒంటిపై పసుపు, నుదుటిపై కుంకుమ, కాళ్ళకు గజ్జలు కలిగి, చిన్న ధోవతి ధరించి, వాద్య ధ్వనులకు అనుగుణంగా నర్తిస్తాడు. పూజారంభకునిగా, భక్త జన రక్షకునిగా భావించబడతాడు. కొరడాలతో కొట్టుకుంటూ, వేపాకులను చుట్టుకుని, పూనకం వచ్చిన భక్తులను, అమ్మవారి సన్నిధికి తీసుకెళ్తాడు. అమ్మవారికి నివేదన అనంతరం విందు భోజనాలు ఆరగిస్తారు. ఈ కార్యక్రమంలో జాతర అనంతరం, పోతరాజుకూ పూనకం రాగా, వికృతమైన ఆగ్రహాన్ని శాంత పరచుటకు, కొమ్ములున్న మేకపోతును అందించగా, పోతరాజు తన దంతాలతో, మేక తల మొండెం వేరు చేసి, పైకి ఎగరవేస్తారు. పండుగ మొదటి రోజు నుండి, చివరి నిమజ్జనం దాకా, అత్యంత భక్తి తత్పరతతో వాతావరణం ఉంటుంది. బోనాల సమర్పణ వల్ల, ప్రధానంగా దేవతలు శాంతించి, అంటురోగాల బారిన పడకుండా కాపాడుతానని భక్తుల విశ్వాసం. బోనాల ఉత్సవాలు జూన్ 26వ తేదీన ప్రారంభమవుతాయి. అదే రోజున గోల్కొండ జగదాంబికా అమ్మవారికి తొలి బోనం సమర్పించడం ద్వారా తెలంగాణలో బోనాలు ప్రారంభం అవుతాయి. ఇది మొదటి బోనం. జూన్ 29వ తేదీన రెండో బోనం, జూలై 3న మూడో బోనం, జూలై 6న నాలుగో బోనం, జూలై 10న ఐదో బోనం, జూలై 13న ఆరో బోనం, జూలై 17న ఏడో బోనం, జూలై 20న 8వ బోనం, జూలై 24న తొమ్మిదో బోనంతో ఈ బోనాలు సంబురాలు ముగుస్తాయి. ఆదివారం, జూలై 6, 2025న గోల్కొండ బోనాలు, ఆదివారం, జూలై 13, 2025న ఉజ్జయినీ మహంకాళి ఆలయం బోనాలు, ఆదివారం, జూలై 20, 2025న అక్కన్న మాదన్న ఆలయ బోనాలు, సోమవారం, జూలై 21, 2025న (మహంకాళి ఉత్సవ సమాప్తి), ఆదివారం, జూలై 27, 2025న లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి.

# శుభాంషు శుక్లాకు ఆల్ ది బెస్ట్

ఆక్సియమ్–4 మిషన్ (లేదా యాక్స్–4) స్పేస్ ఎక్స్, నాసా, ఆక్సియమ్ స్పేస్‌లు సంయుక్తంగా నిర్వహించే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్, ఐఎస్ఎస్) చేరడానికి చేబడుతున్న యాత్ర 14 నుంచి 21 రోజుల ప్రణాళికతో ప్రారంభం అవుతున్నది. క్రూ డ్రాగన్ అంతరిక్ష నౌకలో నలుగురు నిష్ణాతులైన కమాండర్ పెగ్గీ విల్యన్, పైలెట్ శుభాంషు శుక్లా, మిషన్ స్పెషలిస్ట్–1 స్లావోజ్, మిషన్ స్పెషలిస్ట్–2 టిబోర్ కాపు అను సిబ్బందితో 25 జూన్ 2025న భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:30 గంటలకు ప్రయోగించబడుతున్నది. భారత దేశపు మానవ అంతరిక్ష ప్రయాణ కార్యక్రమానికి యూక్స్–4 ఒక మైలురాయిని సూచిస్తున్నది. ఇస్రో గగన్‌యాన్ చొరవతో అనుసంధానించబడిన ఈ మిషన్‌లో భారతీయ వ్యోమగామి శుభాంషు శుక్లా – ఐఎస్ఎస్‌కు వాణిజ్య మిషన్‌లో ప్రయాణించే తొలి వ్యక్తిగా రికార్డు నెలకొల్పనున్నారు. ఇండియన్ ఏయిర్ ఫోర్స్‌లో గ్రూప్ కెప్టెన్‌గా విశేష సేవలు అందిస్తున్న శుభాంషుశుక్లా జూన్ 25, 2025న స్పేస్ఎక్స్ క్రూ డ్రాగన్‌లో ఆక్సియమ్–4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లనున్నారు. గత నాలుగు దశాబ్దాల్లో అంతరిక్ష యాత్ర చేయనున్న తొలి భారతీయుడిగా శుక్లా వెళ్లడం, మన అంతరిక్ష చరిత్రలో మరో మైలురాయిగా నిలువనుంది. 10 జూన్ 2025న ప్రారంభం కానున్న అంతరిక్ష యాత్ర వాతావరణ ప్రతికూలతలు, ఇతర కారణాల మూలంగా పలుమార్లు వాయిదాలు పడి చివరకు 25 జూన్ 2025న నింగిలోకి దూసుకెళ్లింది. ఆక్సియమ్–4 మిషన్‌లో వెళుతున్న వ్యోమగాములు నలుగురు రెండు కనీసం వారాల పాటు పలు ప్రరిశోధనలు చేయనున్నారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో చేయనున్న ఆక్సియమ్–4 మిషన్ ప్రయోగంలో శుభాంషు ప్రయాణానికి భారత్ కూడా దాదాపు 60 మిలియన్ డాలర్ల ఖర్చు తేస్తున్నది. 10 అక్టోబర్ 1985న లక్నోలో జన్మించిన శుభాంషు శుక్లా అలీగంజ్‌లోని సిటీ మాంటెస్సోరీ పాఠశాలలో చదివిన అనంతరం కార్గిల్ యుద్ధం నుంచి ప్రేరణ పొంది నేషనల్ డిఫెన్స్ అకాడమీలో చేరి కంప్యూటర్ సైన్స్‌లో పట్టా పొందారు. 2006లో ఇండియన్ ఏయిర్‌ఫోర్స్‌లో కమీషన్డ్ ఆఫీసర్‌గా చేరి 2000 గంటల గగనయాన అనుభవాన్ని పొందారు. సూ–30 ఎంకెఐ, మిగ్–29 జాగ్వార్, డోమియర్–228, హాక్ ఏయిర్ క్రాఫ్ట్‌లను నడిపిన అనుభవాన్ని పొందారు. ఐఐఎస్‌సి బెంగుళూరులో ఏరోస్పేస్ ఇంజనీరింగ్‌లో ఎం టెక్ పూర్తి చేసిన శుభాంషు 2019లో గగన్‌యాన్ మానవ సహిత వ్యోమనౌక మిషన్‌కు ఎంపికైనారు. ఇస్రో–బెంగుళూరు, గగారిన్ కాస్మోనాట్ ట్రేనింగ్ సెంటర్ – రష్యాల్లో శిక్షణ పొందిన శుభాంషు శుక్లా 2024లో ఆక్సియమ్–4 మిషన్‌లో పైలెట్‌గా ఎంపికైనారు. 41 ఏండ్ల క్రితం 1981లో అంతరిక్షంలో సూయజ్ స్పేస్‌క్రాఫ్ట్‌లో ఎనిమిది రోజులు ప్రయాణించిన రాకేష్ శర్మ తర్వాత అంతరిక్ష యాత్ర చేస్తున్న రెండవ వ్యోమగామిగా శుక్లా పేరు తెచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా శుభాంషు మాట్లాడుతూ 1.4 బిలియన్ల భారతీయుల ప్రతినిధిగా అంతరిక్ష ప్రయాణం చేస్తున్నానని, నా యాత్ర కొద్ది మంది యువతకు ప్రేరణగా నిలిచినా లేదా ఒక్కరి జీవితాన్ని మార్చినా ఈ యాత్ర సఫలం అయినట్లే అని స్పష్టం చేయడం హర్షదాయకం, అనుసరణీయం, అభినందనీయం. ఇండియా, పోలాండ్, హంగేరీ దేశాలకు చెందిన ఒక్కొక్క వ్యోమగామి పాల్గొంటున్న ఆక్సియమ్–4 మిషన్ ద్వారా తక్కువ ఎత్తున ఉన్న భూకక్ష్యలో చేరనుంది.

# డ్రగ్స్. మహమ్మారి

– డ్రగ్స్ బానిసపై జీవితాన్ని కోల్పోవద్దు
విద్యార్థులకు ఎస్సై కృష్ణదేవరా సూచన



ఊర్కొండ జూన్ 27వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం ఈరోజు ఊరుకొండ పేట జెడ్ పి హెచ్ హై స్కూల్ లో దక్షు పైన అవగాహన సదస్సు నిర్వహించారు డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రభుత్వం పోలీసులు కృత నిశ్చయంతో పనిచేస్తున్నామని ఎస్సై కృష్ణదేవరా వెల్లడించారు. తెలంగాణ యాంటీ డ్రగ్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా ఈరోజు ఊరుకొండ పేట జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు డ్రగ్స్ మార్గద్రవ్యాలపై దుస్పరిమాణాలపై ఉ ర్కొండ ఎస్సై కృష్ణదేవరా స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. మార్గ ద్రవ్యాల వల్ల చాలా అనర్ధాలు జరుగుతాయని.విలువైన జీవితం. ఆరోగ్యాన్ని కోల్పోతారని.ఎస్సై వివరించారు. భావి భారత పౌరులుగా పదిమందికి చాటి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్.పి. హెచ్.ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి.

### మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన ర్యాలీని ప్రారంభించిన సిఐ మధు



మధిర జూన్ 27వుదయం ప్రతినిధి): అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని సీఐ మధు, రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన కార్యక్రమాన్ని కృష్ణాపురం బీసీ హాస్టల్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీకార్యక్రమాన్ని జండా ఊపి సిఐ ప్రారంభించారు. మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు.అనంతరం ప్రతిజ్ఞ చేసి , యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మధు మాట్లాడుతూ యువత పురోగతికి, భావి జీవితానికి అవరోధంగా నిలుస్తున్న మాధకద్రవ్యాలను సమాజం నుండి సమూలంగా నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని విజ్ఞప్తి చేశారు.దేశ భవిష్యత్తును నిర్ణయించేది యువత అని, అలాంటి యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్ధాలకు బానిసలై వారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలై అనారోగ్యం పాలవుతూ బంగారు భవిష్యత్తును కోల్పోవడమే కాకుండా, ఎన్నో చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేస్తూ తమ చేతులారా భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, దానికోసమే ముందుగానే మత్తు పదార్థాలను నిర్మూలించి యువతను మత్తు అనే మహమ్మారి నుండి కాపాడుకోవాలని సూచించారు.మండలం గంజాయి, డ్రగ్స్ నిర్ములనకు జిల్లాలోని కళాశాలలో, పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులతో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని ఉపాధ్యాయులకు, యాంటీ డ్రగ్ కమిటీలకు, డయల్ 100,1908, పోలీస్ వారికి అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా భూ సమస్యలపై రైతుల నుంచి 7289 దరఖాస్తులు వచ్చాయి.

### రైతులు పెట్టుకున్న దరఖాస్తులన్నిటిని ఆన్లైన్ చేస్తున్నాం. తాహసిల్దార్ నంగునూరి రమేష్.




ఖానాపురం జూన్ 27వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం పరిధిలోని మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని రైతులు భూ సమస్యలపై రెవెన్యూ గ్రామసభలలోగాని రైతులు సొంతంగా కార్యాలయానికి వచ్చి భూ సమస్యలపై దరఖాస్తు చేసుకున్నవి మొత్తం కలిపీ 7289 దరఖాస్తులు రైతుల నుంచి వచ్చాయని తెలుపుతూ ఇట్టి దరఖాస్తులను ఆన్లైన్ చేస్తున్నట్టు మండల తాహసిల్దార్ నంగునూరి రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ తమ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతో నూతన చట్టం భూ భారతి తీసుకొచ్చి గ్రామాలలోని రెవెన్యూ గ్రామ సభలు పెట్టి రైతుల భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను తీసుకొని దరఖాస్తులన్నీటిని ఆన్లైన్ చేసి ప్రభుత్వానికి పంపిస్తున్నామని తెలుపుతూ, ప్రభుత్వ ఉత్తర్వుల అనంతరం మరల రైతులు రెవెన్యూ గ్రామ సభలో చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి రైతులకు ప్రభుత్వం నుంచి చేయవలసిన సహాయాన్ని తూచా తప్పకుండా అధికారులు చేస్తారని మండల రైతులకు దరఖాస్తు చేసుకున్న రైతులకు ప్రజలకు తహసిల్దార్ తెలిపారు.

## యువత మాదక ద్రవ్యాలు వాడితే కఠిన శిక్షలు పడతాయి.

యువత డ్రగ్స్ వాడకుండా చూడాలి : మధిర సీనియర్ సివిల్ జడ్జ్ పిలుపు



మధిర జూన్ 26 (వుదయం ప్రతినిధి) మాదక ద్రవ్యాల వినియోగం వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మధిర మున్సిపాలిటీపరిధి లోని దిడుగుపాడు లోని షేర్ సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు జరిగింది. సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మధిర కోర్టు గౌరవ సీనియర్ సివిల్ జడ్జ్ మరియు మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్ పర్సన్ ఎన్.ప్రశాంతి మాట్లాడుతూ డ్రగ్స్ తయారు చేయడం వినియోగించడం లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఉద్బోధించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తతో వ్యవహరించినట్లయితే యువత చెడు వ్యసనాల వైపు మళ్లకుండా మొదట్లోనే గుర్తించి సరైనజాగ్రత్తలు తీసుకోవచ్చు,వారిని ఈ రుగ్మత నుండి దూరంగా ఉంచవచ్చని అన్నారు. యువత సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండాలని, నేరాలలో ఇరుక్కుని తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అని ఉద్బోధించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సభకు విచ్చేసిన మునిసిపల్ ఉద్యోగులు, ప్రజలతో మాదక ద్రవ్యాలు వాడనని, వాడే వాళ్ళని ప్రోత్సహించనని, ఒకవేళ వాడిన వారు మారటానికి ఉన్నఅవకాశాలు అన్నిటినీ పరిశీలించి వారికి సహాయం చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. సభ అనంతరం ప్రజలందరితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షేర్ స్వచ్ఛంద సంస్థ బాధ్యులు గోపాలరావు, స్థానిక మైనారిటీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ షమీమ్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి పుల్లారావు,సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, చావలి రామరాజు , పారా లీగల్ వాలంటీర్స్ పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# నేడు హుస్నాబాద్ నియోజకవర్గానికి నలుగురు రాష్ట్ర మంత్రుల రాక

### పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రులు



హుస్నాబాద్ అక్కన్నపేట జూన్ 27వుదయం ప్రతినిధి): కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గం లోని అక్కన్నపేట్, మండల కేంద్రల లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపెల్లి ఐలయ్య, మాట్లాడుతూ...నేడు హుస్నాబాద్ నియోజకవర్గం లో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర, దామోదర్ రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు లు విచ్చేస్తున్నారు కాబట్టి ఈ కార్యక్రమానికి ఉదయం 10:00 గంటల నాయకులు కార్యకర్తలు బస్వాపూర్ కి చేరుకోని బస్వాపూర్ గ్రామం నుండి రాష్ట్ర మంత్రులకు స్వాగతం పలకాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు తో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

అనంతరం హుస్నాబాద్ నియోజవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో రాష్ట్ర మంత్రులు పాల్గొనున్నారని తెలిపారు,ఉదయం 11 గంటలకు హుస్నాబాద్ 1 1కోట్ల 50 లక్షలు నూతనంగా నిర్మిస్తున్న మాత శిశు ఆరోగ్యం కేంద్రాన్ని ప్రారంభించనున్నారుఅలాగే ఉదయం 11:30 నిమిషాలకు 82 కోట్లతో 250 పడకల వైద్యశాలను శంకుస్థాపన చేయమన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు 77 కోట్ల 20 లక్షల రూపాయలతో కొత్తపెల్లి నుండి హుస్నాబాద్ వరకు 4 వరుసల రహదారిని శంకుస్థాపన చేయను న్నారు, అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రం లో ప్రజలతో మధ్యాహ్నం 12. 30 నిమిషాలకు బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారు, ఈ బహిరంగ సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ నాయకులు, మహిళా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరు అని వారు కోరారు

ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు బుర్ర ప్రభాకర్, బండి కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు త్రిమూర్తి, భైరవని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల్లు పంద్రాల దాము, తిరుపతి నాయక్, రాంబాబు నాయక్, బద్దం రాజిరెడ్డి, భాస్కర్ నాయక్, పంగ రాకేష్, మేక రమేష్, బెజ్జంకి సారయ్య, వల్లపు పరశురాములు, రాజిరెడ్డి, రమణాచారి, సంపత్ రెడ్డి, అశోక్, గంగారపు అనిల్, అనుముల నాగరాజ్, తాళ్ల ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎర్రజెండాయే రక్షణ


: పోతినేని సుదర్శన్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు



మధిర జూన్ 26 (వుదయం ప్రతినిధి) కామ్రేడ్ రామాల మోక్షానందం సంస్మరణ సభ మామునూరు గ్రామంలో సిపిఎం పార్టీ ఎర్రుపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు పార్టీ జెండా ను ఆవిష్కరి%శీ%చ్చారు. అమరజీవి మోక్షానందంకు జోహార్ అర్పిస్తూ ప్రదర్శన చేశారు.డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు రామాల మోక్షానందం చిత్రపటానికిపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సంస్మరణ సభ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ఎన్ని కష్టాలు, ఇబ్బందులు వచ్చిన ఎర్రజెండా స్ఫూర్తి,దృఢ సంకల్పం తో పార్టీని తీర్చి దిద్దిన మనిషి మోక్షానందం గ్రామ అభివృద్ధికి, ప్రజాసమస్యల పరిస్కారం కోసం నిజాయితీగా రాజీలేకుండా ప్రజల సమస్యలు పరిష్కారానికి ఎర్రజెండాయే రక్షణ అని గుర్తించి తుది శ్వాస వరకు పనిచేసిన వ్యక్తి రామాల మోక్షనందం మరణం బాదాకరమన్నారు.వారికి జోహర్లు అర్పిస్తూ వారి కుటుంబానికి,గ్రామ ప్రజలకు ప్రగాఢ సానుభూతిని తెలయ జేస్తున్నాను. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మధిర మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు,పమ్మిసాంబశివరావు,సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, శీలం నరసింహారావు, మందా సైదులు, టౌన్ కార్యదర్శి పడకంటి మురళి, రాధాకృష్ణ, మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### అస్తవ్యస్తం పనులతో మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోము సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవి





మధిర జూన్ 26 (వుదయం ప్రతినిధి) మధిర మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల వలన ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రారంభించిన పనులను పూర్తిచేయకుండా అక్కడ పాడైపోయిన మంచినీటి లైన్లకు మరమ్మతులు చేయకుండా పాడైపోయిన డ్రైనేజిలను పునరిద్దరించకుండా ఒక ప్రాంతంలో మొదలుపెట్టిన పనులను పూర్తి చేయకుండానే వేరే ప్రాంతాలలో కొత్తగా పనులు ప్రారంభించడాన్ని బెజవాడ రవి తీవ్రంగా ఖండిచారు. యూజిడి కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు తీవ్రంగాఇబ్బందులుపడుతున్నారని తక్షణమే అధికారులు స్పందించి యుజిడి కాంట్రాక్టర్లు ఇప్పటి వరకు చేసిన పనులు పాడైపోయిన మంచినీటి, డ్రైనేజ్ లను పునరిద్దరించే వరకూ కొత్త ప్రాంతాలలో పనులు ప్రారంభించకుండా ప్రారంభించిన పనులు పూర్తిగా ప్రజలకు అసౌకర్యం లేకుండా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి, లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పనులను అడ్డుకుంటామని హెచ్చరించారు.

## గామ దేవతలకు ప్రత్యేక పూజలు

చెన్నూరు, జూన్ 27వుదయం ప్రతినిధి): జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం కవ్వాల్ గ్రామంలో వారు గ్రామ దేవతలైన రోడ్డు మైసమ్మ, మారేమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని గ్రామ దేవతలకు వారు పూజలు చేశారు. అలాగే వర్షాలు బాగా పడి పంటలు మంచిగా పండి తమ కుటుంబాలతో పాటు ప్రజలు సుఖశాంతులతో జీవించాలని మొక్కులు తీర్చుకున్నారు

## తాటి చెట్టుపై నుండి పడి వ్యక్తికి గాయాలు

సిర్పూర్, జూన్ 27వుదయం ప్రతినిధి): తాటిచెట్టు పైనుంచి కింద పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన హాజీపూర్ మండలం పెద్దంపేట గ్రామపంచాయతీలోని గొల్లపల్లిలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన కోట బుచ్చా గౌడ్ సాయంత్రం తాటి చెట్టు ఎక్కి కిందకు దిగుతుండగా అదుపుతప్పి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలు కావడంతో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అడేపల్లి పాఠశాల వద్ద పడకేసిన పారిశుధ్యం

ఆసిఫాబాద్,జూన్ 27వుదయం ప్రతినిధి): చింతలమానేపల్లి మండలం ఆడేపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద గత కొన్ని రోజుల క్రితం నాలీ తవ్వి వదిలేశారు. దీంతో ప్రభుత్వ పాఠశాల వద్ద బురద చెత్తా చెదారంతో పేరుకుపోతుంది. గురువారం వర్షం పడటంతో బురదయంగా మారి విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి బురదను చెత్తా చెదారం తొలగించాలని కోరుతున్నారు.

## అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు

వేములవాడ, జూన్ 27వుదయం ప్రతినిధి): అభివృద్ధి అంటే అర్థమెంటో తెలుసా అని బీజేపీ రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ ప్రశ్నించారు. గురువారం వేములవాడ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్న తరుణంలో కూల్చివేతలను క్షేత్రస్థాయిలో బీజేపీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అభివృద్ధి పేరుతో ఒకటి రెండు రోజులు కనీసం భవనాలకు సంబంధించిన వారికి సమయం ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇన్ని రోజులుగా ఎందుకు స్పందించలేదనే అంశాలను సైతం ప్రస్తావించారు.

## రైతు భరోసా నిధుల జమ కావడం పట్ల మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన రైతులు

### మంత్రి తుమ్మలను సన్మానించిన దమ్మపేట రైతు నాయకులు



దమ్మపేట, జూన్ 27వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం ద్వారా నిధులు రైతుల ఖాతాల్లో జమ కావడంతో, దమ్మపేట మండలానికి చెందిన రైతు నాయకులు గురువారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గండుగులపల్లి గ్రామంలోని మంత్రి నివాసానికి వచ్చిన రైతులు ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా రైతు నాయకులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ శాఖకు తుమ్మల నాగేశ్వరరావు మంత్రి కావడం ఎంతో ఆనందకరమని ఆయన అనుభవం, విజ్ఞానంతో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందుతోందినీ ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులను అర్థం చేసుకునే నేతగా ఆయన నిలుస్తున్నారు అని పేర్కొన్నారు.రైతులకు మద్దతుగా, వారి భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తున్న మంత్రి తుమ్మలపై రైతులు ప్రశంసల వర్షం కురిపించారు.

ఈ సందర్భంగా మంత్రి గారు రైతులతో మాట్లాడుతూ రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమనీ,ప్రతీ రైతు ఇంటిలో ఆనందం నింపుతున్నామని, ప్రభుత్వం అందించే ప్రతి పథకం ఫలితంగా రైతులకు ఉపయోగం కలగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు

## అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం కార్యక్రమం

సంగారెడ్డి, జూన్ 27వుదయం ప్రతినిధి):సంగారెడ్డి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్ కార్యాలయం నుండి ఐజీ కార్యాలయం వరకు ఈ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి ప్రా[redacted] ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ [redacted]

## వేస్టేజ్ వేయడం [redacted]

కూకట్‌పల్లి, జూన్ 27వుదయం ప్రతినిధి): కూక[redacted] కాల్వపై ఉన్న బిల్లలను, మట్టిని స్కూల్ పక్కన [redacted] మారాయని స్థానికులు తెలపడంతో సమస్యపై [redacted] సంబంధిత అధికారులకు గురువారం ఫిర్యాదు చే[redacted]

# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలి.

-మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్లో హెల్త్ క్యాంప్.
-ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి.





ఖానాపురం జూన్ 26 (వుదయం ప్రతినిధి): సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినిలు జాగ్రత్తగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని డాక్టర్ జ్యోతి విద్యార్థినిలకు తెలిపారు. మండలంలోని బుధరావుపేట సబ్ సెంటర్ పరిధిలోని వజీనేపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్లోని విద్యార్థులకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. జ్యోతిబా స్కూల్లోని విద్యార్థినిలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారిని మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కాగానే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని విద్యార్థినిలకు తెలుపుతూ ప్రతి విద్యార్థిని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. సాధారణంగా ఈ సీజన్లో వచ్చే వ్యాధులు జలుబు దగ్గు స్కిన్ ఎలర్జీ తదితర వ్యాధులు వాపిస్తాయని విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జయశ్రీ, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్,జ్యోతి, నర్సింగ్ ఆఫీసర్ శిరీష, సిక్ లీడర్స్ పల్లవి, అక్షయ, రిషిత, అక్షిత,నందిత విద్యార్థినిలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో ఎమ్మార్పీఎస్ జండా గద్దె నిర్మాణానికి భూమి పూజ

-ఎమ్మార్పీఎస్ రూరల్ మండల అధ్యక్షుడు దాసరి సతీష్ మాదిగ
-ఎమ్మార్పీఎస్ నేత నక్కసతీష్ మాదిగ.



జగిత్యాల జూన్ 26(వుదయం విలేఖరి): జగిత్యాల రూరల్ మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మల్యాల జీవన్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు దాసరి సతీష్,సీనియర్ నాయకులు నక్క సతీష్ మాదిగ హాజరై..మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 07న గ్రామ గ్రామాన జండా గద్దెలు నిర్మించాలిని కోరారు. అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం కోసం భారతదేశంలో సమాజానికి సేవ చేయడం కోసమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,మరో పోరాటానికి శ్రీకారం చుట్టబోతున్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల ప్రధాన కార్యదర్శి నలువాల లక్ష్మణ్, దుమల రాజేష్,మల్యాల పెద్దిరాజాం,కలల లచ్చం,నక్క వంశీ,ఒడ్డెమ్ శ్రవణ్, దగుల యోగేందర్,నక్క విష్ణు,నక్క అభి, చందు,రిషి,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాలకు అండగా ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి జూన్ 26(వుదయం ప్రతినిధి ):మండలం వెంకటేశ్వరపల్లి గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు మెతుకు బ్రహ్మయ్య తండ్రి మెతుకు ఉప్పలయ్య ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబానీ పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ సీనియర్ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల మధుకర్ రెడ్డి, ఐత రామ్ చందర్, ఎండి యూసఫ్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, మాజీ సర్పంచ్ గూబ ఎల్లయ్య, రంజిత్ గౌడ్, పొన్నం కుమారస్వామి, కాసోజు యాకమచారీ, కొనుకోటి అంజయ్య, ఎనగందుల సామ్రాట్, సుధగని చంద్రయ్య, గూబ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలను సందర్శించిన వెల్ఫేర్ అధికారి



నారాయణపేట టౌన్ జూన్26(వుదయం ప్రతినిధి) నారాయణపేట పట్టణంలో ఉన్న మైనారిటీ రెసిడెన్షియల్ కాలేజ్ (బాయ్స్) ను గురువారం జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఎం.ఏ. రషీద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన కాలేజ్‌లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులతో విద్యకు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కాలేజ్ స్టాఫ్‌తో సమావేశం నిర్వహించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్ టీఎంఆర్ ఈఎస్ మహ్మద్ సలీం కూడా పాల్గొన్నారు. డిఎండబ్ల్యుఒ గారు కాలేజ్‌లోని డైనింగ్ హాల్, డార్మిటరీ మరియు వంటగదిని పరిశీలించి, హెడ్ కుక్ మరియు హెల్పర్స్ కు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ అబ్దుల్ అలీం గారితో పాటు కాలేజ్ లెక్చరర్లు మరియు ఇతర స్టాఫ్ సభ్యులు హాజరయ్యారు.

# విద్యార్థిని కి బహుమతి అందించిన అడిషనల్ కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి జూన్ 26(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాల విద్యార్థినికి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి గురువారం బహుమతి అందించారు జూన్ 26 అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ నిరోధక దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని సల్వాల సంకీర్తన మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచినందుకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా బహుమతి అందుకుంది,మాదకద్రవ్యాల నివారణ పై విద్యార్థిని మాట్లాడిన మాటల్ని జిల్లా విద్యాధికారి రాజేందర్, జిల్లా పోలీస్ అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు బి రాజిరెడ్డి తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు

# మెడికల్ క్యాంపు, సీజనల్ వ్యాధులపై అవగాహన.





ధర్మసాగర్ జూన్ 26(వుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామంలోని ధర్మసాగర్ సబ్ సెంటర్-2 పరిధిలో ఉన్న బాయ్స్ ప్రైమరీ పాఠశాల మరియు జిల్లా పరిషత్ హై స్కూల్లో డాక్టర్ మహేందర్ ఆధ్వర్యంలో పాఠశాలలోని పిల్లలకు మెడికల్ క్యాంపు , చేతులు శుభ్రంగా కడుక్కోవడం. (హ్యాండ్ వాష్ టెక్నిక్స్), సీజనల్ వ్యాధులపై అవగాహన: డయేరియా, మలేరియా ,డెంగ్యూ ,చికెన్ గునియా, ఫ్రైడే డ్రైడే పర్సనల్ హైజిన్ మొదలగు వాటిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేందర్, స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు ధర్మ ప్రకాష్, ప్రధానోపాధ్యాయురాలు,భాగ్యలక్ష్మి స్కూల్ టీచర్స్, ఏఎన్ఎం. జి. ప్రశాంతి, డి. అరుణ, ఆశాలు: పి. భాగ్యమ్మ, ఎన్. నిర్మల, ఎన్ సునంద పాల్గొన్నారు.

# దుర్గం గొల్లగూడెం పాఠశాలలో

## అంతర్జాతీయ "నో డ్రగ్స్ డే" వేడుకలు




జూన్ 26 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, దుర్గం గొల్లగూడెం లో జూన్ 26, 2025న అంతర్జాతీయ మాదకద్రవ్యాల విపరీత వినియోగ వ్యతిరేక దినోత్సవం (నో డ్రగ్స్ డే) పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి సిహెచ్ చంద్రకళ పాల్గొని, మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే హానికర పరిణామాలను విద్యార్థినులకు వివరించారు. ఆమె మాట్లాడుతూ,డ్రగ్స్ మన జీవితాలను నాశనం చేస్తాయి. యువత శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి" అని తెలియజేశారు.
జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ పాపయ్య మరియు శ్రీ సీతారాం ఈ సందర్భాన్ని ఉద్దేశించి మాట్లాడారు. వారు డ్రగ్స్ వలన శరీరంలో జరిగే జీవరాసాయన మార్పులు, దాని ప్రభావాలు గురించి శాస్త్రీయంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, డ్రగ్స్ లేని సమాజ నిర్మాణానికి తమ ప్రాతినిధ్యం వ్యక్తపరిచారు.

# దమ్మపేట పోలీస్ వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



జూన్ 26 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాగుపల్లి గ్రామంలో నాగుపల్లి హైస్కూల్ విద్యార్థుల ద్వారా నాగుపల్లి గ్రామంలో ఘనంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది అదేవిధంగా నాగుపల్లి గ్రామ సెంటర్ నందు మానవహారం చేసి మాదకద్రవ్యాల నిషేధంపై గ్రామస్తులకు మరియు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి పోలీస్ సిబ్బంది నాగుపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ధారావత్ వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



జూన్ 26 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల పరిధిలోని నాగుపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన ధారావత్ వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరామర్శించారు స్వర్గీయ ధరావత్ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల వెంట దమ్మపేట మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు కాసాని నాగప్రసాద్, కృష్ణారావు, దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, తుమ్మల అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# జులై 9 జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చెయ్యాలి

-సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్



జూన్ 26 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక కోడ్లు కు వ్యతిరేకంగా కార్మిక చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు. సమ్మె జయప్రదం కై గురువారం పెట్రోల్ బంకులు, రైస్ మిల్లులు, వాణిజ్య దుకాణాలు జిసిసి హమాలి అడ్డా లలో విస్తృత కరపత్ర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ఆనాడు కార్మిక వర్గం వీరోచిత పోరాటాలు బలిదానాలు ఫలితంగానే ఎనిమిది గంటల పని విధానం నేటికీ అమలు అవుతుందని, వారి త్యాగ ఫలితమే కార్మిక ఉద్యోగ వర్గానికి చట్టబద్ధ సౌకర్యాలు వేతనాలు పెంపుకై సమ్మె చేసే హక్కు ఇలాంటివన్నీ వచ్చాయని అన్నారు. నేటి పరిస్థితులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉన్న నేపథ్యంలో కార్మికుల పనిగంటలు తగ్గించడానికి బదులు 12 గంటలు పని విధానం తీసుకురావడం అంటే కార్మిక వర్గాన్ని పూర్వపు బానిసత్వంలోకి తీసుకెళ్లడమేనని అన్నారు. తక్షణమే కార్మిక కోడ్లు ప్రతిపాదనను విరమించుకోవాలని కార్మికులకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మురహరి రఘు, నరసయ్య, సత్యం,సూరి, శ్రీను,వెంకటమ్మ,అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం వివి ప్యాట్ గోదామును జిల్లా ఎన్నికల అధికారి పరిశీలన



జయశంకర్ భూపాలపల్లి జూన్ 26(వుదయం ప్రతినిధి) జిల్లాలోని ఈవీఎం, వివి ప్యాట్ గోదామును జిల్లా ఎన్నికల అధికారి అండ్ కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లు, గోదాం నిర్వహణ, సీసీ కెమెరాల పనితీరు, రౌండ్ ది క్లాక్ మానిటరింగ్ తదితర అంశాలను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గోదాములో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని, అన్ని చర్యలు సక్రమంగా కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈవీఎంల భద్రత విషయంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పటిష్ట పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారుఅనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు ఈ తనిఖీలో ఎన్నికల విభాగం డిటి అబ్బాస్, ఐటి పర్సన్ నవీన్,రాజకీయ పార్టీల ప్రతినిధులు బీజేపీ నుండి మునీందర్, సీపీఎం నుండి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



వెల్దండ జూన్ 26 (వు దయం ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో ఇల్లు లేని వారికి మంజూరైన శ్రీశైలం కు చెందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ,మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకట గౌడ్ లు భూమి పూజ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కల సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో నెరవేరిందని త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు నియోజకవర్గానికి అధిక మొత్తంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మంజూరు చేయించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గిరి, నాయకులు జక్కుల చిన్న జంగయ్య యాదవ్, క్యా సారపు వెంకటయ్య, భయ్యా మల్లేష్, వై శ్రీనివాస్ రెడ్డి , పూరి శివ .మైనార్టీ నాయకులు హమీద్, రషీద్, అలీ, సమీర్ బాబా, తిరుపతి రెడ్డి, కి ష్టాలు, లింగం ముదిరాజ్, తో పాటు పలువురు పాల్గొన్నారు

# జాతీయ మానవ హక్కుల మండలి ఆధ్వర్యంలో వృద్ధ మహిళలకు చీరల పంపిణీ

ఎన్ హెచ్ ఆర్ సి నల్లగొండ డివిజన్ కన్వీనర్ వీపూరి పరాంకుశం



శాలిగౌరారం, జూన్ 26, (వుదయం ప్రతినిధి): జాతీయ మానవ హక్కుల మండలి సూచనల మేరకు నల్లగొండ డివిజన్ ఎన్ హెచ్ ఆర్ సి కన్వీనర్ వీపూరి పరాంకుశం గురువారం రోజు గుంజర్లపూడి చింటూ సహకారంతో ఖమ్మం జిల్లా, తల్లాడ మండలం, మంగాపురం గ్రామంలోని వృద్ధ మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీపూరి పరాంకుశం మాట్లాడుతూ... జాతీయ మానవ హక్కుల మండలి జాతీయ చైర్మన్ పి సంపత్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బుర్ర రమేష్, తెలంగాణ మహిళా విభాగం చైర్మన్ కమలాబాయి సూచనల మేరకు వృద్ధ మహిళలకు చీరలతోపాటు పండ్లు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగిందని, మా సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి అనేక కార్యక్రమాలు నిరంతరం చేస్తూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, ఆంటోనీ, సిరిపంగి రఘు, అంగన్వాడీ టీచర్, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శి కి ఘన సన్మానం



రామకృష్ణాపూర్/జూన్ 26 (వుదయం ప్రతినిధి) సిపిఐ జిల్లా కార్యదర్శిగా రామడుగు లక్ష్మణ్ ఎన్నికైన సందర్భంగా చిన్ననాటి మిత్రులు1993,94 జెడ్ పి హెచ్ ఎస్ టెన్త్ క్లాస్ బ్యాచ్ సంబంధించిన వారు ఘనంగా సన్మానించడం జరిగినది. రాబోయే రోజులలో మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరారు.

# సమిష్టి కృషితోనే డ్రగ్స్ రహిత జిల్లా నిర్మాణం

### -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్ జూన్26(వుదయం ప్రతినిధి) సమిష్టి కృషితో నారాయణపేట ను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుద్దామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత, విద్యార్థులు కలిసికట్టుగా ముందడుగు వేయాలన్నారు. గురువారం ప్రపంచ మత్తు పదార్థాల నిరోధక దినోత్సవం సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. యాంటీ డ్రగ్స్ డే ను పురస్కరించుకొని వారం రోజులుగా జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. అందులో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నామని, గతేడాది కూడా ఈ ర్యాలీలో తాను పాల్గొన్నానని, ఇప్పుడు కూడా పాల్గొనడం, ఈ ర్యాలీకి పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరావడం సంతోషంగా ఉందని ఆమె తెలిపారు. ఒకప్పుడు పెద్ద నగరాల్లో మాత్రమే లభించే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు మహమ్మారిలు మారుమూల ప్రాంతాలకు విస్తరించే ప్రమాదం పొంచి ఉందని చెప్పారు. ఈ విషయంలో మన నారాయణపేట జిల్లా ప్రస్తుతానికి సేఫ్ గానే ఉన్నా ఇక్కడి విద్యార్థులు హైదరాబాద్, బెంగళూరు, ముంబాయి లాంటి నగరాలకు చదువుల కోసం వెళ్తుంటారని, ఆయా నగరాల ప్రభావం ఈ ప్రాంతంపై పడే అవకాశం ఉందని, అందుకే గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు పౌరులు, యువత, విద్యార్థులు కృషి చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం రవాణాను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణను చేపట్టిందన్నారు. జిల్లాలో ఎవరైనా మత్తు పదార్థాలను వినియోగించినట్లు గుర్తిస్తే రాష్ట్ర పోలీస్ యాంటీ నార్కోటిక్ బ్యూరో టోల్ ఫ్రీ 1908 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో మత్తు పదార్థాల నిరోధక విభాగాన్ని ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఉంచారని తెలిపారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా పోలీసు శాఖ చేస్తున్న కృషిని అభినందించారు. తర్వాత యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవలే నిర్వహించిన వ్యాసరచన చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథులు, జిల్లా అధికారులు బహుమతులను అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ఐ యాం ఎన్ యాంటీ డ్రగ్స్ సోల్జర్ అంటూ సెల్ఫీ పాయింట్ వద్ద ఫోటోలు దిగారు. డ్రగ్స్ నిర్మూలన కోసం సంతకాలు చేపట్టారు. డ్రగ్స్ నిర్మూలన అందరి బాధ్యత అని సామూహిక ప్రతిజ్ఞ చేశారు. చివరగా మత్తు పదార్థాల నిరోధక దినోత్సవ అవగాహన ర్యాలీని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం అక్కడ పాఠశాలల విద్యార్థులతో కలిసి మానవ హారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, జిల్లా అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, డీఈవో గోవిందరాజులు, ఆర్డీవో మేఘా గాంధీ, డిపిఆర్ఓ ఎం.ఏ. రషీద్, జిల్లా అధికారులు, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, సిబ్బంది, పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సెక్టార్ కు నిర్దేశించిన లక్ష్యం మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జూన్ 26(వుదయం ప్రతినిధి) ప్రతి సెక్టార్ కు నిర్దేశించిన లక్ష్యం మేరకు బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జిల్లా స్థాయి కన్సల్టేటివ్ కమిటీ (డీసీసీ) మరియు జిల్లా స్థాయి రివ్యూ కమిటీ(డి ఎల్ ఆర్ సి) సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని బ్యాంకులు రుణాలు లావాదేవీలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు మరియు వార్షిక క్రెడిట్ ప్లాన్ 2024-25 ప్రకారం మార్చి 31 నాటికి బ్యాంకుల ప్రగతిని సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరం మొత్తం రుణాలు లక్ష్యాన్ని రూ.2565.06 కోట్లుగా నిర్ణయించగా, రూ.1923.32 కోట్లు సాధించడం ద్వారా 74.98 శాతం పురోగతి సాధించారని వివరించారు వ్యవసాయ రంగంలో రూ.2055.42 కోట్ల లక్ష్యంతో పోలిస్తే రూ.1219.48 కోట్లు మంజూరు చేసి 59.33 శాతం పురోగతి సాధించారని తెలిపారు. షార్ట్ టర్మ్ క్రాప్ రుణాలు 1344.57 కోట్లు కాగా 660.10 కోట్లు లక్ష్యం సాధించారని తెలిపారు.ఎం ఎస్ ఎం ఈ రంగంలో 96.73 కోట్లు రుణాలు మంజూరు లక్ష్యం కాగా 60.77 కోట్లు రుణాలు ఇచ్చారని, విద్యా రుణాలు 18.01 కోట్లు లక్ష్యం కాగా 7.23 కోట్లు రుణాలు ఇచ్చారని అన్నారు.గృహ నిర్మాణ రుణాలు 52.76 కోట్లు లక్ష్యం కాగా 3.14 కోట్లు మాత్రమే ఇచ్చారని రుణాలు మంజూరు పురోగతితో వెనుకబాటులో ఉన్నదని లక్ష్యం మేర రుణాలు మంజూరు చేయాలని సూచించారు ఇతర ప్రాధాన్యతా రంగాలకు 12.37 కోట్లు రుణాలు 38.48 కోట్లు రుణాలు మంజూరు చేసారని, అలాగే ప్రాధాన్యత రంగాలకు కూడా నిర్దేశించిన లక్ష్యం మేర రుణాలు మంజూరు చేయాలని స్పష్టం చేశారు. నాన్ ప్రైయారిటీ రంగంలో రూ.330.77 కోట్ల లక్ష్యంతో పోలిస్తే రూ.594.22 కోట్లు మంజూరు చేయడం ద్వారా 179.65 శాతం పురోగతి సాధించారని అన్నారు.బ్యాంకర్లు వ్యవసాయ, విద్యా, గృహ రుణాలు. మంజూరు చేయాలని, గ్రామీణాభివృద్ధికి మరింత కృషి చేయాలని, ముఖ్యంగా హౌసింగ్ లోన్లు, విద్యా లోన్లలో పురోగతి పెంచాలని సూచించారు. రైతులకు, చిన్న, మధ్య తరహా వ్యాపారాల వారికి అవసరమైన క్రెడిట్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని బ్యాంకర్లను ఆదేశించారు. కొత్తపల్లి గోరి, చల్లగరిగే తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలపై రైతులు నుండి ఫిర్యాదులు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఇలానే ఉంటే స్టేట్ కమిటీకి పిర్యాదు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి బ్యాంక్ లింకేజీ రుణాలు ఇవ్వాలని సూచించారు. అందరం ఒక టీములాగా పని చేసి ప్రజలకు అవసరమైన రుణాలను సకాలంలో అందించి ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.అనంతరం 2025-26 జిల్లా వార్షిక రుణ ప్రణాళిక 2920.33 కోట్లను ఆమోదించి, వార్షిక రుణ ప్రణాళిక పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ఎల్‌డీఎం తిరుపతి, ఆర్బీఐ ఎల్డిఓ సాయి తేజారెడ్డి, నాబార్డు డిడిఎం చంద్ర శేఖర్, ఎస్బిఐ ఆర్ఎం సుబ్బారావు, టిజిబి ఆర్ ఎం ప్రభుదాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు నివారణలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనది

### -జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు



జయశంకర్ భూపాలపల్లి జూన్ 26(వుదయం ప్రతినిధి) మత్తు పదార్థాలు నివారణలో తల్లిదండ్రుల పాత్ర ముఖ్యమైనదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు అన్నారు.గురువారం అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో ని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణం నుండి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు నిర్వహించిన అంతర్జాతీయ మత్తు పదార్థాల నివారణ ర్యాలీ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే,తదితరులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్న డ్రగ్స్ భూతాన్ని సమాజం నుండి తరిమేయాలని పిలుపునిచ్చారు.తల్లి దండ్రులు పిల్లల అలవాట్లను నిశితంగా గమనించాలని, డ్రగ్స్ కు అలవాటుపడ్డ వారిలో వచ్చే మార్పులను గుర్తించడం సులువైన పని అని అన్నారు. ఇంటి నుండే మార్పు మొదలవ్వాలని తెలిపారు. డ్రగ్స్ భూతాన్ని తరిమేయడంలో సహాయం కావాల్సిన వారు జిల్లా న్యాయసేవాధికార సంస్థను కానీ పోలీసు శాఖను సంప్రదించాలని పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ డ్రగ్స్ ను తరిమేయడంలో ప్రతి ఒక్కరి బాగస్వామ్యం అవసరమని అన్నారు. మత్తుపదార్థాల నిర్మూలన కోసం కఠిన నిర్ణయాలు అమలు చేస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడీషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జి.అఖిల, అడీషనల్ కలెక్టర్ లు పి. అశోక్ కుమార్, విజయలక్ష్మి , అడీషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, సింగరేణి జి.ఎం.రాజేశ్వర్ రెడ్డి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి , ఎక్సయిజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ , విద్యా శాఖ అధికారి రాజేందర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, న్యాయవాదులు, డి.ఎస్.పి లు సంపత్ రావు, సూర్యనారాయణ, విద్యార్థులు, పోలీసు అధికారులు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది మరియు వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభం.

### -డ్రైనేజీ నిర్మాణానికి చత్రపతి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ
### -ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల జూన్ 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం గొల్లపల్లె గ్రామంలో 20 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించి అనంతరం మొక్కను నాటిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ గ్రామంలో మండల పరిషత్ నిధులు 2 లక్షలతో నిర్మించే డ్రైనేజీ నిర్మాణానికి ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని 70 లక్షల రైతు కుటుంబాలకు 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ చేయడం జరిగిందన్నారు 25 వేల కోట్ల తో ఏక కాలంలో రుణ మాఫీ చేసిన ఘనత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వనిదేనని గ్రామంలో 21 లక్షలతో సీసీ రోడ్లు డ్రైనేజీల నిర్మాణానికి భూమి పూజ చేపట్టడం జరిగిందన్నారు ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు సన్న బియ్యం ఆంగ్ల మాధ్యమంతో బోధన ఏకరూప దుస్తుల పంపిణీ చేపట్టడం జరిగిందని రాష్ట్రంలో విద్య వైద్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు వెల్దుర్తి బావాజీ పల్లె రోడ్డు కూడా మంజూరు అయినది త్వరలోనే పనులు ప్రారంభం నున్నాయన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రకాష్ మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి సదాశివ రావు బాల ముకుందం మాజీ ఎంపిటిసి శంకర్ ఎంపీడీవో రమాదేవి తహసిల్దార్ శ్రీనివాస్ ఎంఈఓ గాయత్రి ఏఈ రాజమల్లయ్య మాజీ సర్పంచ్ లు ఎంపిటిసి లు, నాయకులు గ్రామస్తులు మహిళలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్య నేతల చిత్రపటాలకు పాలాభిషేకం.



కోరుట్ల జూన్ 26 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు రాష్ట్ర వ్యాప్తంగా రైతులందరికీ పూర్తిస్థాయిలో రైతు భరోసా అందజేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి రైతులందరికీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ గురువారం మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసే టపాసులు కాల్చి స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకోండి సంతోషం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు భరోసా సంబరాలు చేసుకున్నారు ఏ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ దేశంలో రైతుల కోసం నిజంగా ఆలోచించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒక్కటే వ్యవసాయం అంటే కాంగ్రెస్ అంటేనే వ్యవసాయం మీది చరిత్రపుటలో చిరస్థాయిగా నిలిచిపోతాయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ తొమ్మిది రోజుల్లోనే 9000 కోట్ల రైతు ఖాతాలోకి రైతు భరోసా రూపంలో జమ చేయడం భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12,000 చొప్పున నేరుగా ఖాతాల్లో జమ చేయడం ఇది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమే చేయగలిగింది రైతు పండుగలకు కారణమైన ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పలువురు కాంగ్రెస్ నేతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్ తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దీన్ పాషా టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్తు నారాయణ మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నల్లూరి సాగర్ మాజీ ఎంపిటిసి కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంటాల వికాస్ మాజీ సర్పంచ్ బుదత సుదర్శన్ మాజీ ఎంపీటీసీ సింగారపు అశోక్ కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్ ఇప్పపెల్లి గణేష్ మొగిలి రాజేందర్ తోగిటి నాగరాజు ఎట్టెం మల్లేశం పిట్టల వెంకటేష్ శ్రీనివాస్ రెండ్ల వెంకటేష్ కనుక దినేష్ కిసాన్ సెల్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ వివిధ హోదా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ బారిన పడకుండా యువత జీవితాలను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత

### -జిల్లా కలెక్టర్. కె హైమావతి



హుస్నాబాద్ జూన్ 26 (వుదయం ప్రతినిధి) డ్రగ్స్ బారిన పడి నేటి యువత జీవితాలను నాశనం చేసుకోకుండా వారి బ్రతుకులు మార్చేందుకు పెద్ద ఎత్తున అవేర్నెస్ తీసుకురావడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.గురువారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల, అక్రమ రవాణా నిర్మూలన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీ లో జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక నిరోధక దినోత్సవాన్ని 1987 లో ప్రారంభించుకొని, ప్రతి సంవత్సరం జూన్ 26న జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు, దేశానికి పట్టుకొమ్మలు యువత కాబట్టి డ్రగ్స్ బారిన పడకుండా వారిలో అవేర్నెస్ పెంచాలని ఈ కార్యక్రమాలను నిర్వహించారు. ఎక్కడైనా డ్రగ్స్ రవాణా జరిగితే అలాంటి సమాచారాన్ని పోలీస్ అధికారులకు తెలియజేయాలనీ బాధ్యత అందరికీ ఉండాలి, యువత మాదక ద్రవ్యాలకు బానిసలవకుండా వారి జీవితాన్ని ఉన్నత మార్గంలో పయనించేలా చేసుకోవడంతో పాటు వారి స్నేహితులు, శ్రేయోభిలాషులు కూడా సన్మార్గంలో పయనించేలా చేయాలని పిలుపునిచ్చారు, జిల్లాలో మాదకద్రవ్యాలకు లోనై ఇబ్బందులు పడకుండా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో డ్రగ్ అడిక్షన్ సెంటర్ ద్వారా కౌన్సిలింగ్, వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ కే లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, పోలీస్, రెవెన్యూ, పలు పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం.



కోరుట్ల జూన్ 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ కల్లూరు రోడ్డులో గల పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మాదకద్రవ్యాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమం చేపట్టారు మాదకద్రవ్యాల వినియోగం వలన కలుగు అనర్థాలను చర్చించి విద్యార్థులకు అవగాహన కల్పించారు ఇందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులు యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేశారు పాఠశాల గోడలపై వాల్ పెయింటింగ్ పిల్లలు వేసి పలువురు వచ్చే అభినందనలు పొందారు తర్వాత విద్యార్థిని విద్యార్థులు పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు ఇట్టి కార్యక్రమం పాఠశాల ప్రహరీ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు ప్రహరి కమిటీ బాధ్యులు బచ్చువాలా గంగామోహన్ డి సుమలత నూర్జహాన్ లు పాల్గొనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ కృష్ణమోహన్ తెలిపారు

# మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

## -జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

### అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులు, విద్యార్థులు

హనుమకొండ, జూన్ 26(వుదయం జిల్లా ప్రతినిధి) : మాదక ద్రవ్యాల దుర్వినియోగం వలన సమాజానికి కలిగే అనర్థాలను గురించి ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పిలుపునిచ్చారు.



గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, పోలీస్, తదితర ప్రభుత్వ శాఖల తో పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన పై వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు, ఎన్సిసి కేడేట్లతో నక్కలగుట్ట నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీని హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ అదాలత్ సర్కిల్ మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్దకు చేరగా ర్యాలీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం మాదకద్రవ్యాల దుర్వినియోగం ఇంతగా లేదన్నారు. సమాజానికి మహమ్మారిలా మారిన మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా పాఠశాలల నుండే అవగాహన కార్యక్రమాలు ప్రారంభించాలని వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలు చెబుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాల భారీన పడినట్లయితే మళ్లీ వెనక్కు రాలేరని పేర్కొన్నారు. స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థుల తల్లిదండ్రులు తీసుకునే చర్యలతోనే మత్తు పదార్థాల నియంత్రణకు వీలు కలుగుతుందన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం వలన సమాజాభివృద్ధికి ఉపయోగపడే ఒక డాక్టర్, ఇంజనీర్, క్రికెటర్, అధికారులను కోల్పోతామని, అందుకే యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులతో నిరంతరం వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని, వారి అలవాట్లను గమనించాలన్నారు. ప్రస్తుత సమాజంలో అందరూ బిజీగానే ఉంటున్నారని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ పిల్లలతో ప్రతిరోజు మాట్లాడుతూ వారికి ఉన్న ఇష్టాలను తెలుసుకోవాలని ఏం చేయాలనుకుంటున్నారనే విషయాలను తెలుసుకుని సకారాత్మక ఆలోచనా దృక్పథంతో ముందుకు తీసుకువెళ్లాలన్నారు. పిల్లలతో మాట్లాడటం ద్వారా ఇష్టాలు,లక్ష్యాలు తెలుస్తాయని , ఒకవేళ మంచికి భిన్నమైన ఆలోచనలు ఉన్నట్లయితే వాటిని ఆపే అవకాశం లభిస్తుందన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతోనే సమాజంలో మార్పు కు పునాది వేయగలుగుతామన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణలో దేశంలోనే తెలంగాణ నార్కోటిక్స్ బ్యూరో ఎంతో ముఖ్యమైనది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదకద్రవ్యాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. వారం రోజులపాటు మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా వివిధ కార్యక్రమాలను విజయవంతంగా వివిధ శాఖల సహకారంతో నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఒక్కసారి వాటికి అలవాటు పడితే మహమ్మారిలా మారుతుందన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మత్తు పదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తపడాలన్నారు. యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దన్నారు. మత్తు పదార్థాల జోలికి వెళ్ళమని, వాటికి దూరంగా ఉంటామని విద్యార్థులు, యువత చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర శాఖల అధికారులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

జయశంకర్ భూపాలపల్లి జూన్ 26(వుదయం ప్రతినిధి) ఈ నెల 28,29 న జరిగే సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక,రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి అని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్, పిలుపునిచ్చారు గురువారం సేవాలాల్ సేన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు భూక్య సురేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక రాజకీయ శిక్షణ తరగతుల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ సంతోష్ నాయక్, పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ గిరిజన జాతి కోల్పోతున్న సాంప్రదాయ సంస్కృతిని పరిరక్షిస్తూ రాజ్యాంగం లో గిరిజనులకు కల్పించిన హక్కులు మరియు బహుజన వర్గాల అభివృద్ధికై సమానత్వం సమన్యాయం అనే నినాదంతో రాజ్యాధికార సాధనే లక్ష్యంగా సేవాలాల్ సేన ఉద్యమాలు చేస్తున్నదని అన్నారు. గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన చట్టాలను పోరాడి సాధించిన రిజర్వేషన్లు ప్రభుత్వ పాలకులు యుహాత్మకంగా రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని ఒక్కొక్కటిగా తుంగలో తొక్కుతూ అన్ని



రంగాలలో తూట్లు పొడిచే పనిలో నిమగ్నమయ్యారని స్పష్టమవుతున్నదని అన్నారు. ఇప్పటికైనా బంజారా సమాజం మేల్కొని జీవో నెం 3 విషయంలో ఐక్యంగా పోరాటాలు చేయాలని అన్నారు.జీవో నెం 3 కోల్పోవడం వల్ల ఎంతో మంది గిరిజన విద్యార్థులు చదువుకొని నిరుద్యోగులుగా ఉండిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇలా ఎన్నో సమస్యలు బంజారా జాతి ఎదుర్కొంటుంది కాబట్టి జూన్ 28 29 తేదీలలో డాన్ బాస్కో హాల్ ప్రగతి నగర్ రామంతపూర్ హైదరాబాద్ యందు జరుగు సేవాలాల్ సేన రాష్ట్రస్థాయి సామాజిక, రాజకీయ శిక్షణ తరగతులలో ఎంతోమంది నికార్సైన సేవాలాల్ సేన సైనికులను తయారు చేసి ఈ రాష్ట్రంలో బంజారాలకు జరుగుతున్న అన్యాయాలపై బలంగా ఉద్యమించడానికి సేవాలాల్ సేన సైనికులు శిక్షణ తీసుకుంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన టౌన్ అధ్యక్షుడు నరేష్ నాయక్, రాష్ట్ర నాయకుడు రాజు నాయక్, సేవాలాల్ విద్యార్థి సేన జిల్లా అధ్యక్షుడు నవీన్ నాయక్, సురేష్ నాయక్, మహేష్ నాయక్, ఘనపూర్ నాయకులు రాజు నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ



జయశంకర్ భూపాలపల్లి జూన్ 26(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల ప్రారంభం అయినప్పటి నుండి పొద్దున,సాయంత్రం వేళల్లో విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రత్న తిరుపతి రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు విద్యాభ్యాసనకు అనువైన ప్రదేశం ప్రభుత్వ పాఠశాలనే అని ప్రభుత్వ పాఠశాలలో అభ్యసించే విద్యార్థుల అందరికీ గణితంలో చతుర్విద ప్రక్రియలు మరియు భాషల్లో యల్.యస్.అర్.డబ్ల్యు.వినడం,మాట్లాడడం,చదవడం,వ్రాయడం సామర్థ్యాలు సాధించేలా ఉపాధ్యాయులు విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అన్నారు

ఉదయం సాయంత్రం వేళల్లో సీనియర్ ఉపాధ్యాయుడు పసుల శంకర్ నేత తో కలిసి ప్రత్యేకమైన విద్య అందించడం జరుగుతుందని పేర్కొన్నారు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత విద్యా విధానంలో విద్యను తల్లిదండ్రులు తమ పిల్లలు అభ్యసించే విధంగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు అడ్మిషన్లు ప్రారంభమైనాయని తెలిపారు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం,రాజ్ కుమార్,సునీత, రామచంద్రమూర్తి లు విద్యార్థులకు విద్యాను బోధించడం జరుగుతుందని తెలిపారు

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గిరిజనులు సద్వినియోగపర్చుకోవాలి.





ఖానాపురం జూన్26(వుదయం ప్రతినిధి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

గిరిజనుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గిరిజనులు సద్వినియోగపర్చుకోవాలని ఇన్చార్జి ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్ గిరిజనులకు తెలిపారు. మండలంలోని దబీర్ పేట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రధాన మంత్రి దర్తి ఆభా జాన్ భాగీదరి అభియాన్ గ్రామసభ ఏర్పాటుచేసి గిరిజనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకొని వారికి కేంద్ర రాష్ట్ర పథకాలు ఏ విధంగా అందజేయాలానె విషయాలపై ఎస్ టి తెగలుకు చెందిన అదివాసీ గిరిజనులు తమ నివాస ప్రాంతాలలో అన్ని రకాల దృవీకరణ పత్రాలు ప్రభుత్వ పథకాలు లబ్ధిపొందడానికి ఉద్దేశించి గిరిజన గ్రామాలలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ, ఆధార్ కార్డు,రేషన్ కార్డు,నివాస%శీ%,కుల దృవీకరణ పత్రాలు, పిఎం మాతృవందనయోజన, మిషన్ ఇంద్రధనుష్, ముద్రయోజన, కిసాన్ క్రెడిట్ కార్డు, ఆయుష్మాన్ భారత్, టిబి ముక్త అభియాన్, పిఎం జన్ ధన్ యోజన,పీఎం విశ్వకర్మ యోజన, పిఎం కిసాన్ తదితర అంశాలపై గిరిజనులకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలను సందర్శించి రికార్డులను మధ్యాహ్న భోజనమును మెనూను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరి పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే.

పరకాల జూన్ 26 (వుదయం ప్రతినిధి) పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం యందు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, అలాగే పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుక పంపిణీ చేస్తామని, 450 రూపాయలు టన్ను కంకర అందజేస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వలన ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని అన్నారు.అలాగే



200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూ గ్యాస్ సిలిండర్,ఏక కాలంలో రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు.

# సేంద్రియ ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న రేవూరి.

### రైతును రాజు చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది.

పరకాల జూన్ 26 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన సేంద్రియం మరియు ప్రకృతి వ్యవసాయం పై రైతు అవగాహన సదస్సులో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ....ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు మారాలని అన్నారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి వ్యవసాయం అని, దేశ వ్యవసాయ రంగం ప్రపంచానికే అగ్రస్థానం అని అన్నారు. ప్రపంచ



మార్కెట్లో పోటీపడి రైతులు పంటలు పండించినప్పుడే దేశం ఉన్నత స్థాయికి ఎదుగుతుందని, రైతులు గౌరవంగా జీవిస్తున్నారు. పిఎసిఎస్ లో వ్యాపార దృక్పథం పోయి రైతు శ్రేయస్సుకు పనిచేసినప్పుడే రైతులు అభివృద్ధికి కృషి చేసిన వారు అవుతారన్నారు. సేంద్రీయ పంట వ్యవసాయ విధానాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, మండలానికి 125 మంది రైతులు ఎంపిక చేసి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం దేశం అభివృద్ధి సాధ్యమని అన్నారు. రాష్ట్ర ఆదాయం 34% రైతుల నుండే వస్తుందని, రైతుల ఆదాయం పెరిగితేనే రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెరుగుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగా అభివృద్ధికి కృషిచేస్తుందన్నారు.

# అందరి భాగస్వామ్యం తోనే డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల పూర్తి స్థాయిలో నిర్మూలన...

### జిల్లా కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్ములన అవగాహన ర్యాలీ...

### డ్రగ్స్ గంజాయి నివారణకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు...

జగిత్యాల జూన్ 26 (వుదయం ప్రతినిధి) ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండేంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత జండా ఊపి ప్రారంభించారు ఈ యొక్క ర్యాలీ మున్సిపల్ పార్క్ నుండి మినీ స్టడియం వరకు నిర్వహించారు మత్తు పదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు అనంతరం ప్రతిజ్ఞ చేసి యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత బానిస కావద్దు-



బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దుని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ యువతకు సూచించారు జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టాలపై యువతకు పాఠశాల కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని పోలీస్ కళాబృందం జిల్లాలో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టి పెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు మాదకద్రవ్యాలు అమ్మడం సేవించడం రెండు నేరమేనన్నారు జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని వివిధ శాఖల అధికారులతో కలిసికట్టుగా పని చేసి డ్రగ్స్ గంజాయి రహిత జిల్లాగా మార్చడం జరుగుతుందన్నారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న చాలా వరకు నేరాలు మత్తు పదార్థాలకు బానిస అయిన వారు చేసినవే అని మత్తు పదార్థాలు ఉపయోగించడం ద్వారా యువత తమ యొక్క ఉజ్వల భవిష్యత్తుని కోల్పోతున్నారని యుక్త వయసులో తెలిసి తెలియక వివిధ ప్రభావాల వల్ల చెడు అలవాట్లకు ఆకర్షితులు అయ్యే అవకాశం ఉంటుందని చెడు అలవాట్లను దూరం చేసుకొని మంచి అలవాట్ల ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి రాగలుగుతారన్నారు డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలన్నారు తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలన్నారు ఈ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు

# చత్రపతి సాహు మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి..

## -జక్కి శ్రీకాంత్

వర్ధన్నపేట జూన్ 26 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో చత్రపతి సాహూ మహారాజు 151 జయంతి కార్యక్రమాన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి సాహు మహారాజ్ చిత్రపటానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, జాతీయ యువజన అవార్డు గ్రహీత వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు జక్కి శ్రీకాంత్, పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశంలో అంటారా అనితనాన్ని విముక్తి చేయడం కోసం భారతదేశంలోనే మొదటగా రిజర్వేషన్లు స్థాపించి తన రాజ్యంలో కులాలకు మతాలకు అతీతంగా రిజర్వేషన్ కల్పించిన గొప్ప నాయకుడు రిజర్వేషన్ పితామహుడు సాహు మహారాజని అన్నారు. ఆయన ప్రజాస్వామ్యవాది సంఘసంస్కర్త , ప్రగతిశీల విధానాలను అమలు చేసిన విప్లవకారుడు సాహు మారాలని అన్నారు ఈ కార్యక్రమంలో



దళిత స్టూడెంటు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చిన్నపిల్లి కృష్ణ, జిల్లా కోకన్వీనర్ జంగిల్ భాస్కర్, కుమారస్వామి, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్య నిర్మూలనకు యువత సైనికులుగా పనిచేయాలి!

**- ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి**




హనుమకొండ, జూన్ 26(వుదయం జిల్లా ప్రతినిధి) : పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) వడ్డేపల్లి, హనుమకొండ విద్యార్థినులు జూన్ 26 ,2025 న అంతర్జాతీయ మాదక ద్రవ్య వినియోగ నిరోధక దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్య వ్యసన రహిత సమాజాన్ని సాధించడంలో పింగిళి మహిళా కళాశాల ఎన్ సి సి క్యాడెట్లు సైనికులుగా పనిచేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు తీసిన ర్యాలీ అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మాదకద్రవ్య వినియోగము సమాజంపై కలిగే దుష్ప్రభావాలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన వక్తృత్వ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్స్ మరియు సర్టిఫికెట్ ప్రధానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యాంటీ డ్రగ్స్ కమిటీ కోఆర్డినేటర్ ఎన్సిసి కోఆర్డినేటర్ డా. బండారి సువర్ణ , ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మమత కవిత , రామారత్నమాల, పాల్గొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.జి. సుహాసిని, కే శ్రీనివాస్, పిడి సుజాత, ఎస్. మధు మరియు భోధన ,బోధనేతర సిబ్బంది విజేతలైన విద్యార్థినులను అభినందించారు.

# డ్రగ్స్ దురలవాట్లతో యువత భవిత చిత్తు

**- కల్నల్ జయంత, ఎన్‌సిసి బటాలియన్ కమాండింగ్ అధికారి**



మాదకద్రవ్యాల దుర్నియోగం దినదినం పెరుగుతోందని, మన అలవాట్లే మన ఉన్నతికి నిచ్చెన మెట్లుగా పని చేస్తాయని, డ్రగ్స్ దురలవాట్లు యువత ఉజ్వల జీవితాలను మంటగలుపుతున్నాయని 9 తెలంగాణ ఎన్‌సిసి బటాలియన్ కమాండింగ్ అధికారి కల్నల్ జయంత అన్నారు. ఈ రోజు కార్ఖానగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మాదకద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా కరీంనగర్ లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మనం పాటించే చిన్న చిన్న మంచి అలవాట్లు మన వ్యక్తిత్వానికి ఆకర్షణలుగా ఉపయుక్తం అవుతాయని అన్నారు. లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మనం పాటించే జీవనశైలి ద్వారానే మనకు క్రమశిక్షణ అలవడుతుందని, డ్రగ్స్‌కు దూరంగా ఉండడంతో పాటు మన చుట్టుపక్కల బంధుమిత్రులకు కూడా డ్రగ్స్ వాడకం వల్ల తీవ్రమైన నష్టాలను వివరించాలని విద్యార్థినీవిద్యార్థులకు సూచించారు. మన దినచర్యలో 8 గంటల పాటు నిద్ర, 8 గంటలు పాఠశాలలో గడపడంతో పాటు 3 నుంచి 4 గంటలు చదువుకోవడం, ఒక గంట మైదానంలో ఆడడం అలవాటు చేసుకోవాలని కోరారు. సంస్థ కార్యదర్శి డా: సంకోజు మనోహరాచారి మాట్లాడుతూ చదువుతో పాటు సంస్కారాన్ని, విద్యతో పాటు వినయాన్ని అలవర్చుకోవాలని అన్నారు. పాఠశాల హెచ్‌ఎం ఎన్. సత్యనారాయణ చారి సభాధ్యక్షత వహించగా లీడ్ ఇండియా కార్యవర్గ సభ్యులు ఎం మహేందర్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా పిల్లలకు నిర్వహించిన వ్యాసరచన, స్లోగన్ రైటింగ్, పోస్టర్ పోటీల విజేతలకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అతిథులను పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన...

**- ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల జూన్ 26 (వుదయం ప్రతినిధి): జగిత్యాల పట్టణ 15వ వార్డు ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అమృత్ 2.0 పథకంలో భాగంగా 2 కోట్ల 50 లక్షలతో 15 లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఇందులో భాగంగా ముందుగా ఎన్ సీ సీ గౌరవ వందనం స్వీకరించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్ కే ఎన్ ఆర్ కళాశాల ప్రారంభమై నేటి తో 60 ఏండ్లు పూర్తి కావడం ఆనందదాయకమని విద్య శాఖ అనుమతుల కోసం కృషి చేసి విద్య శాఖ మంత్రి ముఖ్యమంత్రి సంతకంతో నేడు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు ప్రజల కోసం మంజూరైన నిధుల కోసం నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులదేనని అధికారులు కూడా బాధ్యత వహించాల్సి ఉందన్నారు ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయవద్దు కలుషితం కాకుండా చూడాలని జగిత్యాల తిప్పన్న పెట్ రహదారి బ్లాక్ స్పాట్ రోడ్డుకు 16.5 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని ఈ రహదారిలో వాటర్ పైప్ లైన్ షిఫ్టింగ్ పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నానన్నారు వాటర్ ట్యాంక్ నిర్మాణంతో 5వేల కుటుంబాలకు నీటి సదుపాయం కల్పించిన సంతృప్తి కలిగిందని ఒకప్పుడు వెలిగిన డిగ్రీ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలనీ ఉపాధ్యాయులను కోరుతున్నానని పూర్వ విద్యార్థులు కూడా చొరవ తీసుకోవాలని కోరుతున్నానన్నారు మహిళ డిగ్రీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి వచ్చిందని 5 కోట్ల నిధులు మంజూరు కాగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు డిగ్రీ కళాశాలకు స్థలం ఇచ్చిన భూదాతలు కానుగంటి నారాయణ రావు విగ్రహ ఏర్పాటుకు స్థానిక నాయకులు పూర్వ విద్యార్థుల కోరిక మేరకు విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ అశోక్ మాజీ కౌన్సిలర్ తోట మల్లికార్జున్ అడువాల లక్ష్మణ్ ఏఓ శ్రీనివాస్ డిఈ వరుణ్ బద్దం జగన్ అనిల్ ప్రభాకర్ రావు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాధమ్మ బోతిక కాయానికి పూలమాల వేస్తున్న మాజీ ఎంపీపీ



రాయపర్తి జూన్ 26 (వుదయం ప్రతినిధి):మండలం కోలన్ పల్లి గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తోట నర్సింగం, ఫ్యాక్స్ డైరెక్టర్ తోట యోగనందం తల్లి తోట రాధమ్మ అనారోగ్యంతో మృతిచెందగా, పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వారి భౌతిక కాయానికి మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కోలన్ పల్లి ప్యాక్స చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ సీనియర్ నాయకులు బద్దం వేణుగోపాల్ రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు వంగళ నర్సయ్య,మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, కడుదుల నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన కానుకలుగా మొక్కలు

**- తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి**



నారాయణపేట టౌన్ జూన్ 26(వుదయం ప్రతినిధి): తపస్ జిల్లా అధ్యక్షుడు షేర్ కృష్ణారెడ్డి తన కుమారుడు గురుచరణ్ రెడ్డి జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం వలే ఆనవాయితీగా పాఠశాలలకు గురువారం మొక్కలు పంపిణీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కలే జీవానికి ప్రాణాధారమని వాటిని పెంచితేనే మనుగడ స్థిరంగా కొనసాగుతుందని తెలిపారు. తన కుమారుని జన్మదిన సందర్భంగా గత దశాబ్ద కాలంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి, ఉపాధ్యాయులు పద్మజ,మధు, భాను ప్రకాష్ విజయ, లక్ష్మణ్, నిర్మల శశిరేఖ, శ్రీదేవి,మంగళ,ప్రతాప్, నరసింహా, విశ్వనాథరెడ్డి, బాలకృష్ణ, గీత,రజిత,రఘు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపాటి వర్షానికే చెరువులను తలపిస్తున్న గ్రామాలలోని రోడ్లు.

**- వేపచెట్టుతండా, కోమటిపల్లితండా వాసుల ఆవేదన.**



ఖానాపురం జూన్ 26 (వుదయం ప్రతినిధి): చిన్నబాటి వర్షానికే తండాలోని రోడ్లు చెరులను తలపిస్తున్నాయని వేపచెట్టుతండ, కోమటిపల్లి తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వేపచెట్టుతండా గ్రామపంచాయతీ పరిధిలోని వేపచెట్టుతండతోపాటు కోమటిపల్లి తండాలోని ఏమాత్రం వర్షం కురిసిన రోడ్లపై నీళ్లు నిలిచి విద్యార్థులు స్కూలుకు వెళ్లే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని వుదయం విలేకరితో తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. తక్షణమే అధికారులు స్పందించి తండాలలోని వర్షపు నీళ్లు రోడ్లపై నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని తండావాసులు అధికారులను కోరుతున్నరు.

# ప్రభుత్వ సలహాదారుడిని కలిసిన పేట ఎమ్మెల్యే



నారాయణపేట టౌన్ జూన్26(వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణిక రెడ్డి కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలపై చర్చించారు .నారాయణపేట టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి పలు రోడ్లు బ్రిడ్జ్ ల మంజూరు గురించి,పెండింగ్ లో ఉన్న నూతన జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ భవనం గురించి చర్చించి త్వరగా మంజూరు చేయాలని కోరినట్లు సమాచారం.

# గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాకేష్ రెడ్డి....



అన్నపురెడ్డిపల్లి, జూన్ 27 :( వుదయం ప్రతినిధి ): మండల కేంద్రంలోని స్థానిక గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలను గురువారం మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదు కోట్లతో మంజూరు చేసిన గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో అభివృద్ధి పనులకు ప్రారంభించడం జరిగిందని, కానీ భవన నిర్మాణ పనులు, ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభ దశలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేయడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ 18 నెలలు గడిచిన పాఠశాల అభివృద్ధి పనులు మొదలు కాకపోవడం విడ్డూరంగా ఉందని, విద్యార్థులు పరారీ గోడ లేక రాత్రిపూట చాలా ఇబ్బందులు పడుతున్నారని, భవన నిర్మాణాలు మొదటి దశలోనే పనులు నిలిపివేయడం వల్ల అందులో పిచ్చి మొక్కలు మొలచి విష సర్పాలు వచ్చే అవకాశం ఉందని, విద్యార్థులు భయాందోళనతో ఉన్నారని, విద్యార్థులు గురించి ఆలోచించి అయినా వెంటనే భవన నిర్మాణాలు, చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని కాంగ్రెస్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తాం అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉన్న గురుకుల పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లు, ఫీజు రియంబర్మెంట్ లు వెంటనే విడుదల చేయాలని, గిరిజన, ఆదివాసి విద్యార్థులకు విద్యను చేరువ చేయాలన్నా మహా సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చిన గురుకులాలను సైతం పూర్తిగా మూసివేసే ప్రయత్నం చేస్తున్నారని, ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు, నాయకులు గోపీనాథ్, కొత్తూరు వెంకటేశ్వర్లు, రాంబాబు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# అందరి భాగస్వామ్యంతోనే డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు పూర్తి స్థాయిలో నిర్మూలన...

**- జిల్లా కేంద్రంలో మాదకద్రవ్యాల నిర్ములన అవగాహన ర్యాలీ**


**- డ్రగ్స్ గంజాయి నివారణకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట చర్యలు**



జగిత్యాల జూన్ 26 (వుదయం ప్రతినిధి): ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సంవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ర్యాలీని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరెండేంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత లు జండా ఊపి ప్రారంభించారు ఈ యొక్క ర్యాలీ మున్సిపల్ పార్క్ నుండి మినీ స్టేడియం వరకు నిర్వహించారు మత్తుపదార్థాలకు బానిసలై తమ బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోకూడదని విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు అనంతరం ప్రతిజ్ఞ చేసి యాంటి డ్రగ్స్ సోల్జర్ గా సైన్ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న చాలా వరకు నేరాలు మత్తు పదార్థాలకు బానిస అయిన వారు చేసినవే అని మత్తు పదార్థాలు ఉపయోగించడం ద్వారా యువత తమ యొక్క ఉజ్వల భవిష్యత్తుని కోల్పోతున్నారని యుక్త వయసులో తెలిసి తెలియక వివిధ ప్రభావాల వల్ల చెడు అలవాట్లకు ఆకర్షితులు అయ్యే అవకాశం ఉంటుందని చెడు అలవాట్లను దూరం చేసుకొని మంచి అలవాట్ల ద్వారా మాత్రమే ఉన్నత స్థాయికి రాగలుగుతారన్నారు డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు అనంతరం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే లక్ష్యంలో యువత భాగస్వామ్యం కావాలన్నారు తల్లిదండ్రులు నమ్మకంతో ఇచ్చిన స్వేచ్ఛను విద్యార్థులు దుర్వినియోగం చేసుకోకుండా ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేయాలన్నారు ఈ విషయంలో ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందన్నారు అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని డ్రగ్స్ కు యువత బానిస కావద్దు- బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ యువతకు సూచించారు జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే పరిణామాల పై అవగాహన చేయడంతో పాటు వినియోగించడం వల్ల కలిగే నష్టాలపై యువతకు పాఠశాల కళాశాల విద్యార్థులకు దిశా నిర్దేశం చేసే కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని పోలీస్ కళాబృందం జిల్లాలో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టిపెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు మాదకద్రవ్యాలు అమ్మడం సేవించడం రెండు నేరమన్నారు జిల్లాలో డ్రగ్స్ రహిత వాతావరణ నెలకొల్పేందుకు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందిని వివిధ శాఖల అధికారులతో కలిసికట్టుగా పని చేసి డ్రగ్స్ గంజాయి రహిత జిల్లాలుగా మార్చడం జరుగుతుందన్నారు.

# మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా

**- కలెక్టర్ కె హైమావతి**



హుస్నాబాదజూన్ 26(వుదయం ప్రతినిధి): నేడు హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పర్యటనకు నేపథ్యంలో నిర్వహించబోయే పలు అభివృద్ధి కార్యక్రమాల సంబంధించి ముందస్తు ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి, జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...నేడు హుస్నాబాద్ నియోజకవర్గం కేంద్రంలో రాష్ట్ర పలువురు మంత్రివర్యులు పర్యటనకు సంబంధించి నూతనంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఇదే ప్రాంగణం లో 250 పడకల ప్రభుత్వ వైద్యశాల కు శంకుస్థాపన చేస్తారు. కొత్తపల్లి – హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరుసల రహదారి ని 4 వరుసల రహదారి గా అభివృద్ధి పరుచుటకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం జరిగే పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారనీ ఈ పర్యటనలకు సంబంధించి అధికారులు సిద్ధం చెయ్యాలని గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ రామ్మూర్తి, డిఎం అండ్ హెచ్వో పల్వాన్ కుమార్, డి సి హెచ్ ఎస్ అన్నపూర్ణ, హాస్పిటల్స్ సూపర్డెంట్, ఆర్ అండ్ బి డిఈ, మున్సిపల్ కమిషనర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు




# బిజినెస్



## అన్ని విషయాల్లోనూ ఈవీలే టాప్.. బ్యాటరీ విషయంలో తగ్గేదేలే..!

ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఈవీ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరిగింది. అయితే ఐసీఈ ఇంజిన్‌లతో నడిచే సంప్రదాయ వాహనాల జీవిత కాలంతో పోలిస్తే ఈవీల జీవిత కాలం చాలా తక్కువని అందరూ అనుకుంటారు. కానీ ఈవీ వాహనాలే జీవిత కాలం విషయంలో రారాజుగా నిలుస్తాయని ఇటీవల ఓ నివేదిక వెల్లడైంది. వాహన మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలు కొత్తవిగా ఉన్నాయి. అయితే ఈ వాహనాల సగటు జీవితకాలం గురించి కొనుగోలుదారులు ఆలోచనలు చేస్తున్నారు. అయితే ఐసీఈ ఇంజిన్‌తో నడిచే కారుకు సంబంధించిన సగటు జీవితకాలాన్ని సులభంగా నిర్ధారించగలిగినప్పటికీ చాలా మందికి ఈవీల జీవితకాలాన్ని అంచనా వేయడం కష్టంగా ఉంటుంది. అయితే ఒక అధ్యయనం ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాలు వాస్తవానికి శిలాజ ఇంధనంతో నడిచే వాహనానికి సంబంధించిన జీవితకాలాన్ని అధిగమిస్తాయని పేర్కొంది. యూకేకు చెందిన వాహన టెలిమాటిక్స్ అందించే జియోటాబ్ అనే కంపెనీ చాలా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు కనీస వార్షిక క్షీణతతో 20 సంవత్సరాలు పని చేస్తాయని పేర్కొంది. ఈవీ బ్యాటరీ మొత్తం జీవితకాలం అనేక దేశాలలో సగటు కారు వయస్సు కంటే ఐదు నుంచి ఆరు సంవత్సరాలు ఎక్కువగా ఉంటుందని పేర్కొంది. భారతదేశంలో వాహన జీవిత కాలం 15 సంవత్సరాలుగా ఉంటుంది. అయితే ఈవీ వాహనాల జీవిత కాలంలో దాని కంటే ఎక్కువ ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ అధ్యయనం ప్రకారం ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ క్షీణత దాదాపుగా సమస్య కాదని తేలింది. ఆధునిక ఎలక్ట్రిక్ వాహనం బ్యాటరీ సగటున ప్రతి సంవత్సరం 1.8 శాతం క్షీణిస్తుందని, దీని ఫలితంగా చాలా ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు 20 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేస్తాయని కూడా పేర్కొంది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీలు రెండు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఉండవని నమ్మే మెజారిటీ ప్రజల భావనకు వ్యతిరేకంగా ఈ పరిశోధన ఉంది. ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీ క్షీణత అనేది ఒక సరళ ప్రక్రియ కాదు. ఇది బహుళ అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఉష్ణోగ్రత, స్థానం, డ్రైవింగ్ విధానం, ఛార్జింగ్ టెక్నాలజీ, ఛార్జింగ్ ఫ్రీక్వెన్సీ బ్యాటరీ జీవితకాలంపై ప్రభావం చూపుతాయి. బ్యాటరీ ప్యాక్‌కు అతి పెద్ద దెబ్బ దాని జీవితకాలానికి సంబంధించిన మొదటి కొన్ని సంవత్సరాల్లో వస్తుంది. ఆ తర్వాత అది తగ్గుతుంది. జీవితకాలానికి సంబంధించిన చివరి దశల్లో మరొక పెద్ద ప్రభావం చూపుతుంది.

## భారీగా పతనమవుతున్న బంగారం ధరలు..




పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం ధరలో వేగంగా హెచ్చుతగ్గులు ఉంటాయి . వాణిజ్య యుద్ధ కారణాల వల్ల బంగారం ధర హెచ్చుతగ్గులకు లోనవుతుందని నిపుణులు అంటున్నారు. అయితే దేశీయ బులియన్ మార్కెట్లో ధరలు నిరంతరం తగ్గుతున్నాయి. పరుగులు పెడుతున్న బంగారం, వెండి ధరలకు బ్రేకులు పడ్డాయి. లక్ష రూపాయలకుపైగా ఎగబాకిన పసిడి.. ఒక్కసారిగా దిగి వస్తున్నాయి. ధరలు రికార్డు స్థాయిల నుండి తగ్గుముఖం పట్టాయి. ఇది బంగారం కొనుగోలుదారులకు ఉపశమనం కలిగించే అంశమనే చెప్పాలి. జూన్ 26న దేశంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 98,950 వద్దకు చేరుకుంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 90,700గా, 18 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 74,210గా మారింది. నేడు వెండి ధర కిలోకు రూ. 1,07,900గా ఉంది. తులం బంగారంపై 300 రూపాయలకుపైగా తగ్గింది. గత రెండు, మూడు రోజుల కిందట ధరలను పరిశీలిస్తే వెయ్యి రూపాయలకుపైనే తగ్గిందని చెప్పాలి. బుధవారం మిశ్రమ సంకేతాల మధ్య బంగారం స్వల్పంగా తగ్గుదలతో దిగువ శ్రేణిలోనే ఉందని HDFC సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు (కమోడిటీస్) సౌమిల్ గాంధీ అన్నారు. ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య వార్ విరమణ ప్రకటన తర్వాత భౌగోళిక-రాజకీయ ఆందోళనలు తగ్గాయని, దీనివల్ల సురక్షితమైన పెట్టుబడి డిమాండ్ తగ్గిందని, అలాగే బంగారం ధరలు రెండు వారాల కనిష్ట స్థాయికి పడిపోయాయని ఆయన అన్నారు. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం ధరలో వేగంగా హెచ్చుతగ్గులు ఉంటాయి . వాణిజ్య యుద్ధ కారణాల వల్ల బంగారం ధర హెచ్చుతగ్గులకు లోనవుతుందని నిపుణులు అంటున్నారు. అయితే దేశీయ బులియన్ మార్కెట్లో ధరలు నిరంతరం తగ్గుతున్నాయి. ఇది కొనుగోలుదారులకు ఉపశమనం కలిగించే విషయం. అయితే ఫ్యూచర్స్ మార్కెట్లో ధరలు పెరుగుతున్నాయి. అదే సమయంలో విదేశీ మార్కెట్లలో కూడా సందడి ఉంది. భవిష్యత్తులో కూడా బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు ఉంటాయని నిపుణులు అంటున్నారు. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,700 వద్ద కొనసాగుతోంది. అలాగే ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.99,100 వద్ద ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,850 వద్ద ఉంది. ఇక ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.98,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,700 వద్ద ఉంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.98,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.90,700 వద్ద ఉంది.

## డీఏను నాలుగు శాతం పెంచే యోచనలో ప్రభుత్వం!



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త చెప్పింది. ప్రస్తుతం ఉన్న డియర్‌నెస్ అలవెన్స్‌ను 4 శాతం వరకూ పెంచే యోచనలో కేంద్రం ఉంది. గత సారి కంటే ఈసారి పెంపు మరింతగా ఉండనుందని విశ్వసనీయ సమాచారం చెబుతోంది. అయితే, ఈ విషయంపై కేంద్రం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. వచ్చే నెలలో నిర్ణయం తీసుకొని సెప్టెంబర్ మొదటి వారంలో అధికారికంగా ప్రకటన చేసే అవకాశం ఉందని సమాచారం. ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ డేటా ప్రకారం.. 2025 జనవరి నుంచి ఏప్రిల్ వరకు DA 57.47 శాతానికి కి చేరింది. దీంతో, 2025 రెండో అర్ధభాగంలో డీఏ 3 శాతానికి పైగా పెరగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. 7వ వేతన సంఘం ప్రకారం, ఈ పెంపు 3 శాతం పెరగవచ్చు . అయితే, ఈ ప్రకటనకు ఇంకా రెండు నెలలు మిగిలి ఉన్నందున, ఈ నెల గణాంకాలను కూడా ఇందులో చేర్చవచ్చని అధికారులు భావిస్తున్నారు. తాజాగా సవరించిన డీఏ పెంపును అమలు చేయడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం అవసరం ఉంటుంది. సాధారణంగా జూలై చివరి వారం నాటికి ఆర్థిక శాఖ గణాంకాలను సమీక్షించి, కేబినెట్‌కు నివేదికను పంపుతుంది. తర్వాత మంత్రివర్గం దానికి ఆమోదం తెలిపి అధికారికంగా ప్రకటిస్తుంది. ఈ ప్రకటన తర్వాత నెలల వారిగా బకాయిలు కూడా చెల్లించబడతాయి. అయితే ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు డీఏలను పెంచుతుంది. మొదటిగా జనవరిలో డీఏ పెంపు ప్రకటన చేసి.. ఈ ప్రకటనకు సంబంధించిన డీఏలను మార్చి–ఏప్రిల్‌లో చెల్లిస్తుంది. రెండోసారి జూలైలో డీఏలను ప్రకటించి, రెండు–మూడు నెలలు తర్వాత వాటిని చెల్లిస్తుంది. అయితే రెండో సారి ప్రకటన తర్వాత బకాయిల మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది. అయితే ఒక్కసారి డీఏ మొత్తం 50 శాతాన్ని దాటితే, దానిని ప్రభుత్వం ప్రాథమిక జీతంలో విలీనం చేస్తుంది. అయితే, ప్రస్తుత డీఏ 57.47% ఉన్నప్పటికీ, ఇది విలీనం కాలేదు. ఇది సాధారణంగా కొత్త వేతన సంఘం వచ్చినపుడు, డీఏను సున్నాగా మార్చి కొత్త ప్రాథమిక జీతంగా విలీనం చేస్తారు. మొత్తంగా, కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లు డీఏ పెంపుపై ఆశలు పెట్టుకోవచ్చు. అధికారిక ప్రకటన కోసం జూలై చివరి వారం లేదా సెప్టెంబర్ మొదటివారాన్ని వేచి చూడాల్సిందే.

## మూడేండ్లలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ



వచ్చే మూడేండ్లలో భారత ఆర్థిక వ్యవస్థ మరింత దూసుకుపోనుందని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూశ్ గోయల్ అన్నారు. 2027 నాటికి భారత్ 5 ట్రిలియన్ డాలర్ల (రూ.430 లక్షల కోట్లు) జీడీపీ సాధించొచ్చని తెలిపారు. ఇందుకోసం ప్రభుత్వం, వ్యాపార సంఘాలు, పరిశ్రమలు సహా 140 కోట్ల మంది భారతీయులు ముందుకు వెళ్తున్నారన్నారు. మర్చంట్స్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎంసీసీఐ) ఏర్పాటు చేసిన ఓ వర్చ్యువల్ సెషన్‌లో మంత్రి పియూశ్ గోయల్ మాట్లాడుతూ.. బలమైన స్థూల ఆర్థిక పునాదితో దేశంలోని బ్యాంకింగ్ వ్యవస్థ దృఢంగా ఉందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణం అత్యల్పంగా మూడు శాతానికి తగ్గిందన్నారు. భారత్ 5 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థను అందుకోవడం కోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వ్యాపార నిర్వహణ, వ్యాపార నిర్వహణ ఖర్చులు తగ్గడం, కార్మికులతో తయారీకి ప్రాధాన్యం, ప్రపంచ మార్కెట్‌పై దృష్టి సారించడం వంటి వాటిపై కీలక చర్యలను తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రపంచ దేశాలతో పోటీ పడగలిగేలా భారత్ తనను తాను మలుచుకుందన్నారు. రాబోయే దశాబ్ద కాలంలో దేశానికి డిజిటల్ మార్కెట్ కీలకమన్నారు. ప్రపంచంలో జపాన్‌ను అధిగమించి భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని ఇటీవల నిటి ఆయోగ్ తెలిపింది. దేశ స్థూల దేశీయోత్పత్తి 4.19 ట్రిలియన్ డాలర్ల (సుమారు రూ.356 లక్షల కోట్ల)కు చేరుకుంది. జపాన్ కంటే భారత జీడీపీ 4.187 బిలియన్ డాలర్లు అధికంగా ఉందని పేర్కొంది. అమెరికా, చైనా, జర్మనీ తరవాత స్థానంలో భారత్ ఉందని వెల్లడించింది.

## జియో నా జీవితంలోనే అతిపెద్ద రిస్క్




రిలయన్స్ జియో ద్వారా 2016లో టెలి కం రంగంలోకి పునఃప్రవేశించడం తాను జీవితం తీసుకున్న అతిపెద్ద రిస్క్ అని ముకేశ్ అంబానీ అభివర్ణించారు. ఒకవేళ విశ్లేషకులు అంచనా వేసినట్లు రిలయన్స్ జియో ఆర్థికంగా విఫలమైనప్పటికీ, భారత్‌ను డిజిటలీకరించడంలో పోషించిన పాత్రకుగాను కంపెనీ ఇప్పటికీ విలువైనదిగా ఉండేదన్నారు. అంతర్జాతీయ కన్సల్టింగ్ సేవల దిగ్గజం 'మెకిన్సే అండ్ కో'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అంబానీ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో 4జీ సేవల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ వేల కోట్ల రూపాయల సొంత నిధులను పెట్టుబడిగా పెట్టిందన్నారు. జియో ప్రస్తుతం 47 కోట్లకు పైగా కస్టమర్లతో దేశంలోనే అతిపెద్ద టెలికం కంపెనీగా ఉంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతి 3–5 ఏళ్లకోసారి వ్యాపారంలో ఆర్జించిన రాబడితో తిరిగి పెట్టుబడులు పెడుతుందని ముకేశ్ అంబానీ అన్నారు. అలాగే, డీప్ టెక్నాలజీ, ఆధునిక మాన్యుఫాక్చరింగ్ కంపెనీగా ఎదగాలన్నదే రిలయన్స్ లక్ష్యమని ఆయన అన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీసకు చెందిన ఓటీటీ ప్లాట్‌ఫామ్ జియోహాట్‌స్టార్ మొత్తం చందాదారుల సంఖ్య 30 కోట్లకు చేరింది. ప్రపంచ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ చివరగా ప్రకటించిన 30.16 కోట్ల మంది కస్టమర్ల సంఖ్యకు చేరువైనట్లు కంపెనీ బుధవారం తెలిపింది.

## రూ 430కే మలేరియా వ్యాక్సిన్




మలేరియా వ్యాక్సిన్ మరింత మంది పిల్లలకు అందుబాటులోకి తేవాలని హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్, బహుళ జాతి ఫార్మా కంపెనీ 'జీఎస్‌కే పీఎల్‌సీ' నిర్ణయించాయి. ఇందుకోసం తాము అభివృద్ధి చేసి ఉత్పత్తి చేస్తున్న 'ఆర్‌టీఎస-ఎస్' వ్యాక్సిన్ ధరను 2028 నాటికి సగానికిపైగా తగ్గించనున్నట్టు ప్రకటించాయి. దీంతో మరో మూడేళ్లలో ఈ వ్యాక్సిన్ ఐదు డాలర్ల (ప్రస్తుత మారకం రేటు ప్రకారం సుమారు రూ.430) కంటే తక్కువకే లభిస్తుందని తెలిపాయి. వ్యాక్సిన్ల తయారీ ప్రక్రియను మరింత మెరుగుపరచడం, ఉత్పత్తి సామర్థ్య విస్తరణ, తయారీ ఖర్చులు తగ్గించుకోవడం, తక్కువ లాభాల ద్వారా తాము వ్యాక్సిన్ ధరను 2028 నాటికి సగానికిపైగా తగ్గించనున్నట్టు రెండు కంపెనీలు బుధవారం ప్రకటించాయి. పిల్లలకు మలేరియా రాకుండా ముందు జాగ్రత్తగా ఈ వ్యాక్సిన్లు వేస్తారు.ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆఫ్రికా దేశాల్లో మలేరియా మహమ్మారి ఎక్కువగా ఉంది. ఏటా దాదాపు ఐదు లక్షల మంది పిల్లలు దీని బారిన పడి ప్రా ణాలు కోల్పోతున్నారు. దీంతో ఆఫ్రికా దేశాల్లోని పిల్లలకు చౌకగా మలేరియా వ్యాక్సిన్లు అందజేసేందుకు వ్యాక్సిన్ అలయెన్స్ (గవి) అనే స్వచ్ఛంద సంస్థ పని చేస్తోంది. ఈ సంస్థకు జీఎసకే వ్యాక్సిన్లు సరఫరా చేస్తోంది. జీఎసకే, పాత్, మరికొన్ని ఫార్మా కంపెనీలు కలిసి ఈ 'ఆర్‌టీఎస-ఎస్' వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఓ) కూడా దీన్ని తొలి మలేరియా వ్యాక్సిన్‌గా ఆమోదించింది. జీఎసకే సంస్థ ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని భారత్ బయోటెక్‌కు బదిలీ చేసి, వ్యాక్సిన్లు తయారు చేసి గవికి సరఫరా చేసేందుకు 2021లోనే ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో ఈ వ్యాక్సిన్ల తయారీ, మరింత అభివృద్ధి కోసం భారత్ బయోటెక్ కూడా 20 కోట్ల డాలర్లకుపైగా ఖర్చు చేసింది. 'ఈ చారిత్రాత్మక ప్రకటన ద్వారా కోట్లాది మంది పిల్లలు, వారి కుటుంబాలను మలేరియా భూతం నుంచి కాపాడబోతున్నాం' అని భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా తెలిపారు.

# జాతీయం – అంతర్జాతీయం




## అమెరికా, ఇజ్రాయిల్ చర్యలను కేంద్రం వ్యతిరేకించాలి

న్యూఢిల్లీ: అమెరికా, ఇజ్రాయిల్ చర్యలను కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్. అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఇరాన్‌పై అమెరికా బాంబు దాడి, ఇజ్రాయిల్–అమెరికా సంకీర్ణ యుద్ధానికి వ్యతిరేకంగా బుధవారం నాడిక్కడ జంతర్ మంతర్‌లో వామపక్ష పార్టీలు ఆందోళన చేపట్టాయి. ప్లకార్డులు చేబూని యుద్ధానికి వ్యతిరేకంగా నినాదాల హోరెత్తించారు. ఈ సందర్భంగా అరుణ్‌కుమార్ మాట్లాడుతూ యుద్ధానికి వ్యతిరేకంగా తన వైఖరి మార్చుకోవడానికి కేంద్రం సిద్ధంగా లేదన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అమానవీయ ఘటనకు వ్యతిరేకంగా గళం విప్పలేని మోడీ, అమిత్ షాలకు 50 ఏండ్ల క్రితం దేశంలో జరిగిన అమానవీయత గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మానవత్వం గురించి మాట్లాడే ముందు పాలస్తీనా, ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా యుద్ధాన్ని వ్యతిరేకించడానికి సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. ఆందోళన చేపడుతున్న నాయకులను, కార్యకర్తలను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసులకు, కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగింది. దీంతో వారంతా రోడ్డుపైనే బైటాయించి ఆందోళనకు కొనసాగించారు. దీంతో పోలీసులు వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఈ ఆందోళనలో సీపీఐ(ఎం) ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి అనురాగ్ సక్సేనా, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యురాలు మెమునా మొల్లా, ఆశాశర్మ, సీపీఐ(ఎం), సీపీఐ, సీపీఐ(ఎంఎల్), ఆర్ఎస్‌పీ, ఫార్వర్డ్ బ్లాక్, సీజీపీఐ పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖండాంతర అణు క్షిపణి తయారీలో పాక్

పాకిస్థాన్ తన సర్వశక్తులను కూడదీసుకుని అత్యంత శక్తివంతమైన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు (ఐసిఎంబి) తయారు చేసే పనిలో ఉంది. దాదాపుగా 5500 కిలోమీటర్ల దూరం వరకూ అంటే అమెరికా వరకూ లక్షంగా చేసుకుని కూడా దాడి చేయగల సామర్థం ఈ లాంగ్‌రేంజ్ అణు క్షిపణులకు ఉంది. ఈ విషయం అమెరికా నిఘా సంస్థల కీలక సమాచారం ద్వారా ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. భారతదేశం ఇటీవల సాగించిన ఆపరేషన్ సిందూర్ తరువాత పాకిస్థాన్ అత్యంత రహస్యంగా ఈ ఖండాంతర క్షిపణి తయారీకి తన ఆర్థిక సాంకేతికత వనరులను వినియోగిస్తున్నట్లు నిఘా వర్గాలు పసికట్టాయి. ఇటువంటి క్షిపణిని పాకిస్థాన్ సంతరించుకున్నా, ఇందుకోసం తమ ప్రత్యర్థి దేశం చైనా నుంచి సాయం తీసుకున్నా అమెరికా పాకిస్థాన్‌ను బ్లాక్‌లిస్టులో పెట్టే వీలుంటుంది. ఇటువంటి దేశాలను అణు ప్రత్యర్థి దేశాల జాబితాలో చేరుస్తారు . అత్యంత రహస్య ప్రదేశంలోఅణు ఆయుధ పాటవ శక్తితో ఉండే ఐసిబిఎం రూపకల్పనకు పాకిస్థాన్ ఇప్పటికే చైనా నుంచి అత్యంత కీలకమైన అణు ఆయుధ ఇతర సాంకేతికతను సంతరించుకుందని ఇంటలిజెన్స్ వర్గాలు నివేదిక అందించాయి. ఈ విషయాన్ని అమెరికా అధికార వర్గాలు ఇప్పుడు సునిశితంగా పరిశీలిస్తున్నాయి. ప్రత్యేకించి అమెరికా విదేశాంగ శాఖ ఇప్పుడు పాకిస్థాన్ వైఖరిపై మరింతగా నిఘా వేసేందుకు తగు ఆదేశాలు వెలువరించింది.



ఇప్పుడు అమెరికా మూడు దేశాలు చైనా, రష్యా, ఉత్తర కొరియాలను తమ అణు ప్రత్యర్థి దేశాల జాబితాలో చేర్చింది. పాకిస్థాన్ ఈ క్షిపణిని రూపొందిస్తే ఇది నాలుగవ దేశం అవుతుంది. అమెరికా నెలకొని ఉన్న దూరం వరకూ లక్షాలను ఛేదించగల పాటవ శక్తి క్షిపణులను సంతరించుకుంటే సదరు దేశం ఏదైనా అమెరికా మిత్రదేశాల జాబితా నుంచి స్థానం కోల్పోవల్సి ఉంటుంది.అయితే తమ దేశపు అణు కార్యక్రమాలు అన్ని కూడా కేవలం ఆత్మరక్షణకు ప్రత్యేకించి భారత్ దూకుడును నిరోధించుకునేందుకే అని పాకిస్థాన్ తరచూ చెపుతూ వస్తోంది. లాంగ్ రేంజ్‌మిస్సైల్స్ తమ ఆలోచనల్లో లేవని, కేవలం దగ్గరి దూరపు లక్షాలు ఛేదించే మిస్సైల్స్ తయారీపైనే దృష్టి సారించామని పాక్ తెలియచేస్తోంది. అంటే కేవలం భారత్‌లోని కీలక స్థావరాలను టార్గెట్ చేసుకోవడం లేదా దాడులను తిప్పికొట్టడం కోసం ఈ క్షిపణి తయారీ ఉంటుందని వెల్లడైంది.అయితే తమ వద్ద ఇప్పటికైతే ఐసిబిఎంలు లేవని పాక్ తెలిపింది. ఇతరత్రా ఆర్థిక పరిస్థితులు , ప్రతికూలతలు ఏ విధంగా ఉన్నా పాకిస్థాన్ తన యుద్ధ పాటవాన్ని పెంచుకొంటోంది. 2022లోనే పాకిస్థాన్ ఉపరితల , మధ్యస్థ శ్రేణి క్షిపణి షహీన్ 3 రూపొందించుకుంది. ఇది తమ స్థావరం నుంచి 2700 కిలోమీటర్ల దూరపు లక్షాలను ఛేదించగలదు. ఈ క్రమంలో అనుకుంటే భారత్‌లోని పలు ప్రధాన నగరాలను దెబ్బతీయగలదు. అయితే ఇప్పుడు ఇందుకు మరింత ముందడుగా ఖండాంతర క్షిపణి తయారీకి పాక్ సిద్ధం అయినట్లు వెల్లడికావడం సంచలనం అయింది.

## అణ్వాయుధాలు కోరుకోవడం లేదు కానీ మా హక్కులు పరిరక్షించుకుంటాం



అణ్వాయుధాలను తాము కోరుకోవడం లేదని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ స్పష్టం చేశారు. అయితే అణు శక్తిని శాంతియుత ప్రయోజనాలకు ఉపయోగించుకునే విషయంలో తమకున్న చట్టబద్ధమైన హక్కులను పరిరక్షించుకుంటూనే ఉంటామని తేల్చి చెప్పారు. పెజెష్కియాన్ మంగళవారం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అధ్యక్షుడు మహమ్మద్ బిన్ జయేద్‌తో టెలిఫోన్‌లో ముచ్చటించారు. రెండు దేశాలు 'బలవంతంగా అన్యాయమైన ఆకాంక్షలను రుద్దలేవ'ని పెజెష్కియాన్ తెలిపారు. 'అమెరికాతో మాట్లాడేటప్పుడు వారికి ఓ విషయం చెప్పండి. ఇరాన్ కేవలం తన చట్టబద్ధమైన హక్కులను మాత్రమే పరిరక్షించుకుంటుందని తెలియజేయండి' అని యూఏఈ అధ్యక్షుడిని పెజెష్కియాన్ కోరారు. అణ్వాయుధాలను అభివృద్ధి చేయాలని, వాటి ని ఉపయోగించాలని ఇరాన్ ఎన్నడూ కోరుకోలేదని ఆయన చెప్పినట్లు అధికార ఐఆర్ఎన్ఏ వార్తా సంస్థ తెలియజేసింది. చర్చల ద్వారా అన్ని వివాదాలనూ పరిష్కరించుకునేందుకు ఇరాన్ సిద్ధంగా ఉన్నదని కూడా ఆయన స్పష్టం చేశారు.

## మెక్సికోలో కాల్పుల కలకలం

మెక్సికోలో కాల్పులు కలకలం సృష్టించాయి. గ్వానాజువాట ప్రాంతం ఇరాపువాటోలో గుర్తు తెలియని వ్యక్తి కాల్పులకు తెగపడడంతో 12 మంది మృతి చెందారు. 20 మంది గాయపడడంతో ఆస్పత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరా లప్రకారం%౫% సెయింట్ జాన్ బాప్టిస్ట్ చర్చిలో స్ట్రీట్ ఫెస్టివల్‌లో భాగంగా డ్రమ్స్ వాయిస్తూ, డ్యాన్స్‌లు చేస్తుండగా ఓ గుర్తు తెలియని దుండగుడు కాల్పులు జరపడంతో 12 మంది చనిపోగా 20 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనను మెక్సికన్ అధ్యక్షురాలు క్లాడియా షేన్‌బాయ్ తీవ్రంగా ఖండించారు. మృతులకు సంతాపం తెలపగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకలించారు. ఇది దురదృష్టకరమైన సంఘటన అని దర్యాప్తు చేస్తామన్నారు. మే నెలలో గ్వానాజువాటో ప్రాంతం శాన్ బార్టోలో డి బెరియోస్లోలో దుండగులు కాల్పులు జరపడంతో ఏడుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. గత సంవత్సరం నుంచి తుపాకీ తుటాలకు వెయ్యి మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే.

## త్వరలో ఇరాన్‌తో ట్రంప్ చర్చలు



ఇజ్రాయిల్– ఇరాన్‌ల మధ్య యుద్ధం ముగిసిన తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చర్చలు జరపనున్నారు. బహుశా వచ్చే వారంలో ఇరాన్ అధికారులతో చర్చలు జరిపే అవకాశం ఉందని ట్రంప్ బుధవారం వెల్లడించారు. నిన్న నెదర్లాండ్‌లోని హేగ్‌లో నాటో దేశాధినేతలు, ప్రభుత్వాధినేతల శిఖరాగ్ర సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ట్రంప్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మేము ఒక ఒప్పందంపై సంతకం చేసుకోవచ్చు. దానిపై పూర్తి స్పష్టత లేదు. ఒప్పందం చేసుకోవచ్చు. అయినా అంత అవసరం లేదని నేను అనుకుంటున్నాను' అని ఆయన అన్నారు. అమెరికా, ఇరాన్‌లు చర్చలు జరుపుకున్నప్పటికీ..

అణు సమస్యపై చర్చలు జరుగుతాయా? లేదా శాంతి ఒప్పందంపై జరుగుతాయా అనేది స్పష్టత లేదు. అయితే ఇరాన్‌తో ఒక కుప్పందం కుదుర్చోకున్నట్లు.. దాన్ని రూపొందించమని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కొ రూబియోను కోరినట్లు ట్రంప్ చెప్పారు. అయితే ఇరాన్–ఇజ్రాయిల్ దేశాల మధ్య 12 రోజుల పాటు భీకర దాడులు చేసుకున్నాయి. బుధవారం రెండు దేశాల మధ్య కుదిరిన కాల్పుల విరమణ అంగీకారంతో ప్రస్తుతానికి పశ్చిమాసియాలో యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడిన విషయం తెలిసిందే.

## 20 రోజులు అవుతున్న ఇంకా జరగని మాజీ అధ్యక్షుడి అంత్యక్రియలు

జూన్ 5న దక్షిణాఫ్రికాలోని ఓ ఆసుపత్రిలో కన్నుమూశారు. అయితే, అంత్యక్రియలు ఎక్కడ నిర్వహించాలనే విషయంపై వివాదం నెలకొంది. తన అంత్యక్రియలకు ప్రస్తుత అధ్యక్షుడు హిచిలేమా హాజరు కాకూడదని లుంగూ గతంలో స్పష్టంగా చెప్పినట్లు పేర్కొన్న ఆయన కుటుంబ సభ్యులు.. వీటిని దక్షిణాఫ్రికాలో చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం జోహన్నెస్‌బర్గ్‌లోని ఓ ప్రైవేటు శ్మశాన వాటికలో ఏర్పాట్లు చేశారు. లుంగూకు చెందిన పార్టీ నేతలు కూడా ఇక్కడకు చేరుకున్నారు. అయితే, లుంగూ అంత్యక్రియలను అధికారికంగా నిర్వహిస్తామని, ప్రస్తుత అధ్యక్షుడు హిచిలేమా సారథ్యంలోనే ఇవి కొనసాగుతాయని జాంబియా ప్రభుత్వం చెబుతోంది. తాజాగా జూన్ 25న అంత్యక్రియల కార్యక్రమం మొదలయ్యే గంట ముందు.. వాటిని నిలుపుదల చేయాలని కోరుతూ దక్షిణాఫ్రికా కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. మాజీ అధ్యక్షుడి అంత్యక్రియలు జాంబియా చట్ట ప్రకారం ప్రభుత్వ లాంఛనాలతో జరగాల్సి ఉందని తెలిపింది. గతంలో చనిపోయిన అధ్యక్షులను ఖననం చేసిన శ్మశానవాటికలోనే లుంగూ కోసం సమాధిని సిద్ధం చేశామని, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఆగస్టుకు వాయిదా వేసింది. అయితే, ఆలోపే ఇరువర్గాలు ఏకాభిప్రాయానికి వచ్చే అవకాశం ఉందని అక్కడి రాజకీయ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## లాస్‌వెగాస్ ఎయిర్‌పోర్టులో కలకలం.. ఎయిర్‌లైన్స్‌లో మంటలు

లాస్‌వెగాస్ ఎయిర్‌పోర్టులో కలకలం రేగింది. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం గాల్లో ఉండగా ఇంజన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో అప్రమత్తమైన పైలట్ లాస్ వెగాస్ ఎయిర్‌పోర్టులో విమానాన్ని తిరిగి ల్యాండ్ చేశారు. పైలట్, ప్రయాణికులు సురక్షితంగా ఉన్నట్లు అమెరికన్ ఎయిర్‌లైన్స్ ఒక ప్రకటనలో తెలిపింది. ఘటన జరిగిన సమయంలో విమానంలో 153 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారని ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తామని ఎఫ్ఎఫ్ఎ తెలిపింది.ఈ ఘటనపై ఏవియేషన్ వాచ్‌డాగ్ ఫెడరల్ ఏవియేషన్ తెలిపిన వివరాల ప్రకారం.. అమెరికన్ ఎయిర్‌లైన్స్ విమానం 1665 బుధవారం ఉదయం 8:11 గంటలకు (స్థానిక సమయం) లాస్ వెగాస్‌లోని హ్యారీ రీడ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి నార్త్ కరోలినాలోని షార్లెట్‌లోని షార్లెట్ డగ్లస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బయలుదేరింది. టేకాఫ్ అయిన 10 నిమిషాల లోపే, దాని ఇంజిన్లలో ఒకదాని నుండి మంటలు, పొగలు రావడంతో పైలట్ లాస్ వెగాస్ విమానాశ్రయంలో 8.20కి సురక్షితంగా ల్యాండ్ చేసినట్లు తెలిపారు.

## యువత ఆత్మహత్యలు పురుషుల కంటే మహిళల్లో ఎక్కువ

న్యూఢిల్లీ : భారత్‌లో చోటు చేసుకునే మరణాల్లో ఆత్మహత్యల వాటా ఆందోళన కలిగిస్తున్నది. దేశ యువత విషయంలో ఈ పరిస్థితి తీవ్రత అధికంగా ఉన్నది. భారతీయ యువత (15–29 ఏండ్లు) మరణాలలో సూసైడ్‌లు అధికంగా ఉన్నాయి. అందులోనూ పురుషుల కంటే మహిళల ఆత్మహత్యల సంఖ్యే ఎక్కువగా ఉన్నాయి. ఆఫీస్ ఆఫ్ ది రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా 'కాజ్ ఆఫ్ డెత్' తాజా నివేదిక 2020–22 విశ్లేషణ ఈ విషయాలను వెల్లడిస్తున్నాయి. ఈ ఏజ్ గ్రూపులో ప్రతీ ఆరు మరణాల్లో ఒకటి, అంటే 17.1 శాతం ఆత్మహత్యల ద్వారానే కావటం గమనార్హం. ఇక ప్రపంచవ్యాప్తంగా యువత మరణాల్లో ఆత్మహత్యలది మూడో స్థానంగా ఉన్నదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) తెలిపింది. భారత్‌లో గత రెండు దశాబ్దాలుగా యువత మరణాలకు ప్రధానమైన రెండు కారణాలలో ఆత్మహత్య ఒకటిగా ఉండటం ఆందోళన కలిగిస్తున్నది. దేశవ్యాప్తంగా అన్ని ఏజ్‌గ్రూపులలో మరణాలకు టాప్–10 కారణాల్లో 'ఆత్మహత్య' లేదు. ఇందులో హృదయ సంబంధ వ్యాధులు అగ్రస్థానంలో ఉన్నాయి. ఆ తర్వాత శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, క్యాన్సర్లు ఉన్నాయి. దేశ యువత ఆత్మహత్యలతో మరణాలకు గురవుతున్న సందర్భాలు ఎక్కువగా ఉన్నాయని ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. భారత్‌లోని అన్ని మరణాల్లో 15–29 ఏండ్లున్న ఏజ్ గ్రూప్ వాటా ఐదు శాతంగా ఉన్నది. వీరి మరణాల్లో సూసైడ్‌లు, రోడ్ యాక్సిడెంట్‌లు మొదటి రెండు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. ఆ తర్వాతి స్థానాల్లో హృదయ సంబంధ వ్యాధులు, అనుకోకుండా అయ్యే గాయాలు(రోడ్ల యాక్సిడెంట్లు కాకుండా పడిపోవటం, మునిగిపోవటం, జంతువుల కాటు, కాలిన గాయాలు, వైద్య, శస్త్ర చికిత్స సమస్యలు), జీర్ణ సంబంధ వ్యాధులు, శ్వాసకోశసంబంధ ఇన్ఫెక్షన్లు, అన్ని ఇతర కారణాలు ఉన్నాయి.

## ఐఏఈఏతో కలిసి పనిచేయం

ఇజ్రాయిల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన 24 గంటల్లోనే ఇరాన్ కీలక నిర్ణయం తీసుకొంది. ఇక మీదట అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ)కు ఏమాత్రం సహకరించకూడదని నిర్ణయించింది. ఇరాన్ పార్లమెంట్ ఈ నిర్ణయానికి అనుకూలంగా ఓటు వేసింది. దీనికి ఆ దేశ సుప్రీం నేషనల్ కౌన్సిల్ ఆమోద ముద్ర వేయాల్సి ఉంది. "ఇరాన్ అణు కేంద్రాలపై జరిగిన దాడులను ఖండించడానికి అంతర్జాతీయ అణు శక్తి సంస్థ నిరాకరించింది. దీంతో విశ్వసనీయతను వేలానికి పెట్టినట్లైంది" అని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఘేర్ ఘలిబాఫ్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో తమ అణు కేంద్రాల భద్రతకు గ్యారెంటీ ఇచ్చే దాకా ఐఏఈఏకు సహకారాన్ని నిలిపివేయాలని పార్లమెంట్ తీర్మానించింది. తాజాగా ఇరాన్–ఇజ్రాయిల్ మధ్య కాల్పుల విరమణ పట్ల అంతర్జాతీయ అణు శక్తి సంస్థ స్వాగతించింది. ఈ యుద్ధం జరిగినన్ని రోజులు ఐఏఈఏ ఇన్‌స్పెక్టర్లు ఇరాన్‌లోనే ఉన్నారు. ఈ నెల 22వ తేదీ తెల్లవారు జామున అమెరికా బాంబర్ విమానాలు ఇరాన్‌లోని నతాంజ్, ఫోర్డో తదితర అణు కేంద్రాలపై భారీ ఎత్తున దాడి చేసినవిషయం విదితమే. దానికి ప్రతిగా తామూ క్షిపణి దాడులతో అమెరికా మెడను వంచినట్టు ఇరాక్ ప్రకటించింది.

## నారాయణపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మహిళా మావోలు దుర్మరణం చెందారు. మావోయిస్టుల మాడ్ డివిజన్ సీనియర్ కేడర్ అబూజ్‌మడ్ అడవుల్లో సంచరిస్తున్నారని సమాచారం రావడంతో డిఆర్‌జి, స్టేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులు తారసపడగానే లొంగిపోమ్మని పోలీసులు కోరారు. మావోయిస్టులు కాల్పులు జరపడంతో పోలీసులు ఎదురుకాల్పులు జరిపారు.

ఈ కాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి చెందారు. ఘటనా స్థలం నుంచి మందుగుండు సామాగ్రి,



ఇన్సాస్ రైఫిల్, ఆయుధాలను పోలీసులు స్వాధీనంచేసుకున్నారు. మిగిలిన మావోల కోసం గాలింపు చర్యలు చేపట్టామని భద్రతా బలగాలు వెల్లడించాయి.

## ఢిల్లీలో ఐదంతస్తుల భవనంలో అగ్నిప్రమాదం..

ఢిల్లీ రోహిణీ లోని రిథాలా ఏరియాలో ఐదంతస్తుల భవనంలో మంగళవారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించి నలుగురు మృతి చెందారు. ముగ్గురు గాయపడ్డారు. రోహిణీ సెక్టార్ 5 ఏరియాలో ఈ భవనం ఉంది. 16 అగ్నిమాపక శకటాలు రంగం లోకి దిగి మంటలను ఆర్పడానికి ప్రయత్నించాయి. ఈ ప్రమాదానికి కారణం ఏమిటో తెలియదని, దీనిపై దర్యాప్తు చేస్తున్నామని ఢిల్లీ ఫైర్‌సర్వీస్ చీఫ్ అతుల్ గార్గ్ పేర్కొన్నారు. శిథిలాల్లో ఇంకా ఎవరైనా చిక్కుకున్నారేమో అని గాలింపు చర్యలు చేపట్టామని చెప్పారు. బుధవారం మధ్యాహ్నం 1.15 గంటల ప్రాంతంలో మొదటి అంతస్తు నుంచి మసిబారిన మూడు మృతదేహాలను వెలికి తీయగలిగారు.తరువాత మరో మృతదేహం లభ్యమైంది. బుధవారం ఉదయం 6 గంటలకు దిగువ అంతస్తుల్లో మంటలు అదుపు లోకి వచ్చాయని అగ్నిమాపక సిబ్బంది చెప్పారు. మూడు, పై అంతస్తుల్లో ఇంకా మంటలను ఆర్పడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. భవనాన్ని చల్లదనం చేసే ప్రక్రియ కొనసాగుతోందని ఎడిఒ రాజేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ భవనానికి అగ్నిప్రమాద భద్రతా సర్టిఫికేట్ లేదని, ఏదైనా అత్యవసర సమయాల్లో ప్రజలను ఖాళీ చేయించే అవకాశం లేదని తెలిపారు.

## హిమాచల్‌ప్రదేశ్‌ను అతలాకుతలం

సిమ్లా: ఆకస్మిక వరదలు హిమాచల్‌ప్రదేశ్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. కుండపోత వర్షాలు లోతట్టు ప్రాంతాలను ముంచెత్తాయి. కుల్లూలో బియాస్ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఇప్పటికి ఇద్దరు మృతిచెందారు. ఇందిరా ప్రియదర్శిని జలవిద్యుత్తు ప్రాజెక్టు సమీపంలోని లేబర్ కాలనీకి చెందిన కార్మికులు దాదాపు 20 మంది కొట్టుకుపోయి ఉంటారని భావిస్తున్నారు. మిగతా కార్మికులు సమీపంలోని తాత్కాలిక ఆవాసాల్లో ఆశ్రయం పొందుతున్నారు. భారీవర్షాల కారణంగా ప్రాజెక్టు పనిని నిలిపివేశారు. వరద ప్రవాహ వేగంతోపాటు బియాస్, సట్లెజ్ నదుల్లో నీటిమట్టం అంతకంతకూ పెరగడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఎస్డీఆర్ఎఫ్ దళాలు, స్థానిక అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నాయి. మనాలీ %–% చండీగఢ్ జాతీయ రహదారి బియాస్ నది ప్రవాహంతో పాక్షికంగా దెబ్బతింది. బంజర్ సబ్‌డివిజనులో ఓ వంతెన కొట్టుకుపోయింది. కాంగ్డా జిల్లాలోని పాలంపుర్‌లో మంగళవారం సాయంత్రం నుంచి 145.5 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. దాదాపు ఏడు జిల్లాల్లో జూన్ 29 దాకా భారీవర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ కార్యాలయం ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# చక్కని ఆరోగ్యం



## ఈ నీటిని ఖాళీ కడుపుతో తాగారంటే.. గుట్టలాంటి పొట్ట సన్నజాజి తీగలా..!

ఉదయాన్నే ఖాళీ కడుపుతో నీళ్లు తాగమని దాదాపు ప్రతి ఇంట్లో పెద్దవాళు చెబుతుంటారు. ఇలా తాగడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే కాలేయం, మూత్రపిండాలు, గుండె పూర్తిగా ఆరోగ్యంగా ఉంటాయి. కానీ నీళ్లలో కాసిన్ని బెండకాయ ముక్కలు వేసి నానబెట్టి తాగారంటే రెట్టింపు ప్రయోజనాలు పొందొచ్చు. నిద్ర లేచిన తర్వాత ఖాళీ కడుపుతో నీళ్లు తాగమని దాదాపు ప్రతి ఇంట్లో పెద్దవాళు చెబుతుంటారు. ఇలా తాగడం వల్ల శరీర రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే కాలేయం, మూత్రపిండాలు, గుండె పూర్తిగా ఆరోగ్యంగా ఉంటాయి.

కానీ నీళ్లలో కాసిన్ని బెండకాయ ముక్కలు వేసి నానబెట్టి తాగారంటే రెట్టింపు ప్రయోజనాలు పొందొచ్చు. బెండకాయల్లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇందులో విటమిన్ కె, కాల్షియం కూడా పుష్కలంగా ఉంటాయి. అలాగే విటమిన్ సి, విటమిన్ ఎ కూడా పుష్కలంగా ఉంటాయి. మలబద్ధకంతో బాధపడేవారికి ఈ నీళ్లు మ్యాజిక్ టానిక్ మాదిరి పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. అంతే కాదు, రక్తంలో చక్కెర సమస్యలతో బాధపడేవారు బెండకాయ నీటిని క్రమం తప్పకుండా తాగాలి. ఈ నీళ్లు నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఆర్థరైటిస్‌తో బాధపడేవారికి ఇది గొప్ప ఫలితాలను ఇస్తుంది. కాలేయం ఆరోగ్యంగా ఉంటుంది. మూత్రపిండాలు త్వరగా నయం అవుతాయి. బరువు తగ్గాలనుకునే వారు దీన్ని ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా తీసుకుంటే, ఏడు రోజుల్లో బరువు తగ్గడం ఖాయం. బెండ బరువును తగ్గించడమే కాకుండా, చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. ఇది చర్మం పొడిబారడాన్ని కూడా తొలగిస్తుంది. రాత్రిపూట ఒక గాజు సీసాలో నీటితో నింపి, అందులో తరిగిన బెండ ముక్కలు వేయాలి. దీన్ని రాత్రంతా నాననివ్వాలి. మరుసటి రోజు ఉదయం వడకట్టి, గ్లాసు నీటిని తాగితే సమస్య తొలగిపోతుంది.

## ఔషధాల గని.. 40 రకాల వ్యాధులు మాయం



ఆయుర్వేదంలో వేల సంవత్సరాలుగా ఉపయోగించబడుతున్న అతి మధురం (లిక్కరైస్ లేదా ములేటి) కేవలం తియ్యటి రుచిని మాత్రమే కాదు, అద్భుతమైన ఔషధ గుణాలను కూడా కలిగి ఉంది. శ్వాసకోశ సమస్యల నుంచి జీర్ణక్రియ వరకు, రోగనిరోధక శక్తిని పెంచడం నుండి చర్మ సౌందర్యం వరకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందించే ఈ మూలిక గురించి ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. అతి మధురం ఒక ప్రసిద్ధ ఆయుర్వేద మూలిక. దీని శాస్త్రీయ నామం గ్లయిసిరైజా గ్లాబ్రా దీన్నే ములేటి అని కూడా పిలుస్తారు. దీని వేర్లు, బెరడు అనేక ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. తియ్యటి రుచిని కలిగి ఉండటం వల్ల దీనికి "అతి మధురం" అనే పేరు వచ్చింది. ఇందులో గ్లయిసిరైజిక్ ఆమ్లం, గ్లూకోజ్, సుక్రోజ్, ఈస్ట్రోజెన్ వంటి అనేక సమ్మేళనాలు ఉంటాయి. అతి మధురం దగ్గు, జలుబు, గొంతు నొప్పి, ఆస్తమా, బ్రోన్కైటిస్ వంటి శ్వాసకోశ సంబంధిత సమస్యలకు చక్కగా పనిచేస్తుంది. ఇది కఫాన్ని కరిగించి బయటకు పంపడంలో సహాయపడుతుంది, శ్వాసనాళాలను శుభ్రపరుస్తుంది. తేనెతో కలిపి తీసుకుంటే గొంతు నొప్పికి తక్షణ ఉపశమనం లభిస్తుంది. అతి మధురం జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఇది అల్సర్లు, కడుపులో మంట, ఎసిడిటీ, గ్యాస్, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది. దీనిలోని సమ్మేళనాలు కడుపులో ఒక రక్షణ పొరను ఏర్పరచి, ఆమ్లాల నుండి ఉపశమనాన్ని అందిస్తాయి. అలాగే, జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. అతి మధురం రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్, యాంటీ మైక్రోబయల్ గుణాలు శరీరాన్ని వ్యాధుల నుండి కాపాడతాయి. కాలేయ ఆరోగ్యానికి అతి మధురం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది కాలేయాన్ని ఫ్రీ రాడికల్స్ బారి నుండి రక్షించి, కామెర్లు వంటి కాలేయ సంబంధిత సమస్యల చికిత్సలో సహాయపడుతుంది. అతి మధురం చర్మ సౌందర్యానికి కూడా ఉపకరిస్తుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు చర్మాన్ని సంరక్షించి, దద్దుర్లు, దురదలు, మొటిమలు, మచ్చలు తగ్గించడంలో సహాయపడతాయి. ఇది చర్మం రంగును మెరుగుపరిచి, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు ఆరోగ్యానికి కూడా మంచిది. అతి మధురం మానసిక ఒత్తిడి, ఆందోళన, నిరాశను తగ్గించి, మానసిక ప్రశాంతతను అందిస్తుంది. నీరసం, అలసటను తగ్గించి శరీరానికి శక్తిని, ఉత్సాహాన్ని ఇస్తుంది. కీళ్లు, కండరాల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అతి మధురం చూర్ణంతో దంతాలను తోముకోవడం వల్ల దంతాలు దృఢంగా మారి, పిప్పి పళ్ళు, చిగుళ్ళ రక్తస్రావం, నోటి పూత వంటి సమస్యలు తగ్గుతాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. ముఖ్యంగా స్త్రీలలో ఈస్ట్రోజెన్ హార్మోన్ల సమతుల్యతకు తోడ్పడుతుంది. జ్ఞాపకశక్తిని పెంచడానికి, ఏకాగ్రతను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

## హ్యాంగోవర్‌తో తలపట్టుకుని కూర్చోకండి..

మద్యం ఆరోగ్యానికి మంచిది కాదు.. అది మితంగా తాగినా కూడా. ఇది అందరికీ తెలిసిన విషయమే. కొత్త పరిశోధనల ప్రకారం.. కొద్దిగా మద్యం తాగినా క్యాన్సర్ లాంటి పెద్ద జబ్బులు వచ్చే అవకాశం ఉంది. అయినా కూడా పండుగలు, వేడుకలప్పుడు కొంతమందికి మద్యం తాగడం మానలేని అలవాటు. మద్యం ఎక్కువగా తీసుకుంటే మరుసటి రోజు ఉదయం చాలా ఇబ్బందులు వస్తాయి. వీటినే హ్యాంగోవర్ అంటారు. ఇది మనసును, శరీరాన్ని అలసిపోయేలా చేస్తుంది. ఎక్కువ మద్యం తీసుకున్న వారికి ఇది మామూలే. కొన్నిసార్లు తక్కువగా తీసుకున్నా కూడా హ్యాంగోవర్ రావచ్చు. హ్యాంగోవర్ అంటే మద్యం పూర్తిగా శరీరంలో కలిసిన తర్వాత వచ్చే శారీరక, మానసిక పరిస్థితి. తల నొప్పి, అలసట, నీరసం కొద్దిగా వాంతులు, బాగా దాహం ఆకలి లేకపోవడం కళ్ళు ఎర్రబడడం, శబ్దం వెలుతురు పడకపోవడంమూర్ఛ రావడం, వణుకు, టెన్షన్ తో మనసు గుండె వేగంగా కొట్టుకోవడం, రక్తపోటు మారడం కొంతమందికి ఈ లక్షణాలు ఒకటి రెండు గంటల తర్వాత కనిపిస్తే.. మరికొందరికి ఒకటి రెండు రోజుల వరకు ఉంటాయి. ఇది వాళ్ల ఆరోగ్య పరిస్థితిని బట్టి ఉంటుంది. మద్యం వల్ల శరీరంలో నీరు తగ్గడం (డీహైడ్రేషన్), గ్లూకోజ్ స్థాయిలు తగ్గడం, ఎలక్ట్రోలైట్స్ లోపించడం లాంటివి జరుగుతాయి. తేలికపాటి, మసాలాలు లేని ఆహారం తినాలి. నీళ్లు ఎక్కువగా తాగాలి. పండ్ల రసాలు, ఎలక్ట్రోలైట్ డ్రింక్స్ తాగొచ్చు. మంచిగా నిద్రపోవాలి. గ్యాస్, తలనొప్పి లాంటి వాటికి డాక్టర్ సలహాతో మందులు వాడాలి. పరిస్థితి తీవ్రంగా ఉంటే డాక్టర్ సహాయం తీసుకోవడం మంచిది. హ్యాంగోవర్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు. లిమిటెడ్ గా మాత్రమే మద్యం తీసుకోవాలి.

ఒక్కసారిగా ఎక్కువగా తీసుకోకుండా.. కొద్ది కొద్దిగా మాత్రమే తీసుకోవాలి. మద్యం తాగే ముందు మంచిగా భోజనం చేయాలి. ప్రతి గ్లాసు మద్యం మధ్యలో నీళ్లు తాగడం వల్ల డీహైడ్రేషన్ తగ్గుతుంది. గ్యాస్ ఉంటే మద్యం తాగేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలి. హ్యాంగోవర్ అనేది తాత్కాలిక సమస్యే అయినా.. మద్యం తాగిన తర్వాత మన పనితీరు, డ్రైవింగ్ లాంటి వాటిలో ఇది ప్రమాదకరంగా మారొచ్చు. కాబట్టి మద్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. అవసరం ఉన్నప్పుడు డాక్టర్ సలహా తీసుకోవడం చాలా ముఖ్యం.

## ఖాళీ కడుపుతో పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదా..?



పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి.. ఇవి శరీరాన్ని వ్యాధుల నుండి రక్షించి ఆరోగ్యంగా ఉంచుతాయి. కానీ చాలా మంది మనస్సులలో ఈ ప్రశ్న తలెత్తుతుంటుంది.. ఖాళీ కడుపుతో పండ్లు తినడం సరైనదేనా..? తింటే ఏమవుతుంది.. ఉదయాన్నే పండ్లు తింటే ఏమైనా సమస్యలు వస్తాయా..? ఉదయం అనేది శరీరాన్ని శుభ్రపరచడానికి.. విషాన్ని తొలగించడానికి మంచి సమయం.. పండ్లు ప్రకృతి ప్రసాదించిన అత్యంత స్వచ్ఛమైన, పోషకమైన ఆహారం.. కొంతమంది ఉదయం ఖాళీ కడుపుతో పండ్లు తింటారు. అవి త్వరగా జీర్ణమవుతాయని.. ఖాళీ కడుపుతో తింటే, వాటి పోషకాలు కూడా శరీరానికి మంచి ప్రయోజనం చేకూరుస్తాయని నమ్ముతారు. దీనితో పాటు, పండ్లు శరీరానికి శక్తిని కూడా ఇస్తాయి.. ఇది రోజు ప్రారంభంలో మిమ్మల్ని తాజాగా ఉంచుతుంది. పండ్లలో అధిక మొత్తంలో ఫైబర్, నీరు ఉంటాయి, ఇవి కడుపు శుభ్రంగా, జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. తలెతాళీ కడుపుతో పండ్లు ప్రయోజనకరంగా ఉంటాయా లేదా? అని కొంతమందికి ఈ ప్రశ్న తలెత్తుతుంటుంది.. దీనిగురించి ఢిల్లీలోని రాజీవ్ గాంధీ హాస్పిటల్‌లోని అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అజిత్ జైన్ పలు ఆసక్తికర విషయాలను చెప్పారు.

ఖాళీ కడుపుతో పండ్లు తినడం శరీరానికి తాజాదనం, శక్తిని ఇవ్వడానికి ఉత్తమ మార్గం అని డాక్టర్ జైన్ అంటున్నారు. మీ జీర్ణ సామర్థ్యం ప్రకారం.. వాటిని ఎప్పుడు తినాలి అనే దాని ప్రకారం.. శరీరానికి ఏ పండ్లు ప్రయోజనకరంగా ఉంటాయో గుర్తుంచుకోవాలి.. సరైన సమయం – పద్ధతిని అవలంబించడం ద్వారా, మీరు పండ్ల నుంచి పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు. మీ కడుపు చాలా సున్నితంగా ఉంది లేదా మీకు ఇరిటబుల్ బవెల్ సింగ్రోమ్‌ఉంది. నారింజ లేదా నిమ్మకాయ వంటి కొన్ని సిట్రస్ పండ్లను ఖాళీ కడుపుతో తినడం వల్ల చికాకు కలుగుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు పండును వేరే ఆహారంతో కలిపి తినడం లేదా ఉదయం తేలికపాటి అల్పాహారం తిన్న తర్వాత పండు తీసుకోవడం మంచిది. ఖాళీ కడుపుతో ఏ పండ్లు తినాలి? బొప్పాయి: కడుపుని శుభ్రపరుస్తుంది, మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. ఆపిల్: ఫైబర్ –యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండటం వలన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పుచ్చకాయ: హైడ్రేషన్ కు ఉత్తమమైనది, బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జామ: జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది బెర్రీలు: వృద్ధాప్యాన్ని తగ్గిస్తాయి. చర్మానికి ప్రయోజనకరంగా ఉంటాయి.

## పాలల్లో ఇది చిటికెడు కలిపి తాగారంటే.. వానా కాలంలో ఏ రోగాలు దరిచేరవు!



వర్షా కాలంలో మన శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించుకోవడం ఓ పెద్ద సవాలు. ముఖ్యంగా ఈ కాలంలో మన శరీర రోగనిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుంది. అందుకే ఈ సమయంలో మనం మంచి ఆహారం తినాలని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. కాబట్టి వానా కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఏమి చేయాలి? మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి? వర్షాకాలం వేసవి తాపం నుంచి ఉపశమనం కలిగించినా.. రుతుపవనాల ప్రారంభంతో వచ్చే ఆరోగ్య సమస్యలు పెద్ద సమస్యగా మారుతాయి. ఈ సమయంలో మన శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించుకోవడం ఓ సవాలు. ముఖ్యంగా ఈ కాలంలో మన శరీర రోగనిరోధక శక్తి చాలా తక్కువగా ఉంటుంది. అందుకే ఈ సమయంలో మనం మంచి ఆహారం తినాలని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. కాబట్టి వానా కాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఏమి చేయాలి? మనల్ని మనం ఎలా రక్షించుకోవాలి? వంటి ప్రశ్నలకు పసుపు పాలు సమాధానం. అవును.. రోజూ పసుపు కలిపిన పాలు తాగడం వల్ల మనం ఊహించలేని ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కొంతమందికి పసుపు కలిపిన పాలు తాగే అలవాటు ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. ముఖ్యంగా వర్షా కాలంలో పసుపు కలిపిన పాలు తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. పసుపులో అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని రక్షిస్తుంది. కాబట్టి వర్షంలో దీన్ని తాగడం వల్ల వైరల్ జ్వరం, జలుబు, దగ్గు నుంచి ఉపశమనం పొందవచ్చు. అంతేకాకుండా నిద్రలేమితో బాధపడేవారు పడుకునే ముందు ఒక గ్లాసుడు పసుపు కలిపిన పాలు తాగడం వల్ల త్వరగా నిద్రపోతారు. ఇది జీర్ణ సమస్యలను కూడా తొలగిస్తుంది. మలబద్ధకం సమస్యల నుండిచి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణక్రియ సజావుగా సాగడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా కడుపు నొప్పి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షిస్తుంది. పసుపు కలిపిన పాలు తీసుకోవడం ఊపిరితిత్తుల ఆరోగ్యానికి కూడా మంచిది. తలనొప్పి, శరీర నొప్పులు, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అదేవిధంగా ఈ పసుపు పాలు మహిళలు అనుభవించే పీరియడ్స్ నొప్పి నుంచి కూడా ఉపశమనం కలిగిస్తుంది. అదనంగా ఇది అధిక రక్తస్రావం సమస్య నుంచి ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుంది. దీనితో పాటు శరీరం నుంచి చెడు బ్యాక్టీరియాను కూడా తొలగిస్తుంది.

## డయాబెటిస్ రోగులకు దివ్యౌషధం..



మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటిపువ్వుతో ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అరటి పువ్వులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఫైబర్, ప్రోటీన్స్, విటమిన్ ఎ, విటమిన్ సి, పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి. ఎముకలను బలంగా ఉంచడంలో ఇవి సహాయపడతాయి. అరటి పువ్వులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అరటి పువ్వులో విటమిన్లు ఏ సీ పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. సీజనల్ జబ్బులు రాకుండా వ్యాధులను నివారిస్తాయి. దీనిలో ఉండే మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ముఖ్యంగా దీనిలో ఉండే విటమిన్ బి6.. మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారించి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అరటి పువ్వును ఆహారంలో భాగంగా చేసుకోవటం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. దీర్ఘకాలిక వ్యాధులు కూడా తగ్గుతాయి. అరటి పువ్వులో మెగ్నీషియం చాలా సమృద్ధిగా ఉంటుంది. మెగ్నీషియం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ బి6 కూడా ఉంటుంది. అరటి పూవ్వు మహిళల్లో రుతుక్రమ సమస్యలను నివారిస్తాయి. ఇందులో ఉండే ఐరన్ ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి హెల్ప్ చేస్తుంది. అరటి పువ్వు తింటే రక్తంలోని చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయని అంటున్నారు..ఇందులో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్, ఫైబర్ రక్తంలో షుగర్ కంట్రోల్ చేయడానికి హెల్ప్ అవుతుంది. అరటి పువ్వులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నొప్పి, వాపులు, ఆర్థరైటిస్ వంటి సమస్యల్ని ఇవి తొలగిస్తాయి. అరటి పువ్వును తీసుకుంటే ఒత్తిడి తగ్గుతుంది. ఆందోళన, డిప్రెషన్ వంటి బాధలు కూడా ఉండవు. అరటి పువ్వు తీసుకుంటే పాలిచ్చే తల్లుల్లో పాల ఉత్పత్తి పెరుగుతుంది. బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది.


# సినిమా



## చిరు-నాగ్‌తో మల్టీస్టారర్.. ఇలా మిస్ అయింది!

టాలీవుడ్ సీనియర్ హీరోలు చిరంజీవి, నాగార్జున ఎంత మంచి స్నేహితులో అందరికి తెలిసిందే. ఇరు కుటుంబాల మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి. పండుగ సమయంలో లేదా ఏదైనా శుభకార్యం జరిగితే ఫ్యామిలీతో కలిసి హాజరవుతుంటారు. కెరీర్ పరంగానే కాకుండా వ్యాపార పరంగానూ ఒకరికొకరు సహాయం చేసుకుంటారు. అంతా క్లోజ్‌గా ఉండే ఈ ఇద్దరు..ఇప్పటి వరకు కలిసి నటించకపోవడం గమనార్హం. వీరిద్దరి కలయికలో ఓ సినిమా వస్తే బాగుటుందని అటు అక్కినేని ఫ్యాన్స్‌తో పాటు ఇటు మెగా అభిమానులు కూడా కోరుకుంటున్నారు. అయితే గతంలోనే వీరిద్దరు కలిసి ఓ సినిమా చేయాల్సింది. కానీ చివరి నిమిషంలో అది ఆగిపోయిందట. ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ..చిరు, నాగ్‌లతో ఓ సినిమా ప్లాన్ చేశాడట. వీరిద్దరికి ఉన్న స్టార్ ఇమేజ్ దృష్ట్యా.. భారీ బడ్జెట్‌తో సినిమాను తీయాలని భావించాడట. అయితే దానికి తగ్గట్టుగా కథ సెట్ కాకపోవడంతో అది కార్యరూపం దాల్చలేదు. ఆ తర్వాత కూడా పలువురు దర్శకుడు వీరిద్దరితో సినిమా చేసేందుకు ప్లాన్ చేశారు.అయితే సరైన కథ దొరకపోవడంతో చిరంజీవి, నాగార్జున ఇప్పటివరకు కలిసి నటించలేదు. ఆ మధ్య అనిల్ రావిపూడి కూడా వీరిద్దరితో కలిసి సినిమా చేస్తాడనే రూమర్ వినిపించింది. చిరంజీవితో తీయబోయే సినిమాలో నాగార్జున కూడా నటిస్తాడని వార్తలు వచ్చాయి. కానీ అదంతా ఒట్టి పుకారే అని తేలిపోయింది. సరైన కథ రావాలే కానీ కలిసి నటించడానికి తాము రెడీ అని చిరు, నాగ్ ఎప్పటి నుంచో చెబుతున్నారు. కానీ మన దర్శక-రచయితలే వారిని మెప్పించే కథలను సిద్ధం చేయడం లేదు. మరి వారిద్దరు మెచ్చే కథ ఏ దర్శకుడు తీసుకొస్తాడో..అసలు చిరు-నాగ్ కాంబినేషన్‌లో సినిమా వస్తుందో రాదో చూడాలి.

## మరో ఓటీటీలో పెళ్లి కాని ప్రసాద్



సప్తగిరి, ప్రియాంకశర్మ జంటగా నటించిన చిత్రం పెళ్లికాని ప్రసాద్. ఈ ఏడాది మార్చి 21న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఓటీటీలో సందడి చేస్తోంది. ఈ సినిమాకు అభిలాష్‌రెడ్డి గోపిడి దర్శకత్వం వహించారు. ఫుల్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఇప్పటికే ఓటీటీలో అందుబాటులో ఉన్న ఈ చిత్రం.. ఈ రోజు నుంచి మరో ఓటీటీకి వచ్చేసింది. తాజాగా అమెజాన్ ప్రైమ్‌లోనూ అందుబాటులోకి వచ్చింది. ఇంకెందుకు ఆలస్యం పెళ్లి కాని ప్రసాద్ సినిమాను చూసి ఓటీటీలో ఎంజాయ్ చేయండి. ఈ మూవీని కె.వై.బాబు, భానుప్రకాశ్ గౌడ్, సుక్కా వెంకటేశ్వర్ గౌడ్, వైభవ్ రెడ్డి ముత్యాల సంయుక్తంగా నిర్మించారు. ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులకు వినోదం అందించనుంది.

'పెళ్లికాని ప్రసాద్' కథేంటంటే..?

ప్రసాద్(సప్తగిరి) కి 38 ఏళ్లు. మలేషియాలో మంచి ఉద్యోగం.. భారీ జీతం. అయినా ఆయనకి పెళ్లి కాదు. దానికి ఒక కారణం వాళ్ళ నాన్నే(మురళీధర్). రెండు కోట్ల కట్నం ఇచ్చే అమ్మాయినే చేసుకోవాలని కండిషన్ పెడతాడు. చివరకు ఓ సంబంధం సెట్ అయి ప్రసాద్ ఇండియాకు తిరిగి వస్తాడు. అయితే ఆ సంబంధం క్యాన్సిల్ అవుతుంది. కట్ చేస్తే... ప్రియా(ప్రియాంక శర్మ) ఎప్పటికైనా పెళ్లి చేసుకుని విదేశాల్లో సెటిల్ కావాలనుకుంటుంది. ఆమెతోపాటు అమ్మ నాన్న లను, బామ్మను కూడా విదేశాలకు తీసుకెళ్లాలనుకుంటుంది. ప్రియ ఫ్యామిలీ మొత్తం ఓ ఎన్నారై సంబంధం కోసం ఎదురు చూస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రసాద్ గురించి తెలిసి.. ఫ్యామిలీ మొత్తం డ్రాప్ చేసి పెళ్లి చేయిస్తారు. పెళ్లి తర్వాత ప్రసాద్ ఇండియాలోనే ఉండాలనుకుంటాడు. ఈ విషయం ప్రియకి తెలిసిన తర్వాత ఏం జరిగింది? అసలు ప్రసాద్ పెళ్లి తరువాత ఇండియాలోనే ఎందుకు ఉండాలనుకున్నాడు? పెళ్లి తర్వాత ప్రసాద్‌కి ఎదురైన సమస్యలు ఏంటి? విదేశాలకు వెళ్లాలనుకున్న ప్రియ ఫ్యామిలీ కోరిక నెరవేరిందా? లేదా? అనేదే తెలియాలంటే సినిమా చూడాల్సిందే.




## కూలీకి మొదటిసారి నెగిటివిటీ వచ్చింది

సూపర్ స్టార్ రజనీకాంత్, దర్శకుడు లోకేష్ కనగరాజ్ కలయికలో రూపొందుతున్న కూలీకి ఎంత హైప్ ఉందో చెప్పనక్కర్లేదు. పూర్తి స్థాయి టీజర్ రాకముందే అంచనాలు ఎక్కడికో వెళ్లిపోయాయి. నాగార్జున, ఉపేంద్ర, అమీర్ ఖాన్ పాత్రలు ఓ రేంజ్ లో ఊరిస్తున్నాయి. అనిరుధ్ రవిచందర్ సంగీతం గురించి తెలిసిందే. ఇంత భీభత్సమైన బజ్ ఉన్న టైంలో కూలీకి మొదటిసారి నెగటివిటీ కనిపిస్తోంది. హిందీ టైటిల్ ని మజ్దూర్ గా నిర్ణయించడం ఈ ప్రతికూలతకు కారణం. ఎప్పుడో యాభై అరవై సంవత్సరాల క్రితం దిలీప్ కుమార్ లాంటి సీనియర్లు వాడుకున్న అవుట్ డేటెడ్ పేరని ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూలీలో ఉన్న పవర్ ఫుల్ సౌండింగ్ మజ్దూర్ లో లేదు. అయితే దీనికి తెరవెనుక కారణాలు ఉన్నాయట. అమితాబ్ బచ్చన్ నటించిన ఎవర్ గ్రీన్ క్లాసిక్ కూలీ 1981లో వచ్చింది. దీని షూటింగ్ లోనే బిగ్ బి తీవ్రంగా గాయపడటం, దేశవ్యాప్తంగా జనాలు పూజలు ప్రార్ధనలు చేయడం అప్పట్లో సంచలనం. దానికి తగ్గట్టే సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. టైటిల్ హక్కులు నిర్మాత తన వద్దే అట్టిపెట్టుకున్నారని ముంబై రిపోర్ట్. తర్వాత గోవిందా కూలి నెంబర్ 1, వరుణ్ ధావన్ కూలి నెంబర్ 1 వచ్చాయి కానీ వట్టి కూలీగా హిందీలో సినిమాలు రాలేదు. తెలుగులో యాక్షన్ కింగ్ అర్జున్, రియల్ స్టార్ శ్రీహరి వేర్వేరుగా చేశారు. సో కాపీ రైట్స్ సమస్య వల్లే కూలిని మజ్దూర్ గా మార్చాల్సి వచ్చిందని ఇన్ సైడ్ టాక్. రీజన్స్ ఏమైనా పాజిటివ్ హైప్ మీద ఈ మార్పు ప్రభావం చూపించేలా ఉంది. అసలే ఆగస్ట్ 14 జూనియర్ ఎన్టీఆర్ - హృతిక్ రోషన్ వార్ 2 విడుదలవుతోంది. దాన్ని తట్టుకుని ఉత్తరాది రాష్ట్రాల్లో థియేటర్లను సంపాదించడం కూలికి పెద్ద టాస్క్. అలాంటిది ఈ టైంలో టైటిల్ ఛేంజ్ చేయడం పట్ల మూవీ లవర్స్ అసంతృప్తి ఎక్స్ వేదికగా కనిపిస్తోంది. ఇదంతా ఎలా ఉన్నా తన స్టైల్ లో కనక లోకేష్ కనగరాజ్ మెప్పిస్తే మాత్రం వసూళ్ల సునామి ఖాయం. ట్రైలర్ వచ్చాక కొంత క్లారిటీ వస్తుంది. అప్పటిదాకా ఎదురు చూడాల్సిందే.

## హార్దిక్ పాండ్యాతో రిలేషన్‌పై పెదవి విప్పిన ఈశా గుప్తా..!

క్రికెటర్ హార్దిక్ పాండ్యాతో రిలేషన్‌పై బాలీవుడ్ నటి ఈషా గుప్తా క్లారిటీ ఇచ్చింది. ఇద్దరూ ప్రేమలో ఉన్నట్లుగా వార్తలు వచ్చాయి. తాజాగా సిద్ధార్థ్ కన్నన్ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈషా గుప్తా తన వ్యక్తిగత జీవితంపై మాట్లాడుతూ స్పష్టతనిచ్చింది. కొంతకాలం ఇద్దరం మాట్లాడుకున్నామని.. కానీ, డేటింగ్ చేస్తున్నట్లు అనుకోలేదని చెప్పింది. కొద్దినెలల పాటు మధ్య మాటలు సాగాయని.. బహుశా ఇది జరుగుతుందేమో, జరగదేమో అన్న దశలో ఉండేవాళ్లమని.. మేం డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసిపోయిందని చెప్పారు. దాన్ని డేటింగ్ చెప్పలేమని.. ఒకట్రెండు సార్లు కలిశామని.. ముందే చెప్పినట్లుగా.. కొన్ని నెలల పాటు మాట్లాడుకున్నామని.. ఆ తర్వాత అది ఆగిపోయిందని వివరించారు. నిజంగానే వారిద్దరి మధ్య సంబంధం ఏర్పడే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు ఈశా స్పందిస్తూ.. బహుశా జరిగి ఉండేదేమోనని.. అనుకున్నంత వేగంగా విషయాలు ముందుకు సాగలేదని చెప్పారు.





## రూ.100 కోట్ల క్లబ్‌లో శేఖర్ కమ్ముల 'కుబేర'

విలక్షణ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వచ్చిన కుబేర చిత్రం బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది. ఇప్పటికే రూ.80 కోట్లు వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం తాజాగా రూ.100 కోట్ల క్లబ్‌లోకి చేరింది. స్టార్ హీరో ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించగా.. ఏషియన్ అధినేత సునీల్ నారంగ్ ఈ సినిమాను నిర్మించాడు. విడుదలైన మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.80 కోట్ల మార్క్ దాటిన ఈ చిత్రం 5 రోజుల్లో రూ.100 కోట్ల మార్క్‌ను అందుకుంది. ఈ సందర్భంగా చిత్రబృందం కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. సముద్ర గర్భంలో నిక్షిప్తమై ఉన్న లక్షల కోట్ల ఖరీదు చేసే ఆయిల్ నిక్షేపాలపై ప్రముఖ పారిశ్రామికవేత్త నీరజ్(జిమ్ సర్ఫ్) కన్ను పడుతుంది. ప్రభుత్వాన్ని కొని అయినా సరే.. ఆ అయిల్ నిక్షేపాన్ని సొంతం చేసుకోవాలని ప్రయాత్నాలు మొదలుపెడతాడు నీరజ్. ప్రభుత్వ పెద్దలను లక్ష కోట్లు ఎర వేయడంతో.. వాళ్లు నీరజ్‌కు సముద్రాన్ని రాసిస్తారు. ఆ లక్షకోట్ల నల్ల ధనం ప్రభుత్వ పెద్దలకు చేరాలంటే ముందు అది వైట్ మనీగా మారాలి. అలా మార్చగల ఒకేఒక్క వ్యక్తి సీబీఐ ఆఫీసర్ దీపక్(అక్కినేని నాగార్జున). కొందరి కుట్రల వల్ల అన్యాయంగా జైలు శిక్ష అనుభవిస్తున్న దీపక్‌ను ఈ విషయంలో సాయం కోరతాడు నీరజ్. జైలు నుంచి విడిపించడమే కాక, కావాల్సినంత డబ్బు కూడా ఇస్తామనడంతో.. స్వతహాగా నిజాయితీ పరుడైన దీపక్.. కుటుంబం కోసం నీరజ్‌తో తప్పక చేయి కలుపుతాడు. ఈ క్రమంలో జరిగిన కొన్ని నాటకీయ పరిణామాల నేపథ్యంలో నాలుగు బినామీ ఖాతాలలో లక్ష కోట్లు బదిలీ చేయాలని ప్లాన్ చేస్తారు. దాని కోసం నలుగురు బెగ్గర్లను సెలక్ట్ చేస్తారు. వారిలో దేవ(ధనుష్) ఒకడు. మరి దీపక్ ప్లాన్ వర్కవుట్ అయిందా? అసలు ఈ కథలో దేవా పాత్ర ఏంటి? దేవాకూ, దీపక్‌కూ మధ్య సంబంధం ఏంటి? పారిశ్రామిక వేత్త నీరజ్ ప్రయత్నం సఫలమైందా? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ.

# పార్టీలకు జూబ్లీ పరీక్ష?

-మొదటిపేజీ తరువాయి

తానే పోటీ చేస్తానని ప్రకటించడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, బీఆర్ఎస్‌కు ఈ సీటు సిట్టింగ్ స్థానం కావడంతో దాన్ని నిలబెట్టుకోవడం ప్రతిష్ఠాత్మకంగా మారింది. పార్టీ నుంచి రెండుసార్లు విజయం సాధించిన మాగంటి గోపీనాథ్ కుటుంబానికి టికెట్ ఇవ్వాలని భావిస్తోంది. గోపీనాథ్ సతీమణి సునీతను బరిలోకి దింపే ఆలోచనలో ఉన్నప్పటికీ, ఆమె సమ్మతం కోసం వేచి చూస్తోంది. ప్రత్యామ్నాయంగా, విష్ణువర్ధన్‌రెడ్డి పేరు కూడా పరిశీలనలో ఉంది. సర్వేల ద్వారా నియోజకవర్గ ప్రజల మనోభావాలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది. బీజేపీ కూడా ఈ ఎన్నికను తేలిగ్గా తీసుకోవడం లేదు. టీడీపీ, జనసేనతో కలిసి ఉమ్మడి అభ్యర్థిని బరిలోకి దింపాలని భావిస్తోంది. ఒక ప్రముఖ పారిశ్రామికవేత్త పేరు అభ్యర్థిగా వినిపిస్తుండడం గమనార్హం. ఈ మూడు పార్టీలు సర్వేలు నిర్వహిస్తూ, నియోజకవర్గంలో తమ అవకాశాలను అంచనా వేస్తున్నాయి.తాజా సర్వే ఫలితాలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఏ పార్టీకి ఏకపక్ష ఆధిపత్యం లేదని స్పష్టం చేస్తున్నాయి. బీఆర్ఎస్‌కు మాగంటి గోపీనాథ్ కుటుంబంపై సానుభూతి ఉన్నప్పటికీ, గెలుపు హామీ కాదని సర్వేలు సూచిస్తున్నాయి. సునీత బరిలోకి దిగితే బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ, ఆమె నిర్ణయం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, అధికార పార్టీకి విజయావకాశాలు గణనీయంగా పెరుగుతాయని సర్వేలు తెలిపాయి. ఎంఐఎం స్వతంత్రంగా పోటీ చేస్తే, ఓట్ల చీలిక బీఆర్ఎస్‌కు కలిసిరావచ్చని కొన్ని నివేదికలు అంచనా వేస్తున్నాయి.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో సామాజిక సమీకరణాలు, ముఖ్యంగా మైనారిటీ ఓట్లు, ఫలితాన్ని నిర్ణయించే కీలక అంశంగా మారాయి. ఎంఐఎం పోటీ చేస్తుందా లేదా ఏ పార్టీకి మద్దతు ఇస్తుందనేది ఇంకా అస్పష్టంగా ఉంది. కాంగ్రెస్, ఎంఐఎం నాయకత్వంతో చర్చలు జరుపుతూ, వారి మద్దతును రాబట్టే ప్రయత్నంలో ఉంది. ఒకవేళ ఎంఐఎం కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే, నియోజకవర్గంలోని మైనారిటీ ఓట్లు కాంగ్రెస్‌కు అనుకూలంగా మళ్లే అవకాశం ఉంది. అదే సమయంలో, ఎంఐఎం స్వతంత్ర అభ్యర్థిని నిలబెడితే, ఓట్ల చీలిక బీఆర్ఎస్‌కు ప్రయోజనం చేకూర్చవచ్చు.అభ్యర్థుల ఎంపిక ఈ ఎన్నికలో నిర్ణాయక పాత్ర పోషిస్తుంది. బీఆర్ఎస్ మాగంటి కుటుంబంపై ఆధారపడుతుండగా, కాంగ్రెస్‌లో అజహరుద్దీన్ పేరు ప్రముఖంగా వినిపిస్తున్నప్పటికీ, హైకమాండ్ నిర్ణయం కోసం నాయకులు ఎదురుచూస్తున్నారు. బీజేపీ ఉమ్మడి అభ్యర్థిగా ఒక పారిశ్రామికవేత్తను బరిలోకి దింపే అవకాశం ఉంది, ఇది నియోజకవర్గంలో కొత్త డైనమిక్స్‌ను తీసుకురావచ్చు. సర్వేల ప్రకారం, స్థానిక సమస్యలపై పట్టు, అభ్యర్థి బలం, పార్టీ వ్యూహం ఫలితాన్ని నిర్ణయిస్తాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో ఒక కీలక ఘట్టంగా మారింది. బీఆర్ఎస్‌కు సిట్టింగ్ సీటును కాపాడుకోవడం, కాంగ్రెస్‌కు అధికార బలంతో సీటును గెలుచుకోవడం, బీజేపీకి మిత్రపక్షాలతో కొత్త ఒరవడి సృష్టించడం ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఎంఐఎం పాత్ర, సామాజిక సమీకరణాలు, అభ్యర్థుల ఎంపిక ఫలితాన్ని శాసిస్తాయి. అక్టోబర్‌లో ఉప ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.

# డిఫెన్స్ అకాడమి పేరుతో మోసం

**నల్గొండ :** అది పేరుకే డిఫెన్స్ అకాడమీ.. ఆర్మీ, నేవీ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలంటూ హంగూ అర్భాటాలతో ప్రచారం.. రంగురంగుల బ్రోచర్లు.. మాయ మాటలు.. శాంపిల్స్ టెస్టులు.. ఇలా విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అరచేతిలో వైకుంఠం మాదిరి చూపించి.. రూ.లక్షలకు రూ.లక్షలు ఫీజుల దోపిడీకి దిగుతున్నారు. రెండు మూడేండ్లలో కొలువులంటూ నయా దందాకు తెరలేపారు.అదే నల్లగొండ జిల్లా కేంద్రానికి సమీపంలో రామయ్య డిఫెన్స్ అకాడమీ. నిజానికి కేంద్ర ప్రభుత్వం అగ్నివీర్ స్కీమ్ తీసుకొచ్చాక.. కేంద్ర భద్రత బలగాల కొలువులు ఆశించేవారి పరిస్థితి డొలాయమానంలో పడింది.కానీ రామయ్య డిఫెన్స్ అకాడమీ మాత్రం తన మాయ మాటలతో బురిడీ కొట్టించి అడ్మిషన్ల పేరుతో ఇంటిగ్రేటెడ్ కోర్సులంటూ ప్రతి ఏటా రూ.కోట్లు దండుకుంటున్నారు. ఏండ్ల తరబడిగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ తరహా దందా జరుగుతున్నా.. జిల్లా యంత్రాంగం కన్నెత్తి అటువైపు చూడకపోవడం కొసమెరుపు.ప్రస్తుతం చర్లపల్లిలో నిర్వహిస్తున్న రామయ్య డిఫెన్స్ అకాడమిని నిర్వాహకులు ఇష్టారాజ్యంగా నడిపేస్తున్నారు. వాస్తవంగా రామయ్య డిఫెన్స్ అకాడమిలో ఇంటిగ్రేటెడ్ కోర్సులంటూ విద్యార్థులకు ఎర వేస్తున్నారు. ఇంటర్మీడియట్ విద్యతో పాటు కేంద్ర భద్రత బలగాల కొలువులు సాధించేలా తీర్చిదిద్దుతామని నమ్మబలుకుతున్నారు. అందుకోసం ఒక్కో విద్యార్థి నుంచి రూ.1.50 లక్షలకు పైగా వసూలు చేస్తుండడం గమనార్హం.అసలు విషయం ఏమిటంటే.. రామయ్య డిఫెన్స్ అకాడమికి ఇంటర్మీడియట్ అనుమతులు లేవు. కానీ నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు కాలేజీలో విద్యార్థికి అడ్మిషన్ చేయించి.. చర్లపల్లిలోని రామయ్య డిఫెన్స్ అకాడమిలో క్లాసులు చెబుతుండడం కొసమెరుపు. ఒక్క మాటలో చెప్పాలంటే.. అసలు అనుమతి లేకుండానే ఇంటర్ కాలేజీని నిర్వహించడమనేది అతిపెద్ద క్రైమ్ అని చెప్పాలి.ప్రతి విద్యార్థి దశలో కీలకంగా భావించే ఇంటర్ దశలోనే విద్యార్థిని రామయ్య డిఫెన్స్ అకాడమి మిస్ గైడ్ చేస్తోంది. సదరు ప్రైవేటు కాలేజీలో తరగతులకు



హాజరుకావాల్సి ఉన్నా.. ఏనాడూ డిఫెన్స్ అకాడమి విద్యార్థులు అడుగుపెట్టే పరిస్థితి ఉండదు.ఎందుకంటే.. అసలు రామయ్య డిఫెన్స్ అకాడమి నుంచి తాము ఇంటర్ పూర్తి చేస్తున్నామని అనుకుంటున్నారే తప్ప.. ఇతర కాలేజీలో అడ్మిషన్ తీసుకుంటున్న సంగతి విద్యార్థులకు తెలియకుండా రామయ్య డిఫెన్స్ అకాడమి జాగ్రత్త పడుతోంది.నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ భారీ స్థాయి దందా ఏండ్ల తరబడిగా సాగుతున్నా.. జిల్లా యంత్రాంగానికి కాసింతైనా పట్టింపులేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. అసలే ఓ వైపు ప్రైవేటు విద్యాసంస్థల నిలువు దోపిడీతో అప్రతిష్టను మూటగట్టుకుంటున్న విద్యాశాఖ.. రామయ్య డిఫెన్స్ అకాడమి వ్యవహారాన్ని తేల్చకపోవడం వెనుక ఆంతర్యం ఏంటో తెలియడం లేదు.జిల్లా స్థాయి అధికారులు ఉండే నల్లగొండ జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉండడం.. అధికారులు పట్టించుకోకపోవడంపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఇలాంటి అనుమతులు లేని విద్యా సంస్థల్లో చదివి దారుణంగా మోసపోయిన ఘటనలను జిల్లాకు అనుకుని ఉన్న హైదరాబాద్లో ఇటీవల కాలంలో చూశాం.కానీ ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్నా.. పట్టింపులేకపోవడం దారుణమనే చెప్పాలి. ఏదైనా ఘటన జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ముందు జాగ్రత్తగా అలర్ట్ అయ్యి విద్యార్థులను భవిష్యత్తును కాపాడాల్సిన బాధ్యత జిల్లా అధికార యంత్రాంగంపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు

# సిటీలో రాకాసీ చేపలే

**హైదరాబాద్ :** హైదరాబాద్ వాసులు ఇప్పుడు చేపల గురించే ఆలోచిస్తూ భయపడుతున్నారు. తినడానికి కాదు.. చూస్తేనే వెన్నులో జలదరింపు రాకుండా ఉండటం లేదు. చెరువుల మధ్యే జీవితం గడిపే మత్స్యకారులే ఇప్పుడు వల వేసేటపుడు వెనుకడుగు వేస్తున్నారు. ఎందుకంటే వలలో పడేది మనకు ఉపయోగపడే చేపలు కాదు.. ఏకంగా 'రాకాసి' చేపలే! ఎక్కడ చూసినా ఇవే.. వాటి పేరు చెబితేనే మిగతా చేపలు దూరంగా పారిపోతాయంట. శరీరానికి కంచు కవచంలా ఉన్న ఆకారంతో, పిల్లలు కాదు పెద్దవాళ్లకూ భయం వేసేలా ఉన్న ఆ చేపలు ఇప్పుడు హైదరాబాద్ చెరువుల్లో వేట మొదలుపెట్టాయి. అసలు ఈ చేపలను చూసి మత్స్యకారులే తట్టుకోలేక కాల్చేసే దాకా వెళ్లారంటే.. అసలు వ్యవహారం ఎంత తీవ్రమో మీరు ఊహించగలరు. అసలు విషయంలోకి వెళితే.. తెలుగు రాష్ట్రాల్లో ఎంతోమంది జీవనోపాధిగా చేపల వేటను ఆధారంగా చేసుకుంటున్నారు. చెరువులు, నదులు, వాగులు ఇవన్నీ మన మత్స్యకారుల కడుపు నింపే జల వనరులు. కానీ తాజాగా హైదరాబాద్‌లోని చర్లపల్లి చెరువు వద్ద భయానక మాంసాహారి చేపల కలకలం నెలకొంది. మత్స్యకారులు వలలు వేసినప్పుడు టన్నుల కొద్దీ ఆర్మర్డ్ సెల్ఫిన్ క్యాట్ ఫిష్ అనే ఓ విచిత్రమైన చేపలే చిక్కుతున్నాయి. ఇవి సాధారణ చేపలు కావు. వీటిని డెవిల్ ఫిష్, లేక రాకాసి చేపలు అంటారు. ఇప్పుడు ఇవి ఇతర చేపలను నాశనం చేస్తూ తీవ్రంగా విస్తరిస్తున్నాయి. చర్లపల్లి చెరువు వంటి నీటి వనరుల్లో ఈ డెవిల్ ఫిష్ అనూహ్యంగా పెరిగిపోతుండడం, ఇతర జీవజాతుల కోసం ముప్పు సంకేతం. మత్స్యశాఖ అధికారులు దీన్ని ప్రాణాంతకంగా పేర్కొంటున్నారు. ఈ చేపలు లారీ కారిడ్ కుటుంబానికి చెందినవి. ఇవి ఇతర చేపల గుడ్లను, పిల్లలను తినేస్తూ పరిసరజలాల్లో ఏకంగా దేనినైనా తినే శక్తిని కలిగి ఉన్నాయి. ఒకసారి ఈ చేపలు చేరిన నీటిలో, మరెంత మంచి విత్తన చేపలు వేసినా అవి బతకలేవు. ఈ డెవిల్ ఫిష్ వాటిని తినేసి స్వయంగా పెరిగిపోతాయి. దీనివల్ల మిగిలిన సంప్రదాయ చేపల



జాతులు అంతరించి పోతున్నాయని మత్స్యకారులు అంటున్నారు. వీటి అత్యాధునికమైన లక్షణం.. ఇవి తక్కువ ఆక్సిజన్ ఉన్న నీటిలో కూడా జీవించగలవు. అంతే కాదు, నీటికి బయటకు వచ్చినా, కొంత సమయం పాటు గాలిని నేరుగా పీల్చుకుంటూ బతికే శక్తి వీటిలో ఉంది. ఇది ఒక విధంగా చెరువుల టెర్మినేటర్ లా పనిచేస్తోంది. ఈ ప్రత్యేకతలే వీటిని మరింత ప్రమాదకరంగా మార్చాయి. చాలా మంది మత్స్యకారులు వలలు వేసిన ప్రతిసారీ ఈ చేపలే ఎక్కువగా పడుతుండటంతో, వారి ఆదాయ మార్గాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ చేపలు అసలు మన చెరువుల్లోకి ఎలా వచ్చాయి? అనేది మరో ఆసక్తికర ప్రశ్న. సమాచారం ప్రకారం, మొదట ఇవి అక్వేరియమ్ చేపలుగా బయట దేశాల నుంచి దిగుమతి అయ్యాయి. అప్పుడు పెద్దవవుతున్న కొద్దీ కొంతమంది వాటిని కాలువల్లోకి వదిలేశారు. అక్కడి నుంచి చిన్నకాలువల ద్వారా చెరువుల్లోకి ప్రవేశించాయి. ఇప్పుడు పరిస్థితి అదుపు తప్పే దిశగా సాగుతోంది. వీటిని ప్రభుత్వ వైపు నుంచి సరఫరా చేసిన మంచి విత్తన చేపలు తినేస్తుండటంతో ప్రభుత్వ పెట్టుబడులే నష్టమవుతున్నాయి. ఇదే విషయంపై మత్స్యకారులు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ వలల్లో మనకు అవసరమైన రొయ్యలు, బంగరు తీల, కొరమెన, తిలపియా వంటి చేపల బదులు ఇప్పుడు ఈ ఆక్రమణ చేపలే పడుతున్నాయని వాపోతున్నారు. బజార్లో ఇవి విలువ ఉండకపోవడంతో అమ్ముడుపోయే అవకాశాలు తక్కువ. పైగా ఇంట్లో తినే అలవాటు కూడా లేదు. దీంతో ఆ చేపలను రోడ్లపైకి తీసి కాల్చేస్తున్నారు, చంపేస్తున్నారు. ఇది చూస్తుంటే గుండెను కలిచివేసే దృశ్యం. కానీ మిగిలిన చేపల రక్షణకై ఇది తప్పనిసరి చర్యగా మారిందని వారి మాట. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ డెవిల్ ఫిష్ నాశనం చేసే విధానాన్ని పటిష్టంగా అర్థం చేసుకొని, వాటిని పూర్తిగా తొలగించే వ్యూహం రూపొందించాలి. అవసరమైతే శాస్త్రీయంగా తగిన మందులు, వ్యర్థజల నియంత్రణ చర్యలు చేపట్టాలి. మత్స్యకారులకు మార్గనిర్దేశం చేయాలి. ఒక వేళ ఇది నిర్లక్ష్యం చేస్తే, తెలంగాణ రాష్ట్రంలోని చాలా చెరువులు భవిష్యత్తులో చేపలేని నీటి బావులుగా మారే ప్రమాదం ఉందని కొందరి అభిప్రాయం. పర్యావరణం, జీవవైవిధ్యం, గ్రామీణ జీవనోపాధి.. ఇవన్నీ ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉన్నాయి. ఒకటిపై ముప్పు వస్తే అన్నిటిపై ప్రభావం పడుతుంది. చర్లపల్లి చెరువు ఘటన ఇప్పటికైనా సైరన్ లా ప్రభుత్వానికి, పర్యావరణ నిపుణులకు హెచ్చరికలా ఉండాలి. మత్స్యకారులు లాంటివారు రోజూ జీవనోపాధికోసం చెరువులోకి వెళ్లి ఈ రాకాసి చేపల ముప్పుతో ఎదురైతే, వారి జీవితం నరకంగా మారిపోతుంది. మొత్తానికి, చెరువుల్లోకే చొచ్చుకుపోయిన ఈ డెవిల్ ఫిష్ అన్నిటికంటే ముందుగా మన తెలివిని పరీక్షిస్తున్నాయి. మనం శాస్త్రీయంగా స్పందిస్తే తప్ప, భవిష్యత్తులో మన పిల్లలు చేపలంటే ఫోటోలే చూస్తారు తప్ప చెరువుల్లో కాదు. అందుకే ఈ రాకాసి చేపలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు. మొత్తం మీద హైదరాబాద్ నగరాన్ని రాకాసి చేపలు భయపెడుతున్నాయని ఒక్క మాటలో చెప్పవచ్చని మత్స్యకారుల మాట

## డ్రగ్స్ రహిత తెలంగాణనే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

డ్రగ్స్‌ను తీసుకున్నా నేరమేనన్నారు టీజీఎన్ఏబీ డైరెక్టర్ సందీప్ శాండిల్య. ఒక్క గోవా లోనే ఒక్కో హవాలా ఆపరేటర్ 2 రోజుల్లో 50 లక్షల విలువ చేసే డ్రగ్స్ ను అమ్ముతున్నారు. గతం లో డ్రగ్స్ కన్స్యూమర్లకు స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపే వాళ్ళం, కానీ పాలసీ లో మార్పులు తెస్తున్నామన్నారు. డ్రగ్స్ తీసుకుంటే కస్టడీకి తీసుకుని మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తాము. కన్స్యూమర్లును డి అడిక్షన్ సెంటర్లకు తరలిస్తాం' అని తెలిపారు.

**రైజింగ్ తెలంగాణ స్ఫూర్తినిస్తుంది: రామ్ చరణ్**

కొన్ని సంవత్సరాలు క్రితం స్కూల్స్ బయట డ్రగ్స్ అమ్ముతున్నారనీ విన్నాను. 2014 లో 3, 4 క్లాస్ చదివే పిల్లలకు ఐస్ క్రీమ్ లలో డ్రగ్స్ ఇచ్చారని తెలిసి పేరెంట్స్ ధర్నాలు చేశారు. డ్రగ్స్ అంత డీప్ గా వెళ్లిపోయాయి. ఫిజికల్ వర్క్ అవుట్, ఒక షూటింగ్, కుటుంబంతో క్వాలిటీ టైమ్, స్పోర్ట్స్ ఒక రోజుకి ఇది చాలు. పిల్లలని స్కూల్స్ కు పంపాలంటే భయమేసే పరిస్థితులు ఉండకూడదు.. డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు చాలా బావున్నాయి. ప్రభుత్వానికి ఇలాంటి మంచి కార్యక్రమంలో మా తోడ్పాటు ఉంటుంది' అని రామ్‌చరణ్ తెలిపారు.

**ఒక దేశాన్ని నాశనం చేయాలి అంటే వార్ అవసరం లేదు: విజయ్ దేవరకొండ**

ఒక దేశాని నాశనం చేయాలి అంటే వార్ అవసరం లేదని, యువతకు డ్రగ్స్ అలవాటు చేస్తే చాలని సినీ హీరో విజయ్ దేవరకొండ తనదైన శైలిలో చెప్పుకొచ్చారు.కొన్ని దేశాలు యువతకు మత్తు అలవాటు చేసి దేశ భవిషత్ నీ నాశనం చేయాలి అనుకుంటున్నారు. డ్రగ్స్ మన జీవితాల్ని నాశనం చేస్తాయి. ఒక్కసారి డ్రగ్స్ కి అలవాటు పడితే కోలుకోవడం కష్టం. డ్రగ్స్ అలవాటు చేసే వారికి దూరంగా ఉండండి. డ్రగ్స్ కి దూరంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండండి

**డ్రగ్స్ తీసుకుంటే ఇండస్ట్రీ నుంచి బహిష్కరిస్తాం: దిల్‌రాజు**

ఇక మీదట ఎవరైనా డ్రగ్స్ తీసుకున్న సినిమా రంగానికి చెందిన వారిని ఇండస్ట్రీ నుంచి బహిష్కరించేలా చర్యలు తీసుకుంటామని నిర్మాత దిల్ రాజ్ స్పష్టం చేశారు. ఇప్పటికే మలయాళం ఫిలిం ఇండస్ట్రీ లో డ్రగ్స్ తీసుకునే వారిని ఇండస్ట్రీ నుండి బహిష్కరిస్తున్నారని, ఇక్కడ కూడా త్వరలో అలాంటి నిర్ణయం తీసుకుంటామన్నారు.

## తెలంగాణలో 3 రోజుల పాటు వర్షాలు..



**హైదరాబాద్:** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఇది పశ్చిమ వాయువ్య దిశలో కదిలి ఉత్తర ఒడిశా దాని సమీపంలోని ఛత్తీస్‌గఢ్‌ల మీదుగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. వాయువ్య అరేబియన్ సముద్ర తీర ప్రాంతం నుంచి ద్రోణి ఒకటి దక్షిణ గుజరాత్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ మీదుగా వాయువ్య బంగాళాఖాతంలోని అల్పపీడన ప్రాంతం వరకు సగటు సముద్ర మట్టం నుంచి 1.5 – 7.6 కి.మీ మధ్యలో ఏర్పడిందని వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో తెలంగాణలో 3 రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఇవాళ ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ మూడు రోజుల పాటు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

## ఆరోగ్య శాఖలో మరోసారి భారీగా ఉద్యోగాల భర్తీ

-మొదటిపేజీ తరువాయి

1284 ల్యాబ్ టెక్నీషియన్, 1950 మల్టి పర్పస్ ఫీమేల్ హెల్త్ అసిస్టెంట్ పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే ఆయా పోస్టుల ఫలితాలు విడుదలయ్యాయి. మెరిట్ జాబితాలు సిద్ధమవుతున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో మెడికల్ కాలేజీల్లోని పోస్టుల భర్తీకి రిక్రూట్‌మెంట్ బోర్డు సిద్ధమైంది. ఇవాళ సాయంత్రం లేదా రేపు ఉదయం 3 నోటిఫికేషన్లు విడుదల కానున్నాయి.

## పల్లెల్లో ఎన్నికల వేడి

**వరంగల్ :** స్థానిక సంస్థలకు సంబంధించి ఎన్నికల నిర్వహిస్తామని అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక బీసీలకు రిజర్వేషన్లు కూడా కేటాయిస్తామని వెల్లడించింది. బిసీల రిజర్వేషన్ల విషయంలో అనేక న్యాయపరమైన సమస్యలో ఉన్న నేపథ్యంలో.. ప్రభుత్వం కాస్త వెనుకడుగు వేసినట్లు తెలుస్తోంది. ఇటీవల బీసీల రిజర్వేషన్లకు సంబంధించి శాసనసభలో ప్రభుత్వం ఒక తీర్మానాన్ని రూపొందించి కేంద్రానికి పంపించింది. అయితే ఆ తీర్మానాన్ని కేంద్రం ఇంకా ఆమోదించలేదని తెలుస్తోంది. కేంద్రం ఆమోదించిన తర్వాత అది రాష్ట్రపతి పరిధిలోకి వెళ్తుంది. రాష్ట్రపతి ఆమోదముద్ర వేస్తే ఆ బిల్లుకు మోక్షం లభిస్తుంది. అయితే బీసీలు కేవలం తెలంగాణలో మాత్రమే లేరు కాబట్టి.. పైగా రిజర్వేషన్ల అంశం అనేది కేంద్ర పరిధిలోది కాబట్టి.. దీనిపై స్పష్టత రావాల్సిన అవసరం ఉంది.స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడంలో ప్రభుత్వం ఆశించినత స్థాయిలో ఆసక్తి చూపించకపోవడంతో రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం రంగంలోకి దిగింది. ఇప్పటికే స్థానిక సంస్థలకు సంబంధించిన ఎన్నికల వ్యవహారంలో సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి అనేక పిటిషన్లు వెళ్లాయి. ఆ పిటిషన్లను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం బుధవారం కీలక తీర్పు వెల్లడించింది. సెప్టెంబర్ 30 లోపు ఎన్నికల నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. వార్డుల విభజన ప్రక్రియను నెల రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది స్పందించారు. ప్రభుత్వం తరఫున ఎన్నికల నిర్వహణకు 30 రోజుల సమయం కావాలని కోరారు. మరోవైపు ఎన్నికల నిర్వహణకు 60 రోజుల గడువు కావాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని రాష్ట్ర ఎన్నికల సంఘం కోరింది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసిన సర్వోన్నత న్యాయస్థానం సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను సెప్టెంబర్ లోపు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది.వార్డుల విభజన, ఓటర్ జాబితాలో మార్పులు , చేర్పులు.. కొత్త ఓటర్లు నమోదు.. రిజర్వేషన్లు.. ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తర్వాత ఎన్నికలు జరుగుతాయని తెలుస్తోంది.. ఇక తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. పార్లమెంటు ఎన్నికల్లో 8 స్థానాలు సాధించినప్పటికీ.. అధికార పార్టీకి ఆ ఫలితాలు అంతగా ఆనందాన్ని ఇవ్వలేదు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం దాదాపు ఏడాదిన్నర పరిపాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో.. స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో సత్తా చాటాలని భావిస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో జడ్పీ చైర్మన్, ఇతర స్థానాలను కైవసం చేసుకోవాలని భావిస్తోంది. మరోవైపు ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ కూడా అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తామని చెబుతున్నాయి

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.